మహా సూర్యావర్తి
వైద్యరోగాలకు మంచిది
సుమా 1-కి రు. 5.
ఆర్వి రసాయనశాల, ముత్యాలు.

చ్యవనప్రాసలేహ్యం
క్షయ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొదలగు వాటిని అణచి రక్షకవృద్ధిని చ్చును. రూ॥ 20 పౌండ్లకు 1/4 పౌండ్ల ప్రత్యేకము. పి. ఎ. ఎ. అందు కో, ఆయుర్వేదమహాజం, తిరుపతి, నెల్లూరుజిల్లా
నెం. 4

Registered No. 1118 | విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 14 8 41 గురువారము MADRAS, THURSDAY AUGUST 14, 1941 ★ No. 134

WANTED

Wanted Branch Managers and Sub-Office Managers on Rs. 100-5-150 and Rs. 50-5-75 respectively. Rao Bahadur K. Brahmayya, Retired Deputy Superintendent of Police, No. 6, Sadasivaiyer St., Gopalapuram, Post Cathedral, Madras, is appointed as our Inspector of Branches for Gopalapuram (Madras), Nellore, Chittoor and six Districts from Nizam's Dominions. Apply to the Indian Investment Trust Limited, Ottapalam.

నాణ్యమైన రకము! గ్యారంటీగా బాగుచేయుదును!!

ప్రపంచప్రఖ్యాతి గాంచిన మా సంస్థ 20 ఏండ్లలో 50,000 మంది కోరులకు పూర్ణవ్యాధులను తొలగించి, అనేకమైన సర్టిఫికెట్లు, డిప్లమాలు, బంగారుపతకములు కలవు. మీకు దగ్గరలోనున్న 700 పట్టణములలో ఈ వృత్తిలో పనిచేయుచున్న కుటుంబమునకు చెందినవారు. పుంస్త్వహీనత, బలహీనత మొదలైన అన్ని విభాగములకు సంబంధించిన వ్యాధులను ప్రత్యేకముగా నిదిర్చును.

ముఖ్యముగా

మూలవ్యాధి, ఫిస్టులు, అతిమూత్రము, శుక్లము, బంగపితనములు, అతి, క్షీణతాతము, పక్షవాతము, యింకను రక్తము, తిరము, కడుపులకు సంబంధించిన సమస్త వ్యాధులున్ను, సుఖరోగములన్నిటిని గ్యారంటీగా బాగుచేయుదును.

స్త్రీలకు శుభవార్త

స్త్రీలకు సంబంధించిన వ్యాధులన్నియు, సమము, బహుదగ్రమము చక్కగా శమింపజేయు, సంతానలేమి, అపస్మారము చేసింపి గ్యారంటీగా బాగుచేయుదును.

ఒకసారి సంప్రదించినచో ఎల్లప్పుడు తృప్తికలిగియుండవచ్చును.

సంప్రదింపుగోరేవారు: ఉ॥ 8 నుండి 12 గంటలు. సా॥ 4 నుండి 9 గంటల వరకు.

1/149-A,
బ్రాడ్వే, మద్రాసు. న్యూ నేషనల్ డిస్పెన్సరీ, ఫోన్: 39150.

రు. 10,000 బహుమతి

జలంధర్ సిటీలో బంగారం తులము 1-కి రు. 2/8/-

ఎవరైనా సరే ఈ దిగువ వ్రాసేదాన్ని అబద్ధమని రుజువుపరిస్తే వారికి రు. 10,000 లు బహుమతి



ఈ బంగారాన్ని తెప్పించుకొన్నవారు మళ్లీమళ్లీ దీనికోసం వ్రాస్తున్నారు. శ్రీయుతులైన హజారీలాల్ చావ్లాగారు పఠాన్‌కోటనుంచి వ్రాసినదాన్ని చూడండి:-"మీరు పంపిన 'అమెరికన్ కొత్త బంగారం' పార్శిలు అందినది. ధన్యవాదాలు. అమెరికన్ కొత్త బంగారానికి అసలు బంగారానికి లేశమైన భేదం లేకపోవడం చూసి చాలా సంతోషమైంది."

ఈ బంగారాన్ని ఒరపిడి, రాతిమీద గీస్తే అసలు బంగారంలాగే రీతపడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీన్ని తెగగొట్టవచ్చు, కరిగించవచ్చు, అన్నిరకాల ఆభరణాలనూ దీనితో చేయించుకోవచ్చు. తు॥ 1-కి రు 2-8-0 ఇస్తున్నాము. 3 తు॥ బంగారం రు 7, 6 తు॥ రు 13. 10 తు॥ రు 20 లు. పంపినది పసందు కాకపోతే ఖరీదు వాపసు చేస్తాము. త్వరగా తెప్పించుకొనండి.

ముఖ్యగమనింపు:—3 తులాలుగాని 6 తులాలుగాని తెప్పించుకొనేవారికి పోస్టుఖర్చు ఉచితము. ఒకేసారి 3 తులములు కొనువారు ఒకజత క్రొత్తరకము అమెరికన్ కొత్త బంగారము గాజులు, 6 తులాలు కొనువారు ఒకజత క్రొత్తరకము కమ్మలు, 10 తులాలు కొనువారు అందమైన క్రొత్తరకము పతకము ఉచితముగా పొందగలరు. మా హెచ్చరిక ఏమంటే మరో కంపెనీ నకలు బంగారాన్ని తులం రెండు రూపాయల కంటే అమ్ముతున్నది. కాబట్టి మీరు నకలు బంగారాన్ని కొనవద్దు అసలైన బంగారం కేవలం మా వద్దనే దొరుకుతుంది. (2-70)

AMERICAN TRADING CO., (A. 2. P.) JULLUNDUR CITY.

నోటీసు

సత్తూరు డి॥ ము॥ కోర్టులో
E. P. No. 275 of 1941
O. S No. 110 of 1938

వాది:—సంతపల్లి నారసింహారెడ్డి.

ప్రతివాదులు:-దొరసామిరెడ్డి వగైరాలు.

2-వ ప్రతివాది సంతపల్లిలో నుండు రామిరెడ్డి కుమారుడు నారసింహారెడ్డికి నోటీసు.

అడుమాన స్థిరాస్తుల యొక్క ఏడాదు పరత్తులను నిర్ణయించుటకు 5-9-41 తేదీకి గాయిదా వేయబడియున్నది.

ఆదినం 11 ఘంటలకు హాజరుకానిచో ఎక్కువపాట్టీగా తీర్మానించబడును.

చిత్తూరు, 13-8-41. } టి. ఎస్. నరసింహాచారి, వాది వకీలు.

మద్రాసు స్మాల్ కాజుకోర్టులో
సూటు నెం. 3066 ఆఫ్ 1941

వాది:-దివ్వెల వెంకటేశంశెట్టి.

ప్రతివాదులు:1. కట్టంపూడి రామకృష్ణయ్యశెట్టి, 2. కట్టంపూడి సంపత్ శెట్టి.

ప్రతివాదులు, వాదికి 7-11-1940 తేదీన వ్రాయించియిచ్చిన ప్రామిసరీనోటు తాలూకు బాకీ రు.210-0-0 లు రాబట్టుకొనుటకు వేసిన యీ పైదావా ది 27-8-1941 వ తేదీకి రెండవ జడ్జిగారియెదుట విచారణకై వాయిదా వేయబడినదని యిందుమూలముగా తెలుపడమైనది. ఆ తేదీకి ప్రతివాదులు హాజరుకానిచో దావావారి పరోక్షమున విచారింపబడును.

(సం) సి. వాసుదేవన్.
12-8-1941 వాదితరపు అడ్వకేటు.

1913 ఇండియన్ కంపెనీల ఆక్టు విషయములోను లిక్విడేషనులో నున్న ఆంధ్ర సినెటోన్ లిమిటెడ్ విషయములోను.

పైచట్టము ననుసరించి కంపెనీయొక్క అన్‌సెక్యూర్డు క్రెడిటర్ల సమావేశము జరుగవలెనని విశాఖపట్టణము డిస్ట్రిక్టు కోర్టువారు ఆజ్ఞాపించి యున్నారని యిందుమూలముగా తెలియజేయడమైనది. కంపెనీవారికిని సదరు అన్‌సెక్యూర్డు క్రెడిటర్లకును మధ్య ఉద్దేశింపబడిన రాజీనామాలేక యేర్పాటును గురించి సదరు సమావేశములో వారి అభిప్రాయములు తెలిసికొనబడును. సమావేశము 1941 సం॥రము ఆగస్టు 31 వ తేదీ ఆదివారం పగలు 11 గంటలకు విశాఖపట్టణములో డిస్ట్రిక్టుకోర్టు ఆవరణయందు జరుపబడునుగాన ఆ వేళకు సదరు స్థలమున కంపెనీ అన్‌సెక్యూర్డు క్రెడిటర్లు యావన్మంది హాజరు కావలెనని కోరబడుచున్నారు.

యం. మాధవరావు,
ఆఫీషియల్ రిసీవరు అండ్ లిక్విడేటరు
బీచ్‌రోడ్, విశాఖపట్టణము.

చిట్టచివర 12 -వ వారము
శ్రీదుర్గాకళామందిరము
బెజవాడ.
15-8-41 శుక్రవారము
మొదలు

శ్రీ రాజరాజేశ్వరీ వారి
క్రొత్త మొదటి తెలుగు టాకీ
తల్లిప్రేమ
మిస్ పి. కన్నాంబ, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. హేమలత, వగైరా.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు యుద్ధవార్తాఫిల్ము చూపబడును.

WRITE TO-DAY FOR OUR FREE Illustrated Booklet and Prospectus with specimen of our Beautiful Art Calendar's Albums and Earn Rs. 50/- to Rs. 100/- monthly by securing orders. No Risk, No Security. Apply, Glasgow Printing Co., Howrah.



ఉక్కు మిమ్ములను అలంకరించును

మీరు ఉక్కుతో అలంకరింపబడుటకు ఉక్కు తిరస్కారణముగాని, తుపాకిగుండ్లు దొరని కవచముగాని అక్కరలేదు. మీకు ఉక్కు మూలముననే ప్రత్తిలేగ ఊలు వస్త్రములు వచ్చుచున్నవి.

ప్రత్తిని చొక్కాగా మార్చు యంత్రము ఉక్కుది. గొఱ్ఱెలబొచ్చు కత్తిరించు కత్తెరలు, ఉన్నిని గుడ్డగాతయారుచేయు మగ్గములు కూడ ఉక్కుతోనే చేయబడినవి.

తాతా ఆండ్ సోబ్,
తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్, ది స్టీల్ కార్పొరేషన్ ఆఫ్ బెంగాల్ లిమిటెడ్, వారిచే ప్రకటింపబడినది. T. P. S. 2

సోవియట్‌రష్యాలో, రష్యనులు, తమపై దాడిసలుపుచున్న నాజీలను దూరముగ నుంచుటకు తమ సైన్యబలముల నన్నిటిని యొడ్డుచున్నారు.

ఇండియాను కాపాడుటకు మీరేమి చేయగలరు?

కనీసము ఎవరిశక్తికొలది వారు

గవర్నరు యుద్ధనిధికి

చందా నొసంగవచ్చును.

మీ చెరుకుపంటనుండి
పూర్తిగా ప్రయోజనమును పొందుడు—



1 పలు విధములుగా తయారు చేయబడినది.
2 పూర్తిగా పనిచేయును.
3 బలిష్టమై సరిగైన పని తనము.

క్లాస్కర్ చెరకురసము పిండుయంత్రము

ఇండియాలో శ్రేష్ఠమైన చెరకుయంత్రము లని ఖ్యాతిగాంచినవి. ఎడ్లు, పవర్ సాయమున పనిచేయును.

ఉచితక్యాటలాగుకై వ్రాయుడు:—

KIRLOSKAR BROTHERS, LTD.,
KIRLOSKARVADI.

స్టాకిస్టులు:—మెస్సర్స్ ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచీలు; మెస్సర్స్ గ్లాస్కార్ బ్రదర్స్ లిమిటెడ్, బ్రాంచీ, బెజవాడ. మెస్సర్స్ రెడ్డింగ్ కంపనీ, తాడిపత్రి. మెస్సర్స్ వెంగన్న శెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

మీయొక్క సంసారమునకు అత్యావశ్యకమైనది.

మైయర్సు పంపును

నిర్మించిన

తక్కువ కరెంటు ఖర్చుతో ఎక్కువ గ్యాలనులు నీటిని సప్లైచేయును. రిపేర్లు తక్కువ.

వాటర్‌సప్లయి స్పెషలిస్టులు లిమిటెడ్.,
1/173, బ్రాడ్వే, పో. బా. 202, మదరాసు.

నోటీసు

బెజవాడ డి॥ ము॥ కోర్టులో
S. C. 1805/1939 E. P. 43/41

వాది (D.H.R):-రావుబహద్దరు రావుల సుబ్బారావు పంతులుగారు.

ప్రతివాదులు (J. D. Rs):-1. అడుసుమిల్లి వెంకట సుబ్బారావు, 2. యలమంచిలి సూర్యనారాయణ వర్మ.

2-వ ప్రతివాదిమీద ఈ నెంబరు డిక్రీ హోల్డరు పైనెంబరున జరుపుచున్న వారంటు అమలులో 2-వ ప్రతివాదికి మూడుసార్లు వేలం నోటీసులు చేయించినను పుచ్చుకొనక తప్పించుకొనుచున్నందున Fresh Sale Notice by publication అని ఉత్తరు చేస్తూ ది 29-8-41 తేదీకి వాయిదా వేసినారు. గాన సదరు వాయిదారోజు పుదయం గం 11 లకు సదరు 2-వ ప్రతివాది స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు చెప్పుకోవలెను. లేని యడల పరోక్షమందు వుత్తర్వులు చేయబడునని యిందు మూలముగా తెలియచేయడమైనది.

T. V. P. Ramachandra Rao,
Vakil for Decree-holder & Plaintiff
బెజవాడ, 9-8-41.

అమ్మకానికి పుస్తకములు

భీష్ముడు గ్రంథకర్త: పొణకా పిచ్చిరెడ్డి వెల రూ 1-0-0 ఇది ఒక నాటకము. నాటకకథా ధురంధరుడైన హెచ్ నిక్ ఇబ్సెన్‌గారు నార్వే దేశభాషయందు రచించిన 'బ్రాండు' అను మూల గ్రంథముయొక్క ఆంగ్లానువాదము దీనికి మాతృక. కాలదేశాను సారముగా కొన్ని మార్పులతో ఇది అనువదింపబడియున్నది.

వనప్రభాతము గ్రంథకర్త: కె. యస్. వెంకటరమణి వెల రూ. 1-0-0 ఇది కూడ ఒక సాంఘిక నవల. సుప్రసిద్ధకథకులైన వెంకటరమణిగారు ఇంగ్లీషులో వ్రాసిన Murugan the Tiller అను ఉత్తమ నవలకు ఇది చక్కని ఆంధ్రీకరణము. కర్షక జీవితము, కర్షక ప్రబోధము ఇందులో అతి సుందరముగా చిత్రింపబడియున్నవి. రమణీయమైన రచన.

ఆంధ్రగ్రంథమాల,
7, తంబుచెట్టివీధి, మద్రాసు.

బిడ్డల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు

మా కన్‌సల్టింగు అసిస్టెంటు యీక్రింది స్థలములను సందర్శించును. ఆయా తేదీలలో అచట ప్రతిదినము ఉదయం 8 గం॥ మొదలు 10 గం॥ల వరకు మధ్యాహ్నం 3 గం॥ మొదలు 5 గం॥ల వరకు వారితో సంప్రదింపవచ్చును.

స్థలము.	చిరునామా.	తేదీ.
నెల్లూరు	మెసర్స్ సి. సుబ్బారావు అండ్ సన్స్, ట్రంకురోడ్డు.	16, 17/8/1941
ఒంగోలు	తాతా బాలయ్యశెట్టిగారు.	18/8/1941
బాపట్ల	కె. సుబ్బరాయుడుగారు.	19/8/1941
తెనాలి	మెసర్స్ ది మెడికల్ హాలు.	20/8/1941

పిల్లల లివర్ అండ్ స్ప్లీను వ్యాధులకు జమ్మివారి లివర్ క్యూరు.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్,
మైలాపూరు — మదరాసు.

మీ భాగ్యంలో ఏమి వ్రాసి ఉన్నదో?
అని మీరు తెలుసుకొనవలెనంటే—



ఒక కాగితముమీద ఏదోవక పువ్వుపేరూ, మీయొక్క పూరా అడ్రెసూ మాత్రం వ్రాసి మాపేరట పంపించండి మేము జ్యోతిషముయొక్క లెక్కప్రకారం రాగల 12 సూచనల మీని లాభాలు, వివాహాలు, శోకం, సంతానం, కేసూ వగైరా, పరీక్షలు, వ్యాపారం మొదలైనవానిని గురించి, సెలవారీగా మీవద్ద ఫలం గురించి వ్రాసి పోస్టుఖర్చుగా కేవలం రు 1-4-0 లతో మీ వద్దకి పంపుతాము ఒక్కసారి పరిశీలించి మీచినయుండల జ్యోతిషవిద్యలో మేమెంతనిపుణులమైనదీ మీరునిదితమవుతుంది.

నోటు-తప్పయినయెడల ఖరీదు వాపసు, అబద్ధమని రుజువుపరచేయెడల అట్టివానికి రు. 100 ల ఇనాము ఇవ్వబడును. బాబులు యింగ్లీషులో వ్రాయుడు. (2-44)

మా అడ్రెసు:— ROYAL ASTROLOGER, B. M. HOUSE,
(A. P. M) JULLUNDUR CITY.

పాలకొల్లులో నిర్మాణకార్యక్రమము

—(*)—

6 నెలలలో జరిగిన ప్రశంసనీయమగునని

నిర్మాణకార్యక్రమ శాఖ డైరెక్టరు ప్రకటన

పాలకొల్లు, ఆగస్టు 13:—

నిర్మాణకార్యక్రమ శాఖ గౌరవ డైరెక్టరు తంగిరాల వీరరాఘవరావుగారు పట్టణ వాయులున్నారు:—

పాలకొల్లు పట్టణములో రాష్ట్రీయ నిర్మాణకార్యక్రమశాఖతరపున కాంగ్రెసు ప్రముఖులతోకూడిన పట్టణ నిర్మాణకార్యక్రమసంఘాన్ని జాన్యువరి మాసంలో ఏర్పాటుచేసి ఫిబ్రవరినెలనుండి జూలై ఆఖరువరకు పట్టణములోని నిర్మాణకార్యక్రమాభిమానులసహాయంతో, వాలును నూలు వడుకు కేంద్రాలను నడిపి ఆయాప్రాంతముల లోని స్త్రీలకు పిల్లలకు ప్రత్తిపట్టుట, ఏసులు చేయుట, నూలువడుకుట మొదలుగాగల పనులన్నిటిలో పూర్తి యైన తరిఫీదుయిచ్చారు. ఈ ఆరునెలల పనితో పట్టణములోని వాగందరకు ప్రత్యేకంగా స్త్రీలలో అమితోత్సాహము కలిగింది.

విరాళాలు

ఈ ఆరునెలలలో యీ సంఘమువారికి షుమారు ఎనిమిదివందల ఏభైరూపాయలు రొక్కరూపంలోను, రెండువందలఏభైరూపాయలు కిమ్మతుగలిగిన 80 రాట్నాలు, పరికరాల రూపంలోను పట్టణంలోని నిర్మాణకార్యక్రమాభిమానులు అవితోత్సాహంతో విరాళాలుగా యిచ్చారు. ఈ మొత్తము నంతను నూలును నూలువడుకు కేంద్రాల కొద్ది వేతనాలపై నలుగురు ప్రచారకులు గ్రామాలకు నియమించి స్త్రీలకు వడుకు నేర్పించుట, షుమారు తొంభై రాట్నాలు రాట్నపరికరాలు కొనుటక్రింద, ఇతర నిర్మాణ కార్యక్రమాలక్రింద ఖర్చుపెట్టారు. ఈ కేంద్రాలలో షుమారు నూరుమందిపైనిల్లవస్త్రీలు, పిల్లలు నూలు బాగా వడుకుటలో తరిఫీదు పొందారు. వీరందరకూ డామోత్తం మీద కడుపు వీరవారు. వీరందరికి పట్టణంలోని అభిమానులు యిచ్చిన రాట్నాలను ఉచితంగా యిచ్చుటకు ఏర్పాటుచేశాము. వీరుగాక పట్టణములో షుమారు నూరు రాట్నాలు స్వంతంగా వ్యక్తులు కొనుక్కొని పనిచేస్తున్నారు.

మునిసిపాలిటీ సహాయం

పాలకొల్లు మున్సిపల్ కౌన్సిలులో అంతా కాంగ్రెసు సభ్యులు అనుబంధ పట్టణంలో పైని నిర్మాణకార్యక్రమము చేయుటయేగాక వారి ఆధీనంలోనున్న ప్రాథమిక పాఠశాలలలో అనువదినాట్నాలు ప్రవేశపెట్టి, వారి ఉపాధ్యాయులకు నిర్మాణకార్యక్రమ కేంద్రాలలో ఇవ్వదమందికి పూర్తియైన తరిఫీదు యిప్పించి పిల్లలందరు ప్రతిరోజు ప్రత్తి తీయుటనుంచి నూలువడుకుటవరకు తరిఫీదు యిప్పిస్తున్నారు. ఇంతవరకు షుమారు 150 మంది పిల్లలకు నూలు బాగా తీయుట నేర్పారు.

ఈ కేంద్రాలలో తరిఫీదు అయిన వారు పత్రాలను పొందిరాట్నాలను తీసుకున్న స్త్రీలు వడికేనూలును, ఒకరంటు వారు స్వంతానికి చీరెలు నేయించుకుంటూ, రెండువంతును పట్టణంలోని ఖద్దరభిమానులకు స్వంతానికి ఉపయోగించుకోటానికి నిర్ణయధరలకు యిచ్చుటకున్నూ, ఏర్పాటు చేస్తున్నారు. ఈ నూలును నేయటానికి షుమారుమగ్గాలు పెట్టించారు. ప్రస్తుతం మంచి ప్రత్తి దొరుకుటకు కష్టంగా ఉండుటచే పని చురుకుగా సాగుటలేదు.

ఈ సంఘంతాలూకు లెక్కలన్నియు జూలై ఆఖరువరకు వివరంగా ఆడిటుచేసి, విరాళాలు యిచ్చినవారందరికి జమాఖర్చు లెక్క జాబితా అచ్చువేయించి పంపుట కేర్పాటుచేశాము. జమాఖర్చులన్నియు, పద్యంగాను సంతృప్తికరంగాను ఉన్నాయి.

బందరులో పెట్రోలు రేషనింగు

బస్సులసంఖ్య తగ్గింపు సూచనలు

బందరు, ఆగస్టు 13:—

యుద్ధపరిస్థితులచే పెట్రోలు రేషనింగు 15-8-41 తేదీనుండి అమలుజరుపు నుద్దేశమున, జిల్లాలో రైలుకుపోటీగా నడుపబడు బస్సు రూట్లలోని కొన్ని ప్రయాణీకుల బస్సులను ఆపునలచేయుదురనియు, మొత్తము జిల్లాలో షుమారు 75 బస్సులు తగ్గించబడునని వ్యాపించిన వార్త బస్సుయజమానులలో తీవ్ర ఆందోళన గల్గించుచున్నది. పెట్రోలుకు బదులుగా బొగ్గు గ్యాసుతో నడుపుటకుగాను కొన్ని బస్సులవారు తగు ఏర్పాట్లు చేయుచున్నారని తెలియుచున్నది.

(స్వ. పి.)

మా బరంపురంలేఖ

గంజాంజిల్లాలో ఆరోగ్యము

—(**)—

కలరావల్ల మరణించినవారి సంఖ్యా వివరములు

బాంకి గుమాస్తా హత్యకేసులో ఛార్జిషీటు

(స్వకీయవిలేఖరి)

బరంపురం, ఆగస్టు 12:—

గత 19-7-41 వారాంతమునకు మసూచికములవల్ల 44-11 మందిన్ని, కలరావల్ల 709-430 మందిన్ని చనిపోయిరి. గత జనవరి నుండి పై తేదీకి మసూచికములు 2707-569, కలరా 4190-2332.

26-7-41 వారాంతమునకు మసూచికములు 29-3 కలరా 506-305. గత జనవరి నుండి పై తేదీకి మసూచికములు 2736-572, కలరా 4754-2870.

ఈ నెల 2 వ తేదీకైన వారాంతమునకు మసూచికములు 223 స్థానమందికి తగిలి 40 మంది చనిపోయిరి. కలరా 585 మందికి తగిలి 360 మంది చనిపోయిరి.

బరంపురం ఆరోగ్యము

బరంపురం టౌనులో గత 9-8-41 వ తేదీ వరకి కలరాకేసులు 336 అందులో పోయిన వారు 131 గవర్నమెంటు హెడ్‌క్వార్టర్సు ఆసుపత్రికిచ్చిన 113 కలరా కేసులలో 17 మంది చనిపోయిరి. ముష్టి వాళ్లు 9 మంది కలరాతగిలి 4 గురు చనిపోయిరి. రైల్వే కాలనీలో ఇద్దరికి కలరా తగిలినట్లు మాత్రమే తెలియుచున్నది. 6, 7 తేదీలలో కలరాకేసులు ఇచ్చటలేవు 8 వ తేదీ ఆసుపత్రిలో మాత్రము 1 కేసు జాయిన్ చేయబడినట్లును ఆ ఒకటి చనిపోయినట్లును రిపోర్టు చేయుచున్నారు.

బస్సువర్కర్సు యూనియన్

పైయూనియన్ వారు నేటిదినము సమాజేశమై యుద్ధ పరిస్థితుల కారణంగా బస్సులు కొన్ని తీసివేయుట సూచనను గ్రహించి ఏకతాకారణంగా వర్కర్సు కొంతమంది తొలగింపబడవచ్చుననియు, ఆకస్మాత్తుగా బస్సులు తగ్గించబడుటతోటాటు, కండక్టర్సు క్లీనర్సు, డ్రైవర్సు వైరారి వారిని తొలగింపకూడదని, పరిస్థితులు చక్కబడే వరకు తగిన జీతాలు సంపత్తిని చేకూర్చవలెనని తీర్మానించిరి.

మోటారు ఓనర్సు ఎసోసియేషన్

పెట్రోలు రేషనింగు సమయములో, పెట్రోలు సరఫరాగూర్చి ఆలోచించుటకు మోటారు ఓనర్సు అసోసియేషను డి. ఎస్. పి గారి మాంపై యున్నారు.

ఎస్కార్ బ్యాంకు గుమాస్తా హత్య కేసు

పైకేసు సంబంధించి ఎరెస్టుచేసిన 8 మందిలో 5 గురిని విడుదలచేసి 3 సోదరులను మాత్రమే రిమాండులో ఉంచిరి.

ఛార్జిషీటు 302, 274 సెక్షనులు (ఐ. పి. సీ.) క్రింద గతదినము దాఖలుచేయబడెను.

యుద్ధ ప్రచారసభ

గత 10-8-41 వ తేదీని భబుండా గ్రామములో డివిజనల్ వార్‌కమిటీ (ఛత్రపురం) వారి యుద్ధప్రచారసభ జరిగెను. సభకు శ్రీ బి. సి. పాత్రోగారు అధ్యక్షత వహించిరి.

నమ్మక ద్రోహపు కేసు

ముద్దాయి విడుదల

పెనుకొండ, ఆగస్టు 12:—

హిందూపురం టౌనులో అండ్ సెల్ కో అసోసియేటెడ్ సొసైటీ మేనేజరుగా యున్న శ్రీ వి. సుబ్బరావుగారు మేనేజరుగా యున్నకాలమున షుమారు 200 రూ నమ్మకద్రోహముచేసినాడని హిందూపురం పోలీసువారు సుబ్బరావుగారిపై సెక్షను 409 ఐ. పి. సీ క్రింద చార్జీ ఈయూరి జాయింటు మేజస్ట్రేటుగారి కోర్టులో దాఖలుచేసిరి

పైకేసు షుమారు 1½ లక్షల రూపాయలుగా విచారణలో యుండెను. నిన్నటిరోజు సబ్ కలెక్టరు శ్రీ కె. యం. రాజగోపాలన్ ఐ. సి. యస్. గారు యీ తాలూకా బుక్కపట్టణమున మకాము చేసి తీర్పు చెప్పిరి. ప్రాసిక్యూషన్ సాక్ష్యము నమ్మదగిన దిగా లేదని చెప్పుచూ, ముద్దాయిని విడుదల చేసిరి.

శ్రీ దొడ్డం రాజారావుగారు ముద్దాయి పక్షం వాదించిరి. (స్వ. వి.)

ప్రొద్దుటూరు వేట దొమ్మికేసు

ముద్దాయిల జామీను టిటిషన్ నిరాకరింపబడుట

(స్వకీయలేఖరి)

తిరుత్తని, ఆగస్టు 13:—

చిత్తూరుజిల్లా తిరుత్తని తాలూకాలో ప్రొద్దుటూరువేట యనెడి గొప్ప గ్రామమొకటికలదు. ఆయూరియందు సెంసుందర్ (పైకల) యనెడి వేటకాండయు అనేకజాతివారెక్కువసంఖ్యాకులుకలరు. వారిలో సుమారైదువందలయిండ్లకు పైబడిన సంఖ్యగలవారు చిత్తూరుజిల్లాబోర్డు కాంగ్రెసుసభ్యులు శ్రీ ఏకిరి సంజీవిమొదలి, మణియోకా శ్రీతిరుప్పలి కృష్ణప్పమొదలి వగైరాల నాయకత్వమున పెద్దకక్షి యను పేరునను, సుమారు రెండువందలఏబది యిండ్లకుపైబడినసంఖ్యగలవారు శ్రీ నల్లా మొదలి వగైరాల నాయకత్వమున చిన్నకక్షియనుపేరునను అన్నిన్యాయహారము లను సాగించికొనుచుందురు.

పెద్దకక్షి, చిన్నకక్షివారలలో గలహము నందు ప్రొద్దుటూరువేటయందె జరిగిన పెండ్లిండ్లు ఊరేగింపులు వగైరాలలో ఒక్కరికొకరు తగాదాలు పెంచుకొని దొమ్మిగా చేరి కొట్టుకొని ఇండ్లువాకిళ్లు కొల్లబెట్టుకొనుటలో చిన్నకక్షికి చెందినవారిలో ఒక్కమనిషి కత్తిపోటులతో మరణించియుండెను. చిత్తూరు జిల్లాకలెక్టరు, చిత్తూరు జిల్లా పోలీసు సూపరిండెంటు, తిరుపతి పోలీసు డెప్యుటి సూపరిండెంటు, తిరుత్తని పోలీసు సర్కిలు యిన్స్పెక్టరు లాదిగాగల అధికారులాయాయారియందు మకాముగాపించి ప్రత్యేకపు పోలీసు దళమునుంచి అల్లరులను శాంతింపజేసియుండిరి.

పెద్దకక్షి పైకాలీను, చిన్నకక్షి పైకాలీలపై గావించిన కొన్ని హత్యానేరములకు గాను శ్రీ ఏకిరి సంజీవి మొదలి షుమారు, ఏకిరి సుబ్రహ్మణ్య మొదలితోబాటు శ్రీ తిరుప్పలి కృష్ణప్ప మొదలి షుమారు ఇరువురు కూడా ముప్పదియీడుమంది పెద్దకక్షి పైకాలీలను పోలీసువారు అరెస్టుగావించి తిరుత్తనిజిల్లాజైలున తాపుచాలమిచేత్తూరు జిల్లాజైలున రిమాండునం దుంచియున్నారు.

నేరారోపణ

దొమ్మితోగూడిన హత్యనేరముల నారోపించుచు పైనుదహరింపబడిన ముప్పదిమూడు మంది ముద్దాయిలమీద తిరుత్తని డివిజన్ మజిస్ట్రేటుగారగు శ్రీ పి. పాపయ్యనాయుడు బి. ఎ గారిపద్ద పోలీసులు ఛార్జిపెట్టిరి. ఈకేసును తిరుత్తని సబ్ మేజస్ట్రేట్ గారు ఫైసుకు దీసికొని విచారణ నారంభించి నట్టిదినము 12-8-41 తేది వాయిదా వేయుండిరి. ముద్దాయిల పక్షమున చిత్తూరు న్యాయవాదులగు శ్రీ ఆర్. దేవరాజులు నాయుడు, నేలూరు కృష్ణమాచార్యులు గారలతో బాటు, చెన్నపురి యందలి సుప్రసిద్ధ న్యాయవాదులగు శ్రీ కె. యస్. జయరామయ్యగారును, ప్రాసిక్యూషన్ పక్షమున, — స్పెషల్ ప్రాసిక్యూటింగు యిన్స్పెక్టరు శ్రీ శేషాచలం నాయుడుగారును హాజరైయుండిరి. శ్రీ జయరామయ్యగారు అందరు ముద్దాయిల పక్షమున జామీను పెటిషన్ దాఖలుచేసిరి. ప్రాసిక్యూటింగు యిన్స్పెక్టరువారు ముద్దాయిల విడుదల నాక్షేపించుచు మాట్లాడిరి. సబ్ మేజస్ట్రేటువారు ఇరుపక్షముల వాదనలు విని ముద్దాయిలకు జామీనిచ్చుటకు నిరాకరించుచు, జామీన్ పెటిషన్ కొట్టివేసిరి.

చిత్తూరు డిస్ట్రిక్టు సెషన్సు జడ్జిగారివద్ద యీ కేసునుగూర్చిన జామీను పెటిషనును శ్రీ కె. యస్. జయరామయ్యగారే నంటనే దాఖలు చేయుదురని తెలియుచున్నది.

దంగకేసులో నష్టపరిహారం ఇవ్వవలెనని మాజిస్ట్రేటుతీర్పు

బీమవరం, ఆగస్టు 13:—

కాళ్లవాస్తవ్యుడు పొట్టిబ్రూతల శ్రీరాములు అనే ధాన్యపు కమీషన్ వ్యాపారస్థుడు కాళ్ళ, కే. సీతారామయ్యగారి వద్ద 62 బస్తాల ధాన్యం 17-5-41 తేదీన చేరం పుచ్చుకొని ధాన్యం తన పరీక్షలో తూచుచు చెట్టులో 62 కు బదులుగా 64 బస్తాలు తూచుకొని పట్టుకొనివెళ్లినాడని 2 బస్తాలు అదనంగా తూచుకువలె దగానేసాడని కే సీతారామయ్యగారు భీమవరంస్టేషనకి సబ్ మాజిస్ట్రేటుగారి కోర్టులో కేసును దాఖలు చేసియుండిరి. స్టేషనరీ సబ్ మాజిస్ట్రేటుగారైన శ్రీ హబీబులాగారు కేసును విచారణచేసి, ఫిర్యాది అబద్ధపు కేసు పెట్టాడనిన్ని, విషయము జరిగిన పదవ రోజులకాలం ఉపేక్ష చేసినాడనిన్ని అభిప్రాయపడ్డారు, 35 పేజీల జడ్జిమెంటును వ్రాసి ఫిర్యాదీ రూ 25/-లు నష్టపరిహారం యివ్వవలసినదిగా తీర్పు చెప్పినారు.

ముద్దాయి తరఫున శ్రీ గంధం వెంకయ్యనాయుడుగారు, ఫిర్యాది తరఫున శ్రీ మాలెల్ల కృష్ణారావుగారు హాజరైనారు.

(స్వ. వి)



కీ॥ శే॥ జవ్వాజి కోటిరత్నంగారు

గుడివాడలో వర్తక ప్రముఖులు మద్రాసులో చికిత్సకైవచ్చియుండి మరణించిరి.

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షత

—*—

కోర్టులో కేసుదాఖలుచేయుట శ్రీచంద్రమౌళిగారికి అనుమతి

స్థానికసంస్థలలో సత్యాగ్రహులకు పదవులు

అఖిలభారత కాంగ్రెసుసంఘమువారి ఉత్తరువులు

మద్రాసు, ఆగస్టు 13:—

స్థానికసంస్థలందలి కాంగ్రెసుపార్టీలలో గల సత్యాగ్రహులు కొందరు భారతరక్షణ నిబంధనల ననుసరించి నిర్బంధింపబడిన వారి సభ్యత్వము సందర్భమున యిటీవల మద్రాసు ప్రభుత్వమువారు జారీచేసిన ఉత్తర్వుపట్లు ప్రవర్తింపవలసినది తెలుసుకొనగోరగా అ. భా. కాం. సంఘ కార్యదర్శి ఈదినమున వివరించిన విధమున ఆం. రా. కాంగ్రెసుసంఘమునకు తాత్కాలికముగా పంపిరి. ప్రభుత్వపు ఉత్తర్వును ప్రతిపాదించు నిమిత్తము సత్యాగ్రహంచేసి జైలులకు పోయిన కాంగ్రెసు సభ్యులకు అనుమతి యివ్వవలసినది. వారు జైలులకు పోవుటకు పూర్వము ఏపదవిలో నుండేరో ఆపదవిలోనే మరికొంతకాలముండుటకును, లేదా అప్పటిపదవికి తిరిగి ఎన్నుకొనబడుటకును అవసరమునుబట్టి అట్టి చర్యవలన వారికిగల ఆపదవి అధికారమును ఉద్ఘాటన చేసికొనుచున్నట్లయిన అట్లు వర్తించుటకును అనుజ్ఞ యివ్వబడినది.

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు

ఈ ఉత్తర్వుల నుపరించి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఎం. ఎల్. ఎ. గారికి గత డిసెంబరులో వారి నిర్బంధమునకు పూర్వం నిర్వహించిన గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షపదవి విషయమున కోర్టుయందు ప్రతివాదన చేయుటకు అవసరమైన అనుమతి యివ్వబడినది.

ప్రైవేటు ప్లీడర్లు కోర్టులలో వాదించగూడదు

జల్లాకలెక్టరుకు నరసారావుపేట న్యాయవాదుల విజ్ఞప్తి

నరసారావుపేట, ఆగస్టు 13:—

యిచ్చటి న్యాయవాదులు కొందరు శ్రీ ముత్తవపల్లి వెంకటేశ్వర్లు బి. ఏ; బి. ఎల్. గారి యాజమాన్యముక్రింద యిచ్చట క్యాంపుచేయుచున్న శ్రీ గుంటూరు జిల్లాకలెక్టరు వారిపద్దకు యీనాడుఉదయం రాయబారముగవెళ్లి వినుకొండతాలూకా మేజస్ట్రేటు, నరసారావు మేజస్ట్రేటువారి కోర్టులలో పట్టాలేని ప్రైవేటు ప్లీడరులు పనిచేయకుండ నిషేధించునటుల కోరిరి. శ్రీ కలెక్టరుగారు తాము విచారించెదమని చెప్పిరి.

(స్వ. వి.)

పరుపు క్రింద పెద్దపాము

నిడదవోలులో విచిత్ర సంఘటనము

నిడదవోలు, ఆగస్టు 13:—

మొన్నటి శ్రావణి డాక్టరు దీక్షితులు (అసిస్టాంటు సర్జన్) గారు తమ యింటి ప్రాంగణములో పరుపుపేయబడిన మంచముమీద పండుకొనిరి. మరునాడుదయమున నౌకరు పరుపుతీసి చూచునప్పటికి దాని క్రింద మంచము మీద పెద్ద పాము పుడాయి పట్టుకొనియుండుటను చూచి వెంటనే దానిని చంపెను. డాక్టరుగారు పైనాడు గ్రామమునందు నివసించుచున్నారు. పాము పట్టుకొనబడినదనుకు మిత్రులెల్లరు ఆశ్చర్యపడుచున్నారు. (స్వ. వి)

మీ రోడ్డు మీది భద్రత మోటారు పందెములో రుజు పరుచబడినది



ఇండియనా పోలీస్‌లో 500 మైళ్ల మోటారుపందెములో పాల్గొను నిపుణులైన డ్రైవర్లకు కావలసినంతకన్న ఎక్కువ భద్రత కలుగజేయకున్న ప్రతిసంవత్సరము కారుయొక్క వేగమును హెచ్చించుటకు వీలుండదు. 1919 సం॥ అనగా 22 ఏండ్లనుండి గెలుపొందిన ప్రతికారుకు ఫయర్‌స్టోన్ టయర్లు బిగించబడియుండెను. అందువల్లనే అప్పుడు ఘంటకు 88 మైళ్లు వేగముండినది. 1938 సం॥లో 117 మైళ్లవరకు హెచ్చినది.

ఇండియనా పోలిసులో గెలుపొందిన డ్రైవర్ల అనుభవము; ఫయర్‌స్టోన్ కంపెనివారి అనుభవము మీకెంతో లాభదాయకమైనది. ఇందుమూలమున మీ కారుయొక్క వేగమును సురక్షితమగా హెచ్చించగలరు. ప్రఖ్యాతిగాంచిన ఈ పందెము మీభద్రతకు ముఖ్యముగా తావలసిన ఈభాగములను మీకు చేకూర్చినది; 4 చక్రముల బ్రేకులు, డ్రైవింగ్ అద్దము, క్షేమకరమైన గ్లాసు, స్ట్రీమ్ లైనింగ్, తేలికయైన పిస్టన్. ఇప్పుడు



గేర్ గ్రిప్ ట్రెడ్

క్రొత్త ఫయర్‌స్టోన్ ఛాంపియన్ టయర్లు గట్టిగా, లోయగా నుండి మట్టుమీద 6 భాగములుగా చేయబడినది. 12 అంగుళాల 3456 పైగా కోణములుగలవు, ఇందువల్ల రోడ్డును గట్టిగా పట్టుకొనును, ఏటవాలులో జారదు. బ్రేకు చేసిన తక్షణమే కారు ఆగిపోవును.



నేస్టీలాక్ ట్రెడు

ప్రపంచములోని వారి, టయర్ ప్రపంచములో ప్రతియొక్క ట్రెడు ఫయర్‌స్టోన్ వారిచే ప్రత్యేకముగా తయారు చేయబడిన అంటుకుల లాగున వాడబెట్ట బడినది. అందువల్ల టయర్లు త్వరగా చిరిగిపోవు. చాలాకాలం ఉపయోగపడును.

SERVE INDIA BUY DEFENCE SAVINGS CERTIFICATES

ఫయర్‌స్టోన్ "డిలక్స్ ఛాంపియన్" టయర్లు

Firestone TYRES

ఫయర్‌స్టోన్ టయర్లు ఒక్కరూపాయిలో ఎక్కువ మైళ్లు పోవును.

FIRESTONE TYRE & RUBBER CO., OF INDIA, LTD., HEAD OFFICE & FACTORY: BOMBAY
District Offices: Bangalore, Bombay, Calcutta, Calicut, Colombo, Delhi, Karachi, Lahore, Madras, Rangoon

F. 1866

ఆర్థికరాజ్యాంగ విజ్ఞానవ్యాపక పరీక్షలు

గ్రంథకర్తలకు శ్రీ మందేశ్వరశర్మగారి విజ్ఞప్తి

కొవ్వూరు, ఆగస్టు 13:—

ఆంధ్రఆర్థికరాజ్యాంగ విజ్ఞానవ్యాపక పరీక్షావర్గము పక్షమున శ్రీ రేబ్బాప్రగడ మందేశ్వరశర్మగారి రీక్రింది విజ్ఞప్తిని ప్రకటించుచున్నారు:—

ఈ పరీక్షలు, వాటి ఆశయము, పరీక్షకనగనిర్మాణము మున్నగువానిని గూర్చి సవివరముగా ప్రకటనలను తెలుగు పత్రికలలో ప్రకటించితిమి. తెనుగులో రాజ్యాంగ, ఆర్థిక (గ్రామీణ) విషయక గ్రంథాలను పరిశీలించి, వాని సహాయముతోనూ, యింకను ఆంగ్ల గ్రంథముల సహాయముతోను పాఠ్యక్రమమును నిర్ణయించి దేశమంతటా పరీక్షలను, హిందీ ప్రచార పరీక్షలవలె ఏర్పాటు చేసితిమి. ఆర్థికరాజ్యాంగ విషయకవిజ్ఞానమును ప్రజలలోను, ప్రచారకులలోను క్రమపద్ధతులను పెంపొందించి పనిచేయుటయే మా ప్రధాన లక్ష్యము. ప్రథమపరీక్ష 1942 సం॥ ఆగస్టు నెలాఖరులో జరుగును. ఇందుకుగాను యీ నెలాఖరులోగా పాఠ్యక్రమమును, నిబంధనలను, సవరీయగ్రంథములను గూడ ప్రకటించున్నాము. పై విషయములలో గ్రంథములు వ్యాసములు వ్రాసినవారు వాని ప్రతులను మాకు పంపవలసినదనియు, మేము వానిని చూచి పఠనీయములుగా ప్రచురింపదలచితిమనియు తెలుపుచు గ్రంథకర్తలను లోగడ విన్నపములను గూడ చేసియున్నాము. తెలియనివారికి కొందరికి వుత్తరములు వ్రాయడం గూడా కోరియున్నాము. ఇట్టిది ఆంధ్రదేశంలో ప్రథమోద్యమ మగుట వలన ప్రచురణకర్తలకు ఆధారము మాకు అధికముగా కావలసియున్నది కనుక పై విషయము లోగల నారివారి ప్రతులను మాకుపంప పుణ్యకోరదగినది. ఈ నెలాఖరులోపుగా పాఠ్యక్రమముతోపాటు మాకు తెలిసిన గ్రంథములలోనివే, ఇందులకుపయోగించునట్టి వాని పేర్లను ప్రచురించుట తప్పనిసరియగుచున్నది.

(సం) రే. మందేశ్వరశర్మ,
పరీక్షకర్తల పక్షమున
కొవ్వూరు ది 18-8-41.

ఆంధ్రదేశము

శ్రీ వావినీడుగారు కారాగృహములో వ్రాయుచున్న గ్రంథం

నిడదవోలు, ఆగస్టు 13:—

'ఆంధ్రదేశము' అను అపూర్వగ్రంథమును తిరుచునాపల్లి జైలులో శిక్ష ననుభవించుచున్న శ్రీ మూగంటి పాపిరెడ్డిగారు రచియించుచున్నట్లు తెలియుచున్నది. ఆ గ్రంథమునందు ఆంధ్రదేశమునకు సంబంధించిన అనేక విషయములనుగూర్చి ప్రత్యేక ప్రకరణములుగా విషయవిభాగ మొనరించి ప్రాయుచున్నట్లును, ఆంధ్రదేశమునందలి మతసాంఘిక పారిణామికాది వివిధ విషయములతోబాటుమన తెనుగుదేశమునుండి దేశాంతరములకును, ఖండాంతరములకును, రాష్ట్రాంతరములకును వలసలోయి ఆయాప్రాంతములలో స్థిరనివాసము లేర్పరుచుకొనిన మన ఆంధ్రదేశీయుల పూర్వాపరచరిత్రములను గూర్చి కూడ కొన్ని ప్రకరణము లాగ్రంథమునందు పొందుపరుచుచున్నట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

ఆంధ్రస్త్రీలఆటల పోటీలు

రాజమహేంద్రవరములో నవంబరు 21 నుంచి జరుగును

(స్వకీయలేఖరి)

రాజమహేంద్రవరము, ఆగస్టు 13:—

ఆంధ్ర లేడీస్ టూర్నమెంటు యొక్క మహాజనసభ 11-8-41 సాయంకాలము ఆంధ్రయువతీ సంస్కృతకళాశాలలో జరిగెను. 1941-42 సంవత్సరమునకు ఎం. అనంతనారాయణ పతిగారిని అధ్యక్షులుగను, టి. యస్. స్వామినాథన్ పతిగారిని ఉపాధ్యక్షులుగను, తర్. గౌరీపతి పతిగారిని కార్యదర్శిని, కోశాధిపతిగను యెన్నుకొనిరి. 1941 నవంబర్ 21 నుండి బాట్‌మింటన్, టెంనిసు, పింగుపాంగు, కారమ్సు, చదరంగం, టెన్నిసు టేబులుపోటీలను జరుపుటకు మహాజనసభవారు తీర్మానించిరి.

నైజాం సంస్థానం ప్రభుత్వ సంఘం కొత్త అధ్యక్షుడు

హైదరాబాదు, ఆగస్టు 12.—

ఇప్పుడు నైజాం సంస్థానం ప్రభుత్వసంఘానికి అధ్యక్షులుగావున్న సర్ అక్బరు హైదరీగారి రిసెల 28 వ తేదీని రాజీనామా నిస్తారు. కొత్త అధ్యక్షుడు వాత్రీనవాబుగారు సెప్టెంబరునెల మొదటితేదీని యిక్కడకువచ్చి ఛార్జిని పుచ్చుకొంటారు. అప్పటివరకు ప్రభుత్వసంఘంలో సీనియరు సభ్యుడుగావున్న నవాబు సర్ అఫిలజతిసుగారధ్యక్షుడుగా వుంటారు. సర్ అక్బరీగారు సెప్టెంబరు నెలలో భారతప్రభుత్వ సంఘ సభ్యత్వము స్వీకరిస్తారు. (అ. ప్రె.)

దేశరక్షణ

మధ్యప్రాచ్యమున భారతయోధుల ప్రశంస

భారతసర్వసేనాని రేడియో ప్రసంగము

శత్రువు నోడించనలసిన ఆవశ్యకతను దెల్పుట

సిమ్లా, ఆగస్టు 14:—

భారతసేనాని జనరలు, వావెలుగారు యిండియాకు వచ్చి అధికారమును వహించిన పిమ్మట యిండియానుంచి నిన్ననే మొదటి సారి సిమ్లాలో భారతరేడియోవారి స్టూడియో నుంచి ఉపన్యాసం చేశారు. దానిలో వారిలాగు చెప్పారు.

మధ్యతూర్పుప్రాంతములో నేను రెండేళ్ల పాటు ప్రధానసేనానిగా పనిచేశాను. అప్పుడు ఇండియాలో ప్రధానసేనానులుగా వుండిన జనరలు కౌచెల్స్, జనరలు అచినులకు గార్లున్నూ, భారతసైనికులున్నూ, భారతప్రజలున్నూ నాకు అమూల్యమైన సహాయంచేశారు. ఇండియానుంచి నేను చేస్తున్న యీ మొదటి బ్రాడుకాస్టు వుపన్యాసంలో వీరికందరికి నేను వందనములను చేస్తున్నాను.

సిడిబరానీయుద్ధంలో భారతసేనల ప్రశంస

యుద్ధం ప్రారంభమైన తరువాత వకసంవత్సరంవరకు పశ్చిమదేశంలో ఈజిప్టులో నాల్గవ యిండియాను డివిజను, ఏవన ఆర్మర్డు డివిజను యివి రెండే మూలాధారంగా వున్నాయి. 1940 డిసెంబరు నెలారంభంలో సిడిబరానీవద్ద యుద్ధంలో యీరెండు డివిజనులే విజయమును బడసెను. ఈ రెండు డివిజనులున్నూ అయిదు ఇటలీ డివిజనులను నాశనంచేశాయి.

సుడానుయుద్ధం

సుడానుమీద మూడు బ్రిటిషుపటాలములతోను సుడాను దేశరక్షణదళముతోను కూడా ఒక అల్పమైన రక్షకదళము అనేక మాసములవరకు ఎరిత్రియాలోను, అబిసీనియాలోను గొప్ప గొప్ప యిటలీసేనలను ఎదుర్కొంటువున్నాయి. అప్పుడు బ్రిటిషు సేనలో వక్కఫిరంగిగాని, వక ఆర్మర్డుబండిగాని వుండియుండలేదు. అటుతరువాత రెండు ఇండియను డివిజనును సుడానుకు పంపారు. సిడిబరానీవద్ద మాకు జయంకలిగిన వెంటనే ఆక్కడవున్న నాల్గవ ఇండియను డివిజనును కూడా నేను సుడానుకు పంపాను.

ఈరెండు డివిజనులున్నూ సుడానుసేనల సహాయముతో ఎరిత్రియాలోను, అబిసీనియాలోను శత్రుసేనలతో ఆగర్దతు, జరెంతు, కెరెను, అస్మరా, మస్సవా, అంబాఅలాగీలలో తీవ్రంగా పోరాడి విజయమును పొంది వరుసగా వీటినన్నిటిని వశపరుచుకోగలిగారు.

పైదినీకాలో జర్మనులో బ్రిటిషు సేనను తలపడుతూవుండగా ఒక భారతమోటారుబ్రిగేడు అత్యధికమైన ధైర్యసాహసాలతో జర్మను సేనను నిరోధించింది. ఈమిలిటరీ బ్రిగేడుకు మచిలీలో మిక్కిలి గొప్పనష్టం కలిగిందిగాని అక్కడనున్నూ అటు తరువాత టోబ్రుకులోను యీ బ్రిగేడువారు కలుగజేసిన నిరోధంవల్లనే అమూల్యమైన ఫలితం కలిగింది. తూర్పు ఆఫ్రికాలో నాల్గవ భారత డివిజను పని ముగిసినందున దీనిని పశ్చిమ ఎడారికిన్నీ సిరియాకున్నూ పంపారు. ఈరెండుస్థలాలోను కూడా యీనాల్గవ డివిజను అత్యధికమైన పనినిచేసింది. అందువల్ల భారతసేనల కీర్తి చాలా అధికమయింది. 1941 ఏప్రిలులో ఆకస్మికంగా ఇరాకులో విషమస్థితికలిగింది. అప్పుడుకూడా అక్కడ భారతసేనలే మాస్థానములను మళ్లీ వశపరుచుకోగలిగాయి. కిటిసహాయంవల్లనే దరిమిలాను మేము సిరియాను వశపరుచుకోగలిగాము.

మధ్యతూర్పుప్రాంతంలో భారతసేనలోని భారతసైనికులున్నూ, బ్రిటిషుసైనికులున్నూ అత్యధికమైన పనిని చేయగలిగారని నేనుతెలిపిన యీసంగ్రహచరిత్రవల్లనే మీకు తెలుసులోగలుగుతారు. ఇండియానుంచి మధ్యతూర్పు ప్రాంతమునకూ సైనికులతో పాటు వాలాసామగ్రికూడా వచ్చాయి. ఇందుకు తూర్పు మధ్యప్రాంతంవారి పక్షమున నేను మరియొకసారి భారతీయులకు వందనముల నర్పిస్తున్నాను.

ఇతరదేశాల సేనలతో సాహచర్యం

భారతసేనలు తూర్పు మధ్యభాగంలో యీరీతిగా యుద్ధంలో ప్రశంసనీయమైన పని చేసిన మాట అటుంచగా అప్రాంతంలో భారతసేనలు వుండడంవల్లనే యెక్కువ లాభం కలిగింది. కామనువెల్త్‌లోని యితర దేశాలనుంచి అక్కడికివచ్చిన సేనలకున్నూ, భారతసేనలకున్నూ అక్కడి సాహచర్యం యేర్పడ్డది. కామనువెల్త్‌లోని అన్నిదేశాల నుంచిన్నీ సేనలు అక్కడికివచ్చాయి. భారతసైనికుల విధేయత, ధైర్యసాహసాలు, గాంభీర్యం మొదలైనవాటిని చూడడంవల్ల యీసత్పుదేశీయులకు భారతసైనికులమీద అత్యధికమైన గౌరవంకలిగింది. నేను భారతసేనలను యీలాగు ప్రశంసించడానికి అన్నివిధములా యీ సేనలు అర్హమైనవనిగానే వున్నాయి.

భారతసేనలకే ఎక్కువనష్టం కలిగిందనుకోగూడదు

నేను చెప్పిన యీ సంగతులవల్ల తూర్పు మధ్యభాగంలో జరిగిన యుద్ధభారమంతా భారతసేనలేవహించినట్లనిపిస్తుంది. అందువల్ల భారతసేనల కత్యధికమైననష్టం కలిగింది. భారమంతా వీటిమీదనే పడలేశారు అనే దురభిప్రాయం మీకు కలుగవచ్చును. అక్కడవున్న భారతసేన ఆస్ట్రేలియాసేన, న్యూజిలాండుసేన, బ్రిటిషుసేన యీనాలుగు సేనలలోను మొత్తమునుబట్టిచూసినా, సేనల సంఖ్యలో నితారతమ్యమునుబట్టిచూసినా బ్రిటిషుసేనకే మిక్కిలి యెక్కువనష్టం కలిగింది. 1940 నవంబరునెలమొదలు 1941 జూను నెలవరకు యీనాలుగు దేశాల సేనలలోను కలిగిన మొత్తంనష్టంలో భారతసేనలో కలిగిన నష్టం 100 కి 15 వంతువుమాత్రమే వున్నది. వీరిలో మిక్కిలి హెచ్చుమందికి స్వల్పమైన గాయాలు మాత్రమే తగిలాయి.

ఇది కూడా భారతదేశరక్షణాని కవసరమే

భారతసేనలు తూర్పు మధ్యభాగంలో శత్రుసేనలతో పోరాడడం భారతదేశరక్షణానికి సంబంధించినపని కాదు అనే దురభిప్రాయముకూడా కలుగవచ్చును. ఈతూర్పు పాలస్తీనను దేశాల రక్షణమున్నూ తూర్పు మధ్యభాగంలో బ్రిటిషువారి స్థితియున్నూకూడా భారతదేశరక్షణానికి సంబంధించినవే. ఇండియా సరిహద్దులకు వీలైనంతదూరంలో శత్రువులతో పోరాడడమే విమానయుద్ధానికి అత్యధికమైన ప్రాముఖ్యతయేర్పడిన యీయుద్ధంలో చాలా వుచితమైనపని. దీని కంగీకరించినందువల్ల ఇండియాలోని మిలిటరీ అధ్వయిజరుల వుద్దేశ్యత స్పష్టంగా తెలుస్తూవుంది. ఈజిప్టు, పాలస్తీను, ఏడెను, ఇరాకు, మలయా వన్నీ, భారతదేశానికి తూర్పుమధ్య భాగానికి రాకపోకలసౌకర్యాలను కలిగించడానికే. ముఖ్యంగా తూర్పు ఆఫ్రికాలో యుద్ధంచేసిన యెడల యివి భారతదేశరక్షణానికి బురుజులే అని వెనక తూర్పు మధ్యభాగంలోను ఇప్పుడు యిండియాలోను సేనానినైన నేను చెబుతున్నాను.

శత్రువిమానాల దాడులు

శత్రువులు యిండియాసరిహద్దులకు చాలా దూరంగా వున్న ప్రదేశాలలోనే నిరోధించబడుతున్నారు. అందువల్లనే శత్రువిమానాలు యిండియామీదికి రాజాలకుండా వున్నాయి. ఈ విమానదాడులవల్ల యితర దేశాలకు పొరపాటైన నష్టం కలిగింది. ఇటుపైని కూడా శత్రుసేనలు ఇండియా సరిహద్దులకు మిక్కిలి దూరమైన తావులలోనే వుండేటట్లు మనం చూడవలెను. వారి విమానాలు మనదేశంమీదికి దాడిసలపడానికి తగినంత సమీపంలోకి రానడానికి మనం అవకాశమును కలుగనీయగూడదు.

నేను ఇండియానువదలి 33 యేళ్లయింది. ఈసారి నేను యిండియాకువచ్చి యింకా వకనెలకూడా పూర్తికాలేదు. గనక ఇండియానుగురించి నేనిప్పుడు అధికంగా యేమీ చెప్పజాలను. ఈ స్వల్పకాలంలోనే నేను ఉత్తరంలోను, పశ్చిమంలోను వున్న సైనికకేంద్రాలనుచూశాను. సరిహద్దుప్రాంతములలో రక్షణయేర్పాట్లను క్రొయింపు పొందుతున్నట్టిన్నీ పనిచేస్తున్నట్టిన్నీ చాలా భారతసైనికదళాలనుకూడా నేను చూశాను. ఇండియాలో జరుగుతూవున్న యుద్ధసన్నాహాలను చూడడంవల్ల నాకు చాలా సంతృప్తి కలిగింది. నా ప్రధాన కార్యాలయానికి ప్రతిరోజున కీటిని గురించిన వార్తలు వస్తూనేవుంటాయి. భారతీయులలో 7½ లక్షలుమంది యిప్పటికే సేనలో పనిచేస్తున్నారు. కొత్తవారికి క్రొయింపు యివ్వడానికి మా యేర్పాటులెంతత్వరగా పూర్తిఅయితే అంతత్వరగా వారు వచ్చి చేరుతున్నారు. కేరికందరికి కావలసిన నూతన యుద్ధోపకరణాలను కొంతవరకు ఇండియాలోనే ఫాక్టరీలలో తయారుచేస్తున్నారు. ఇతర దేశాలనుంచి మరికొన్నిటిని తెప్పిస్తున్నారు. ప్రపంచంయొక్క స్వాతంత్ర్యానికీ, అభివృద్ధికి ప్రబల శత్రువు తలయెత్తి చాలా సంవత్సరాలయింది. నేటికిట్టి భయంకర శత్రువు మళ్లీ తలయెత్తాడు. భారతదేశ రక్షణానికి మాత్రమే కాకుండా యీ ప్రబల శత్రువును వోడించుటకు కూడా భారతదేశం అత్యధికంగా సహాయంచేస్తూవుంది. దక్షిణాఫ్రికా ప్రధానమంత్రి ఫీల్డుమార్షలు స్మట్సుగారు యిప్పుడు జీవించివున్న వారందరిలోను అధికమైన ఘనతను వివేకమును కలిగియున్నవారు. ఆయన నాకిచ్చినవార్తలో ఈ మధ్యనే వకవాక్యమును చేర్చడం చోటుచేస్తున్నారు. "మానవుని ఆత్మను బంధమును కలిగించి న్యాయమైన యీ ప్రపంచమును కళంకితముగా చేయుటకు మిక్కిలి గొప్పప్రయత్నం చేస్తూవున్న శత్రువునితో పోరాడడంలో మీ రదృష్టవంతులగుదురు గాక" (అ. ప్రె.)

శాస్త్ర ప్రయోజనము

మానవసౌఖ్యమేముఖ్యం

ఇండియనుసయిన్సు న్యూసుసంఘ వార్షికసభ

నళినరంజనీసర్కారుగారి ఉపన్యాసం

కలకత్తా, ఆగస్టు 12:—

ఇండియను సయిన్సు న్యూసు సంఘంవారి ఆరవవార్షికసభ యీవారాళ యిక్కడ కలకత్తావిశ్వవిద్యాలయం సయిన్సు కాలేజీలో డా॥ ఎస్. సి. లాగారి అధ్యక్షతక్రింద జరిగింది. భారతప్రభుత్వ సంఘ సభ్యుడు నళినరంజనీసర్కారు ప్రధాన అతిథిగా యీ సభ కువచ్చి యీలాగు చెప్పారు. సయిన్సుయొక్క ఉపయోగమును సరిగా తెలుసుకొని దానిని సరిగా వుపయోగించి నట్లయితే భౌతిక సంపదను పెంపొందించుటకు మాత్రమేకాకుండా శాంతిని నెలకొల్పుటకు కూడా అది చాలా బాగా పనిచేస్తుంది. శాంతి యేర్పడకపోతే భౌతిక సంపదను వృద్ధినొందించడానికి వీలుండదు గనుక భౌతిక సంపదకు శాంతి ముఖ్యావసరము. సయింటిస్టులకున్నూ పరిశ్రమలవారికిన్ని దొరతనంవారికిన్నీ సహకారం వుండవలెను. ఇండియాలో యీ సహకారం చాలాతక్కువగానేవుంది. ఇటీవల దొరతనంవారు పయింటు ఫిఫ్తు యిండస్ట్రియలు పరిశోధకసంఘమును, ఇండస్ట్రియలు రీసెర్చియాటి ఫైడేషను సంఘమును యేర్పాటుచేశారు. ఈ సంఘాలను యేర్పరచడం సంతృప్తికరమే గాని యిది చాలదు. సయిన్సును అగ్రస్థానము చెయ్యడానికి ఒక స్కీముకు సిద్ధపరచవలెను. నిర్మాణానికి సయిన్సుకు రెండునిధులైన సంబంధం వుంది. మొదటి నిర్మాణసమస్యల వల్ల సయిన్సు సమస్య లేర్పడుతాయి. తరువాత సయిన్సు అన్వేషణలవల్ల నిర్మాణం చాలా అధికమవుతుంది. గనుక సయిన్సును యీ రెండువిధాలుగాను అగ్రస్థానము చెయ్యవలెను. కేవలం ప్రత్యేకమున్నూ ప్రధానమున్నూ అయిన సయిన్సుకున్నూ, ప్రతిదినమూ యిర్గుటను ఫాక్టరీలలోను కలిగే సమస్యలకున్నూ సంబంధమును కలిగించుటకు పరస్పర సంబంధంగల కొన్ని సంస్థలను యేర్పాటు చేయవలెను. ఇప్పుడు అన్ని దేశాలలోను ప్రభుత్వాలవారు ప్రజలను సంహరించడానికి తగిన సాధనాలను కనిపెట్టడంలోనే సయింటిస్టులకు నియమిస్తూవున్నారు. ఈ సయింటిస్టులచేత నిర్మాణపు సాధనాలను కనిపెట్టడం కోసం పనిచెయ్యడం మానేసి మనుష్యుల సౌఖ్యమును వృద్ధిచేయడానికి తగిన సాధనాలను కనిపెట్టడంలో పనిచేసినట్టయితే చాలా అభివృద్ధి కలిగివుండేది. మానవుల కత్యధికమైన సౌఖ్యం కలిగివుండేది. ఆలోగా జరగకపోవడం మిక్కిలి విచారకరం. ఈ యుద్ధంవల్ల ప్రపంచానికి అతి దారుణమైన నష్టం కలుగుతూవుంది. దీనివల్ల ప్రజలు యిటుపైని యుద్ధాలు జరగకుండా వుండడానికిన్నీ ప్రజలసౌఖ్యం చాలా అధికం కావడానికిన్నీ తగినరీతిగా సయిన్సును వుపయోగించుకుంటూ పని చేయవలసివస్తున్నాను."

రహీంద్రనాథుగారి మరణమునకు సంతాపమును తెలుపుతూ సభలో ఒక తీర్మానం ఆమోదించబడెను. (అ. ప్రె.)

ఆసాం రాష్ట్రీయ ముస్లింలీగు సభ

జిన్నాగారిని సమర్థించుట

షిల్లాంగు, ఆగస్టు 12:—

నిన్న నిక్కడ వ్యవసాయశాఖ మంత్రి ముహమ్మదాలీగారి యింట్లో రాష్ట్రీయ లీగు ఉపాధ్యక్షుడుఅంజదాలీగారి అధ్యక్షతక్రింద లీగు కార్యవర్గసభ జరిగింది. ప్రధానమంత్రిన్నీ తక్కిన మంత్రులందరున్నూ కూడా సభకు వచ్చారు. జిన్నాగారియందు సంఘం వారికి విశ్వాసం వుంది. ఇండియా ప్రభుత్వ సంఘం, డిఫెన్సుసలహాసంఘం వీటివిషయంలో భారత ముస్లింలీగువారి నిర్ణయాలకు సంఘంవారు బద్ధులవుతారు అనే తీర్మానం ఆమోదించబడెను. (అ. ప్రె.)

ఆంధ్రదేశంలో సత్యాగ్రహం

నూజివీడు సత్యాగ్రహులకు శిక్షలవివరాలు

[మా విలేఖరులకద్దమండి]

నూజివీడు డివిజన్‌లో యిండియా డిఫెన్సురూల్సుక్రింద అరెస్టుకాబడిన శ్రీ మగుబిల్లిచిట్టిగారికి 18 మాసములు కఠిన శిక్షయు రూ 200 లు జుల్మానాయనియు జరిమానా చెల్లించనియెడల నాలుగుమాసములు అనవుతుశిక్షయు, ఐదుగురుసత్యాగ్రహులలో ఒకరగు శ్రీ ఉప్పులపాటి శేషగిరిరావుగారికి 38 (5) రూలుక్రింద 8 మాసములు కఠినశిక్ష రూ 200 లు జరిమానా, జరిమానా యివ్వని ఎడల 2 నెలలకైదు మిగతా నల్గురకు ఒక్కొక్కరికి ఒకమాసము కైదు, రూ 50 లు జరిమానా జరిమానా యివ్వని ఎడల రెండువారములు కైదువిధింపబడెను. మరపిల్లచిట్టిగాక మిగత ఐదుగురు సత్యాగ్రహులకు 12-8-41 పత్రికలో ప్రకటించినటుల కోర్టులేచునరకు శిక్ష కాదని పాఠకులు గ్రహింతురుగాక.

బరంపురంలో అరెస్టు

బరంపురం, ఆగస్టు 12:—

నేటిదినము మధ్యాహ్నము 3 గంటలకు నర్సింగ పాత్రోగారు యుద్ధ వ్యతిరేక కేకలు వేసి సత్యాగ్రహము చేసిరి. వెంటనే వారు అరెస్టుచేయబడిరి.

అల్లూరు గ్రామంలో పోదాలు

ఆగస్టు 12:—

మొన్నటిదినం ఈ గ్రామంలోని భీమవరపు శేషయ్య, నూకలపాటి రమణయ్యగారి ఇండ్లను పోలీసువారు సోదాచేసి కొన్ని కాకితములు తీసికొనిపోయిరి. ఇందుపూరులో నూకలపాటి శంకరయ్యగారి ఇల్లు పురణిలో ఉదయగిరి వెంకటశేషయ్యగారి ఇల్లు శోదాచేయబడెను.

గోవాడ నిరీక్షణరావుపై అరెస్టు వారెంటు

చెనారెసు, ఆగస్టు 11:—

ఆంధ్ర విద్యార్థియైన గోవాడ నిరీక్షణరావు (హరిజన్), పైపదరాసు ప్రభుత్వము అరెస్టుచేయుటకు గత 6 మాసములనుండి ప్రయత్నిస్తుండెట. కాని, అతడు, చెనారెసులో చదువుకొనుచున్నందున, మదరాసు ప్రభుత్వము తెలుసుకొని యు. పి. ప్రభుత్వమును అరెస్టు చేయవలసిందిగా వారంటు జారీ చేసింది.

గత ఆదివారం (10-8-41) సాయంకాలం 5 గంll లకు గోపాల్‌బాగ్ (లంక) లాపిలో వుంటున్న నిరీక్షణ రావుగారి రూమ్‌పయు. పి, స్పెషల్ బ్రాంచి వారు వెళ్లిరి. కాని, గోవాడ నిరీక్షణరావుగారు కన్పించలేదు. పరారైనట్లుగా, వారు వ్రాసుకొని వెళ్లిపోయిరి. దరిదాపులు చేస్తున్నారు.

సత్యాగ్రహ ఖైదీలు-బల్లారికి సంపబడుట

భీమవరము, ఆగస్టు 13:—

గత వారము చినఅమిరంలో సత్యాగ్రహము చేసిన శ్రీ గొట్టుముక్కల రామచంద్రరాజుగారిని, ఆకివీడులో సత్యాగ్రహము చేసిన భూపతిరాజు సోమరాజుగారిని, కాళ్లకూరులో సత్యాగ్రహము చేసినభూపతిరాజు సుబ్బలింగరాజుగారిని, భీమవరము డిస్ట్రిక్టు కలెక్టరుగారు శిక్షించిన మీదట, వీరు ఈ ఉదయము 10-15 గంటలకు నడివాడ రైలులో బల్లారి కొంపోబడిరి:

డిటెన్యూతల్లికి జలవెన్సు

భీమవరం కాపురస్థులు, యువకులు శ్రీ తణికెళ్ల వెంకటచలపతిగారిని ప్రభుత్వము వారు డిఫెన్సు ఆఫ్ ఇండియాచట్టం క్రింద సుమారు ఒకసంవత్సరం కాలంనుంచి వేలూరు సెంట్రల్ జెయిలులోనిర్బంధించియున్నారు. శ్రీచలపతిగారి ముసలితల్లి శ్రీమహాలక్ష్మమ్మగారు తన కుమారుడైన వెంకటచలపతి పోషణక్రిందనే తానుజీవిస్తున్నానని అతనిని బధించుటవల్ల తన జీవితము జరుపుకొనుట దుర్భరముగా యున్నదనియు తనకేదైనా భృతియిప్పించవలసినదనిన్ని ప్రభుత్వమునకు విజ్ఞప్తి పెట్టుకొన్న ఫలితంగా ప్రభుత్వమువారు జూలై నెలకుండి నెల 1కి రూ 5/- చొప్పున అలవెన్సు సాంక్షన్ చేయుచు ఉత్తరువు పంపిరి.

బల్లారి, ఆగస్టు 13:—

మద్రాసులో 9 మాసములు శిక్షవిధింపబడిన సత్యాగ్రహి కాకినాడ నగర కాంగ్రెసుసంఘ కార్యదర్శి శ్రీ పారుపూడి రామమోహనరావుగారు సేడు ఆలిపురంక్యాంపు జెయిలుకు తీసికొనిరాబడిరి. వీరితో బాటు శ్రీ టి. ఎస్. మహాదేవపిళ్లై, ఎస్. ఆర్. నటరాజన్, టి. కె. శ్రీధరన్, ఎ. తాండవ గౌండర్, ఎ. దొరస్వామి గౌండర్, ఆర్. శ్రీనివాసరెడ్డి, ఎం. పి. వెంకటస్వామి నాయుడుగార్లున్నూ తీసికొనిరాబడిరి.

ఆంధ్రరాష్ట్ర సమస్య

(౫)

యుద్ధమువల్ల వెనుకబడినది

యిన్. సి. కేల్కారుగారి అభిప్రాయములు

అహింసాసిద్ధాంతముపై శ్రీ కేల్కారుగారి విమర్శ

కడప, ఆగస్టు 13:—

ఈ దినము పూనా పాత్రవ్యులును, "మహారాష్ట్రా" "కేసరి" పత్రికల సంపాదకులును అగు శ్రీ యన్. సి. కేల్కారుగారు బొంబాయి ఎక్సుప్రెస్‌లో పూనానుండి వెన్నపట్టణమునకు "త్రిలింగ" రజతోత్సవసభకు అధ్యక్షత వహించుటకు పోవుచూ కడపస్టేషనులో పత్రికావిలేఖరితో మాటలాడిరి.

"ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రముఉండిన బాగుండునుకదా" అని చెప్పుచూ మహారాష్ట్రుల జనసంఖ్య 2 కోట్లు యున్నది. మహారాష్ట్రులకన్నను ఆంధ్రులు ఎక్కువగనే యున్నారు. అట్టివారికి ప్రత్యేకరాష్ట్రము ఉండుట ఎంతయు యుక్తము. ఆంధ్రులకు చాలకాలము క్రిందటనే ప్రత్యేక రాష్ట్రము లభించియుండవలసినది. నేను 1932 సంవత్సరము లండన్ నగరములో జరిగిన రౌండుటేబిల్ సమావేశమునకు హాజరయియుండినపుడు ఒరిస్సా ప్రత్యేకరాష్ట్రముగా యేర్పడవలయునని వాదింపబడెను. అందువలన ఓఢ్రులకు ప్రత్యేక రాష్ట్రము లభించినది. ఆంధ్రులకు ప్రత్యేకరాష్ట్రము కలుగవలెనని ఎవ్వరు పట్టుపట్టి రౌండుటేబిలుసమావేశమప్పుడు వాదింపరైరి. అప్పుడు వాదించియుండినచో ఆంధ్రులకు ఏనాడో ప్రత్యేక రాష్ట్రము లభించియేయుండెడిది. ఓఢ్రులకు లభించిన ప్రత్యేక రాష్ట్రము ఆంధ్రులకు లభించియుండదా? తరుణము మించినది. ఇప్పుడు యుద్ధసమస్య అంతర్జాతీయ సమస్య మొదలయినవన్నియు పరిష్కరింపబడినంతవరకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్రసమస్య పరిష్కారమగుట కష్టమని నాకు తోచుచున్నది. అయినను ఆంధ్రులు ధీక్షువలన నిరవధికము ఆందోళన చేయుచునే యుండవలెను. ప్రత్యేక రాష్ట్రమును భరించుటకు తెలుగు జిల్లాలకు తగునంతటి ఆర్థికబలము కలదని నేను భావించెదనని శ్రీ యన్. సి. కేల్కారుగారు చెప్పిరి.

అహింసా సిద్ధాంతము

శ్రీ ఎన్. సి. కేల్కారుగారు కడప స్టేషనులో పత్రికావిలేఖరితో మాటలాడుచూ ఇట్లు చెప్పిరి:—నాకు నేటితో 70 సం॥ పూర్తియైనవి. ప్రస్తుత రాజకీయములనుండి నేను విరమించుకున్నాను. అయితే నా సేవ యెవ్వరు అపేక్షించెదరో వారికి నాశక్తికొలది సహాయము చేయుటకు సర్వదా సంసిద్ధుడనై యున్నాను. నా అభిప్రాయములతో పలువురు ఏకీభవించనీ, ఏకీభవించకపోనీ ప్రస్తుత సత్యాగ్రహోద్యమము సరియైన మార్గమున నడచుటలేదని నేను తలచెదను. నీవు (పత్రికావిలేఖరిని సంబోధించుచూ) శ్రీ గాంధిగారి దౌర్జన్య రాహిత్య సిద్ధాంతముతో సంపూర్ణముగా ఏకీభవించుచున్నావా? జంతువులను హింసించి యాంసమును భుజించుట దౌర్జన్యరాహిత్యమా? ప్రాణరక్షణకు దౌర్జన్యము అవసరము కాదా? దుష్టశిక్షణకు ఆత్మరక్షణకు కొంత దౌర్జన్యము సర్వకాలములందును అవసరమైయున్నది. ఈవిషయములో నేను శ్రీ గాంధిగారితో ఏకీభవింపజాలనందులకు చింతిల్లుచున్నాను. శ్రీ గాంధిగారి ఆదర్శము, తత్వము నుంచిదికాదని నేను చెప్పను. కాని ప్రస్తుత దేశపరిస్థితులలో అది అనుచరణయోగ్యముకాదనియు, ముందు జరిగిన దేశచరిత్రలనుబట్టి దౌర్జన్యరాహిత్యము ఆచరణలోయుండుట కష్టసాధ్యమనియు నేను భావించుచున్నాను. ఆదర్శయోగ్యముకాదానిని పట్టుకొని సాధించుటకు ప్రయత్నించుట మేకాని జయము ఎంతమాత్రము కలుగునో అనునదియే సందేహము. శ్రీ గాంధిగారు సర్వజనులకు ఆచరణయోగ్యమైన కార్యక్రమమునకు ఉపక్రమించినచో వారన్నను ఎక్కువగౌరవించువారు ఈభారతభూమిలో యుండజాలరు" అని శ్రీ కేల్కారుగారు చెప్పిరి. (ఫ. వి

"అగస్త్యాశ్రమం"లో అరెస్టులు

మదరాసు, ఆగస్టు 14:—

పాంబళములో అగస్త్యాశ్రమము నందున్న జేవకాముని, కుప్పస్వాము అను వారలను పోలీసువారు నిన్న సాయంకాలము అరెస్టు చేసిరి. వారు నాశీ గ్రంథమని ఒక గ్రంథము చదివి, భావిస్థితి శోస్యము చెప్పుచు చాలమందిని మోసంచేసినట్లు ఎంచబడెను. కొన్ని నాశీగ్రంథములను గూడ పోలీసువారు తీసుకొనిరి. ముద్దాయిలు బెయిలుపై విడుదల చేయబడిరి.

బసువనివారికి శిక్షలు

మదరాసు, ఆగస్టు 13:—

నేడు పెరంబూరులో పికెటింగు చేసిన 14 గురు బసువనివారు అరెస్టుచేయబడి 1 నెల విడిఖైదు విధింపబడిరి.

ఉచితము

నెలకు రూ. 725/-లు సంపాదించుకొనుడు.

మీకు నెలకు రు 725/-లు సంపాదించుకొనవలెనన్నచో మా స్పెషల్ న్యూగోల్డు ఏజన్సీ తీసుకొనుడు. ఈ బంగారము గీటురాతిపై ఆపలుబంగారమువలెనే యుండును. దీనిని తేకులుగా సాగగొట్టి, తీగెలుగా తీయవచ్చును. దీనివన్నె మెన్నటికిని మారదు. దీనితో చేయబడిన అన్నిరకములగు ఆభరణములకు మావద్ద దొరకును. ఏడుతులముల స్పెషల్ న్యూగోల్డు, రెండుజతల ఫ్యాన్సీ గాజులు, ఒక జత చెవిపోగులు, రెండు బొంబాయి, బెంగాల్ ఫ్యాషన్ వుంగరములు, మచ్చునకు పంపబడును. బాగా పని చేయు ఏజంట్లకు అన్ని సౌకర్యము లివ్వబడును.

ఉచితము: ఆభరణముల క్యాటలాగు, ఏజన్సీ షరతులు ఉచితముగా పంపబడును. నేడే వ్రాసుకొనుడు. 1 (2-135

New Gold Supply Co., (A. P. M.) Jullundur City.

ఇది నిజము - మీరు కాదనలేరు

మీరందరునూ ఒక్కొక్కరు రూ 2000/- లు గ్యారంటీ ప్రైజు మొత్తమును గెల్వగల పోటీ యిదొక్కటే త్వరగా ప్రవేశించి, గెల్వండి . . . . .

ఈక్రింది వివరములను జాగ్రత్తగా చదువుడు.

పోటీ నెం. 25.] [పోస్టుచేయు ఆఖరుతేది ది 25-8-41.

అన్ని సరియైన 13 ప్రైజులకు పంచబడును.

ఈక్రింది ప్రైజులన్నియు ఆయా గెల్పుదారులకు గ్యారంటీ చేయబడినవి.

యెప్పుడు నష్టి అవి వసూలు నుబట్టి మారవు.

బొంబాయిలో ఒక సుప్రసిద్ధబ్యాంకులో డిపాజిట్టుచేయబడిన మా సీల్డుసొల్యూషనుతో, సరిగానుండు అన్ని సరియైన సొల్యూషనుపంపు ప్రతివారికి అన్ని సరియైనబహుమతులు ఒక్కొక్కరికి రు. 2000/- యివ్వబడును.



పోస్టుచేయవలసిన బడును. తర్వాత వచ్చిన ఫలితములు చెరసరో ఒక కైన గెలుపుదారులిస్తు పడేరుసుము: —

ఏ రెండు వరుసలైన సరిగానున్న ప్రతివారికి రూ 1100/- లు బహుమతులు.
ఏ ఒక్క వరుసయైన సరిగానున్న ప్రతివారికి రూ 20/- లు బహుమతులు.
మొదటి రెండు అడ్డపువరుసలో అంకెలు సరిగానున్న ప్రతివారికి రూ 5/- లు బహుమతులు.
మొదటి అంకె సరిగానున్న ప్రతివారికి రూ 1/- బహుమతులు.
ఈ చదరములో 10 మొదలు 25 వరకు గల అంకెలనువాడి వేసిన అంకె మళ్లీ వేయకుండ, ప్రతి కాలము వరుసయున్ను, రెండు యెరురుమూలలు కూడిన మొత్తం 70 వచ్చునట్లు కూర్చవలెను.

ఆఖరు పోస్టింగు తేదీ 25-8-1941

ఆఖరు తేదీనగాని లేక ముందుగాగాని పోస్టుచేసిన ఎంట్రీలు 1941 సంll ఆగస్టు 29-వ తేదీవరకు తీసుకొనదేయెంట్రీలు విచారింపబడవు. ఫలితములు 1941 సంll సెప్టెంబరు 9-వ తేదీన కాంపిటీటరులకు పంపబడును. వారందినములలోపుగా మాకు తెలియపర్చవలెను. పోటీ అంతించి చిరునామా వ్రాసి కవరుపంపువారికి కవరి పంపబడును.

1 జవాబుకు 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

ప్రైజులు: పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైననుపంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపు యం.ఓ. రసీదును చాకముతో పంపవలెను. ఈపోటీలో మాకు చేరిన అంతా సరియైన జవాబు పంపువారి సంఖ్యనుబట్టి సంచిపెట్టు మొత్తము రూ 26000/-లు ఎక్కువగాని, తక్కువగాని కావచ్చును. మా సీల్డు సొల్యూషనులోని ప్రతి అరకు, సంఖ్యకు అదేనూరిరి సరిగానున్న సొల్యూషనుమాత్రమే సరియైనదిగా పరిగణింపబడును. మీరు పంపిన యెంట్రీల వరుస నెంబరు వేసి అందులోపంపిన యెంట్రీలమొత్తము సంఖ్యను తెలుపుడు. Write your name, address and entry figures clearly in English only. ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీఅడ్రెసు కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయము లన్నిటిలో మేనేజరు నిర్ణయమే కడపటిది. అదే న్యాయకీతాబద్ధమైనది. ఇది ప్రవేశమునకు ముఖ్యమయిన మరకు.

Sealed Solution to Contest No. 23. మీ జవాబులను, రుసుమును పంపు విలాసం.

1st Row	18	12	21	11
2nd Row	9	23	14	16
3rd Row	15	17	8	22
4th Row	20	10	19	13

The Manager,
THE NATIONAL DISTRIBUTING Co.
199, (A.P.M) Hornby Road,
FORT, BOMBAY.

బొంబాయి కలెక్టరుగారినుండి యీ కాంపిటీషనుకు లైసెన్సు పొందబడినది.

న్యూస్ ఏజంటు కావలెను

గుంటూరుజిల్లాలోని పిడుగురాళ్ల మరియు పరిసర గ్రామములలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంతిబాగ్యతపై విక్రయించుటకు న్యూస్ ఏజంటు కావలెను. రూ. 100/-ధరావతు చెల్లించగల్గి పత్రికావ్యాపారంలో అనుభవజ్ఞులను వారే దరఖాస్తులను పంపగోరెదము.

మే నే జ రు,
ఆంధ్రపత్రిక.

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ శ్రావణ బ॥ అష్టమి
1941 నం॥ ఆగస్టు 15 శుక్రవారం
సూ॥ అ సా 6-5 కృ తె 4-24 వర్జ్య
ప 3-5 మొ 4-51 కు.
బ॥ నవమి ఆగస్టు 16 శనివారం
శే॥ న రా 8.8 రోహిణిఖర్తి వర్జ్య
రా 10-5 మొ॥11-51 కు.

ఆంధ్రపత్రిక
1941 నం॥ ఆగస్టు 14-వ తేది
గురువారము

టర్కీకి అభయము

ఆంగ్ల - రష్యా ప్రభుత్వములు రెండును కలసి, టర్కీ-ప్రభుత్వమునకి సమయమున అభయసందేశము నందజేయుటలో గొప్ప రాజ్యతంత్ర వైదుష్యమును గన్పరచినవి. గత నాల్గైదుమాసములలో జర్మనురాజ్య తంత్రజ్ఞులు తమ కుట్రలవలన, రష్యాకును టర్కీకిని చాలపొరపుల గల్గింప గలిగిరి. సోవియటురష్యా, పైకి స్నేహమును ప్రకటించుచున్నను, టర్కీ-నుండి డార్డెనల్సు, బాస్పరసు ప్రాంతములను లాగుకొనుటకు లోలోపల కుట్రలుపన్నుచున్నదను అనుమానములను టర్కీ- అధికారులకు, జర్మనులు గల్గించిరి. బ్రిటిషుప్రభుత్వము గూడ ఆ ప్రయత్నమున రష్యాకు తోడ్పడుచున్నదని ఆరోపించుటకు గూడ, వారు సాహసింపకపోలేదు. టర్కీ-ప్రభుత్వము రెండునెలలక్రింద ఆకస్మికముగ జర్మనీతో నిరాక్రమణ మైత్రియొడంబడికను గావించుకొనుటకు రష్యా బ్రిటనులపై ఆ యనుమానము కొంతవరకు కారణము. నాజీ నాయకు లంతటితో నూరకొనలేదు. రష్యాపై దాడి ప్రారంభమైన తరువాత, ఇప్పటికిని టర్కీని తమవైపునకు చేర్చుకొనుటకుగాను తమ శక్తినంతయు నుపయోగించి ప్రయత్నించుచున్నారు. అటు రష్యా సహాయము గాని, ఇటు బ్రిటిషు సహాయము గాని లేనిచో, టర్కీ- నాజీ షరతులకు లొంగక తప్పెడిది గాదు. టర్కీపై తమ కెట్టి ఆక్రమణలో ద్దేశము లేదనియు, బలోపాయం చేదేశము నుండి గాని టర్కీకి ప్రమాదము సంభవించు నెడల తాము సహాయము వచ్చెదమనియు బ్రిటిషు రష్యాప్రభుత్వములీ వాగ్దానమునందు వెల్లడించినవి. దీనివలన, బ్రిటను రష్యాలపై టర్కీ- అనుమానములు తొలగుటయె గాక, నాజీలను ధైర్యముగ నెదిర్చి తమ స్వాతంత్ర్యమునుగూడ సంరక్షించుకొనవచ్చును.

సోవియటు రష్యా మొదటి నుండియు టర్కీయెడల నీ విధముగ వ్యవహరించి యున్నయెడల, వ్యవహారము లిట్టి స్థితికి వచ్చియుండెడి గావు. మధ్యధరాసముద్ర ప్రాంతమున సంగ్రామము సంభవించినయెడల ఆంగ్ల-పరాసు ప్రభుత్వములు వైపున దాను గూడ యుద్ధమున దిగుటకు, నెనుకటి కీ- యొప్పందము చేసుకొనెను. కాని రష్యా వైఖరి యను మానముగ గనుపించుటచే ఆ యొడంబడికను టర్కీ- చల్లింపజాలక పోయెను. ఇటీవల గ్రీసువై జర్మనునాహినులు దాడి ప్రారంభించినపు డైనను ఆక్సిసు మహాక్రమణల నిరోధించుటకు టర్కీ- ముందునకు వచ్చునని తలంచిరి. అపుడు గూడ, సోవియటు రష్యా, తాను తటస్థముగ నుండి, తొందరకలిగింపనని చెలిపెనే గాని టర్కీకి సహాయమొనర్చుటకెట్టి ఆతురతను గనుపరుపలేదు. తుదకు నాజీతంత్రము, టర్కీకి రష్యావై నింకను అనుమానములు గల్పించి రెండు దేశములకును విరోధమును అధికమొనర్చెను. జర్మనులు తమవైగూడ దాడివెడలినచ్చువరకును, రష్యావైఖరి మారలేదు. రెండు వత్సరముల క్రిందట నే. సోవియటు ప్రభుత్వ మిట్టి వాగ్దానమొనర్చియున్నయెడల, సంగ్రామ వ్యవహారము లీ విధముగ పరిణమించియుండెడివా !

టర్కీ అధికారులు, ఆంగ్ల-సోవియటు ప్రభుత్వముల సద్భావమునేగాక, వారు వాగ్దానమొనర్చిన సహాయమునుగూడ అంగీకరించినటుల వార్తలు దెలుపుచున్నవి. నాజీ నాయకుల కిది కన్నెర్రగ నుండకమానదు. ఈ "సహాయము" నాజీ దాడుల నిరోధించుటకే యను విషయమును వేరుగ చెప్పనక్కరలేదు. దీనివలన జర్మనులు, టర్కీని బెదరించి లొంగదీసుకొని, మధ్యప్రాచ్యమును ప్రవేశింపదలచుచున్న యెడల నవి హతాశ లగును. కాని ఇంతమాత్రమున టర్కీ- మిత్రమండలిని చేరునని తలంపరాదు. స్వదేశరక్షణకు తప్పనిసరియైననే దప్ప సంగ్రామము నెటులైన తప్పించుకొనుటకే టర్కీనాయకు లింతవరకును ప్రయత్నించుచున్నారు. ఇకమీద నా విధానము మారు ననుటకవకాశము గనుపింపదు. కాని జర్మనీతో గావించుకొనిన నిరాక్రమణయొడంబడిక యెక్కువ కాలము నిలుచునను నమ్మకము టర్కీనాయకులలో గూడ నెక్కువ మందికి లేదు. నాజీలే క్షణముననైన ఆనిరాక్రమణ యొడంబడికను చించివేసి టర్కీపై బడవచ్చును. బల్గేరియాయం దింకను జర్మనులు తమ సైన్యములకేంద్రీకరించియుంచుట, అట్టి అనుమానముల కాస్పదముగనే యున్నది. బ్రిటిషు-రష్యా ప్రభుత్వము లిపుడొసగిన అభయ వాగ్దానములు, నాజీల నిరోధించుటకు, టర్కీనాయకులకు తగిన సాహసధైర్యముల నొసగును.

భారత సింహళరాయబారము

భారత సింహళదేశ వలసరాయబారములు మరల సెప్టెంబరుమాసములో భారతప్రభుత్వపక్షమున ప్రారంభము కానున్నవి. సర్ జె ఎస్. బాజపాయిగారి ఆధిపత్యముననే ఒక రాయబారము సింహళమునకు వెడలును. సింహళప్రభుత్వ ప్రతినిధులీ దేశమునకు వచ్చి ఢిల్లీలో సంభాషణలు జరిపి యెట్టినిర్ణయమునకును రాజాలకపోయిన సంగతి అందరకును తెలిసినదే. ఈ పరిస్థితిలో సింహళదేశమునకు కిపుడు పోనున్న రాయబారము యే విధముగ భారతీయవలస సమస్యను తేల్చగల్గునో యూహింపజాలము. భారతప్రభుత్వము బర్మాతో చేసుకొనిన వలస ఒడంబడిక జూచినపిదప సింహళము విషయమున నేమి జరుగునో యని యీ దేశస్థులందరును ముఖ్యముగ వ్యాపారస్థులు పరగందుచున్నారు. ప్రస్తుతము యీ రాయబారములను విరమించవలసినదిగ మద్రాసులో బర్మాఒడంబడిక నిరసనసభయందు గోరబడెను. బెంగాలు దేశీయవర్తకసంఘమువారును ఆ విధముగ వైస్రాయిగారికి తంతి సంపిరి. బర్మాఒడంబడికతో భారతీయుల కేమాత్రమును క్షేమకరముగాని షరతులు కుదుర్చుకొన్నపుడు సింహళప్రభుత్వముగూడ ఇంకను హీనమగు షరతులనే విధించవచ్చును. భారతప్రభుత్వము ఏదో విధముగ సింహళ ప్రభుత్వముతో నొడంబడిక జేసుకొనకుండ వర్తక సంఘములు చేయుచున్న హెచ్చరికను గమనింపదగును.

కిందటివారము సింహళం స్టేటు కౌన్సిలులో ఆ దేశమునకు రానున్న భారతీయ రాయబారమునకు గాను 10 వేల రూపాయలు ఖర్చుజేయుట కొక సప్లిమెంటరీ ఎస్టిమేటు చర్చకు రాగా మాట్లాడిన సభ్యుల మనోభావముల గమనించినయెడల యీ రాయబారము మరల యెందుకు వచ్చుచున్నదా యని వారు బాధపడుచున్నటుల గాన్పించును. ఈ రాయబారమును సింహళప్రభుత్వ మాహ్వానించెనా, యీ చర్చలను జరుపుటకు ముందు ప్రాతిపదిక గనేమైన సూత్రములను నిర్ణయించుకొనిరా యని యొకసభ్యు డడిగెను. సర్ బారన్ జయతిలకగారు ప్రభుత్వపక్షమునసమాధానము జెప్పుచు యీ రాయబారములు గూడ ఢిల్లీ సంభాషణలవలెనే యిష్టాగోష్ఠిగ నుండు ననియు, యీ రాయబారఫలితముగ నేమైన ఒడంబడిక కుదురునెడల, అది స్టేటుకౌన్సిలులో చర్చించుట కవకాశ మీయబడు ననియు జెప్పిరి. స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి బండారునాయకుగారు ఢిల్లీసంభాషణల మాట మెటులున్నను ప్రస్తుత రాయబారము వచ్చుచున్న పరిస్థితులలో సింహళమునకే నష్టము గల్గు ననుసూచనను గావించిరి. ఇండియా ప్రభుత్వము పంపిన మెమొరాండము జూడగా ఢిల్లీ సంభాషణల సమయము నందుకంటె యీ సారి యిచ్చిపుచ్చుకొను అనుకూలపద్ధతిలో నున్నటుల నొక సభ్యుడు దెల్పెను. ఈ చర్చను జూడగా సింహళమునందును యీ రాయబారము భారతదేశమునుండి యిపుడు రావలె నని యెక్కువ యుత్సాహమున్నటుల గాన్పించదు. అంతియగాక యే ఒడంబడిక కుదిరినను సింహళదేశమునకు లాభకరముగ నుండవలె ననియే వారి యుద్దేశముగ గాన్పించును.

ఈ పరిస్థితులలో నీ దేశము నందును సింహళమునందును రాయబారఫలితము లేవిధముగ నుండునో యని సందియము లున్నపుడు విరమించుట మంచిది. అంతియ గాక వలససమస్యను ప్రత్యేకముగ విచారింపకుండ వర్తకరాయబారములతో గూడ జతజేసి విచారింపదగును. ఒకవేళ రాయబారము వెడలు నెడల అందు కేవలము ప్రభుత్వసభ్యులే గాక అనధికార ప్రతినిధులు ముఖ్యముగ వర్తకవాణిజ్యములందు ప్రధానముగ నుండువారును ఉండుట ముఖ్యము. సింహళప్రభుత్వమునకు భారతప్రభుత్వము పంపిన మెమొరాండము అంశము లెట్టివో మూడు ప్రకటించినను యుక్తముగ నుండును. భారతప్రభుత్వమువారు యీ అంశములను విచారించి వాణిజ్యలోకము యొక్క వాంఛితములను గురించి ఆలోచించెదరని నమ్మెదము.

చర్చిలు - రూజ్వెల్టు సమావేశము

ఆక్సిసు రాజ్యములపై సమష్టిచర్య గైకొనుటకు నిర్ణయము

బ్రిటిషు రేడియోప్రకటన

ఈవిషయమును గురించియై యుండును

చర్చిలు, రూజ్వెల్టుగార్లు సమావేశమైనట్లు ప్రకటన వెలువడకపోయినను వారు సమావేశమైరనియు ముఖ్యమగు నిర్ణయములకు వచ్చిరనియు తలచుటకు గట్టి ఆధారములు గలవు. న్యూయార్కు టైమ్సు పత్రికయొక్క వాషింగ్టనువిలేఖరి యిట్లు వ్రాసెను:—"చర్చిలు, రూజ్వెల్టుగార్లు కనడాలోనో ఐసులాండులోనో కలసికొని రహస్యముగా మాట్లాడిరి. యూరోపులోను మధ్యప్రాచ్యములోను దూరప్రాచ్యములోను ఆక్సిసురాజ్యములపై సమష్టిగా చర్యతీసికొనుటకు నిశ్చయమయ్యెను. ఇతర దేశములనుండి సరకులు పోనీయకపోవుట మొదలగు తీవ్రమగు చర్యలను గైకొనవచ్చును.

అమెరికాలోగూడ నేడు వ్రకటన

న్యూయార్కు, ఆగస్టు 14—బ్రిటిషు రేడియో నేడు చేయు ప్రకటన ఈ విషయమునుగురించియే యై యుండును. అమెరికా సంయుక్త రాష్ట్రములలోగూడ ఈ విషయమై నేడు ప్రకటన వెలువడు నని అచ్చటి పత్రికలు పెద్ద శీర్షకలతో ప్రకటించినవి.

చర్చిలు రూజ్వెల్టుగార్లు సమావేశమైరనుటకు ఈ క్రింది ఆధారము లుగలవని న్యూయార్కు టైమ్సుపత్రిక వ్రాసినది:-

"బ్రిటిషు రేడియోద్వారాఆట్లీగారునేడు ప్రకటన చేసెదరని ప్రకటింపబడెను.

అమెరికా సంయుక్త రాష్ట్రములు విదేశాంగమంత్రియగుకార్డెల్ హల్ గారినిరూజ్వెల్టుగారి సొంత కార్యదర్శియగు స్టీవెన్ ఎర్లి నేడుదయం కలసికొని మాట్లాడిరి. రూజ్వెల్టుగారు చర్చిలుగారు కలసి చేసిన నిర్ణయమును కార్డెల్ హల్ గారికి తెలియజెప్పుటకే ఎర్లీగారు ఉదయం వారివద్దకు పోయియుందురు.

రూజ్వెల్టుగారి దగ్గరనుండి క్రొత్త ఉత్తరువులు వచ్చునని విదేశాంగ కార్యాలయములో సందడిగా నున్నది.

చర్చిలుగారు రూజ్వెల్టుగారిలో మాట్లాడిరని విషయగ్రహణ పారీణులగు ప్రముఖులు నేడు ధైర్యముగా జెప్పుచున్నారు.

రూజ్వెల్టుగారి—నావయగు ఫోటోమాక్ కనడాలోని ఒక రేవులో కనబడినది. రూజ్వెల్టుగారుగూడ ఆనావమీద కనబడిరి.

రూజ్వెల్టుగారి సంచార కార్యక్రమమును గురించి ప్రజలకు బహిరంగపరచక పోవుటకిదే ప్రథమము. కాబట్టి ఇందుకు ముఖ్యమగు కారణముండును. చర్చిలు-రూజ్వెల్టు సమావేశ రహస్యమును దాచుటయే కారణమై యుండునను.

అమెరికా సంయుక్తరాష్ట్ర సహాయ విదేశాంగ కార్యదర్శియగు సమ్నర్ వెల్సుగారును అడ్మిరల్ స్టార్కు, ఒనరలు మార్షలుగారు, వీరిజాడగూడ తెలియుటలేదు. వీరు గూడ చర్చిలు రూజ్వెల్టుగార్ల సమావేశములో పాల్గొనియుందురు.

అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వము నేటిరాత్రి 8 గంటలకు ప్రకటనచేయునని ప్రటింపబడినది.

భారతసింహళ సంప్రదింపులు

సింహళ శాసనసభలో చర్చ

కొలంబో, ఆగస్టు 14:—భారతదేశమునకును, సింహళమునకును గల వ్యవహార సమస్యల పరిష్కరించుటకు రాబోవుమాసమున ఇచటకు రానున్న భారత రాయబారవర్గము ఖర్చులకొరకు 10 వేలను మంజూరు చేయవలసినదని ప్రభుత్వ సభ్యుడు స్టేటుకౌన్సిలులో ఒక ప్రతిపాదనను దెచ్చెను.

ఆ ప్రతిపాదన అంగీకరింపబడుటకు పూర్వము సభలో స్వల్పముగ చర్చ జరిగెను. రాయబారవర్గమును సింహళప్రభుత్వమువారే ఆహ్వానించిరా, వారపచ్చులోపుగ ఏయే సిద్ధాంతముల ననుసరించి ఈ సమస్యల పరిష్కరించుకొనవలెనో ముందుగనిర్ణయించుకొనిరాయని ఒకసభ్యుడు ప్రశ్నించెను.

ప్రభుత్వముతరపున సర్. బారన్ జయతిలకగారు సమాధానమొసగుచు ఇంతవరకును జరిగిన సంప్రదింపులు కేవలము ఇష్టాగోష్ఠి వంటివేగాని ఎట్టినిర్ణయములను గావించుకొనలేదనియు సంప్రదింపులు ముగిసిన పిదప సమాధానము గురుతుచో ఆ యంశములు సభవారి యెదుట నుంచబడుననియు, వారి యామోదముపొందిన తరువాతగాని అమలుజరుపబడవని యు నుడివిరి.

స్థానిక స్వపరిపాలనశాఖ మంత్రియగు భండార్నాయకుగారు మాటలాడుచు, ఢిల్లీలో జరిగిన సంప్రదింపుల సారాంశములను సభవారి యెదుటనుంచిన పొసుండుననిరి. ప్రస్తుత పరిస్థితులలో నీ సంప్రదింపుల సాగించినయెడల, సింహళమునకు నష్టకరము గ షరతుల నంగీకరింపవలసి వచ్చునను భయమును వెల్లడించిరి.

జయతిలకగారు సమాధానమొసగుచు, భండార్నాయకుగారి అనుమానముల నిరసించిరి. సభవారికంత నమ్మకము లేనియెడల, భారత ప్రతినిధులతో రాయబారముల సాగించదగు ప్రతినిధులను తామే యెన్నుకొనవచ్చునని.

బజాజు కుమారునకు శిక్ష

వర్ధా, ఆగస్టు 14:—రామకృష్ణబజాజుగారు, నేటు జమన్లాలు బజాజుగారి కుమారునికి 6 నెలలు కఠిన శిక్ష విధించబడెను.

టర్కీకి రష్యా - ఇంగ్లాండుల అభయహస్తము

జర్కీకి జర్మనీ కలిగించిన దుర్భములు తొలగింపబడెను

జర్మను యుద్ధతంత్రమునకిది పెద్ద ప్రతిబంధకము

లండను, ఆగస్టు 13:—నేడు బుధవారం లండనులో యీ క్రింది విషయములు ప్రకటింపబడెను:—

ఆగస్టు 10 తేదీని బ్రిటిషు రాయబారియును, రష్యను రాయబారియును, టర్కీలోని విదేశాంగమంత్రి కార్యాలయమునకు జెల్లి యీ క్రిందికీర్తిగా టర్కీకి అభయహస్తములను సమర్పించిరి.

టర్కీయొక్క రాజ్యభాగములను తీసికోవలెనను కోరిక ఇంగ్లాండుకులేదు. డార్డినెల్సు జలసంధి విషయములో బ్రిటిషువారు మాంట్రూ ఒడంబడికకు బద్ధులై యున్నారు. బ్రిటిషువారు గాని, రష్యనులు గాని ఎట్టిసాక్ష్య అధికారములను వాంఛించుటలేదు. టర్కీయొక్క దేశస్వాతంత్ర్యమును కాపాడుటకే ఇంగ్లాండున్ను రష్యయున్ను పూనుకొనియున్నవి. యుద్ధంలో ప్రసక్తిలేకుండా ఉండవలెనని టర్కీ కోరుచున్నది. టర్కీయొక్క కోరికను రష్యా ఇంగ్లాండులు ఆమోదించుచున్నవి కనుక ఏ యూరోపియను రాజ్యమైన టర్కీపై దండెత్తిన యెడల పూర్తిగ సహాయముచేయుటకు రష్యాయున్ను ఇంగ్లండును సర్వసంసిద్ధముగా నున్నవి.

టర్కీకి చిక్కు పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ సందర్భమును అవకాశంగా తీసికొని టర్కీపై రష్యా దండెత్తునని కొన్ని వదంతులు వ్యాపింపజేయబడెను.

జర్మనీతో రష్యా కొన్ని ఒడంబడికలను ఏర్పరచుకొని వ్యవహరించుచుండిన కాలమందుకూడా ఆనగా 1941 మార్చినెలవరకు కూడా టర్కీకి రష్యాప్రభుత్వం హెచ్చరిక చేయుచునేయున్నది. కాని, రష్యాప్రభుత్వముయొక్క సంకల్పోద్దేశమును స్పష్టముగా వెల్లడించుటకై టర్కీప్రభుత్వానికి రష్యాప్రభుత్వం యీఅభయహస్తము నొసంగినది. టర్కీ తన రాజ్యరక్షణార్థమై యుద్ధము చేయవలసిన యెడల టర్కీకి రష్యాసగల మైత్రిపత్రమును పురస్కరించుకొని టర్కీకి రష్యాకు సహాయం చేయగలదు.

ఇటువంటి అభయహస్తమును టర్కీకి రష్యా మొదటి పర్యాయంగా వ్రాసియిచ్చుచున్నది. ఈ అభయహస్తమువల్ల టర్కీ-రష్యా-ఇంగ్లాండు ఒక్కటముగా చేరినవగుచున్నవి.

ఈఅభయహస్తము టర్కీకి చాలా సంతోషమును కలిగించెను.

టర్కీకి ఇంగ్లాండున్ను రష్యాయున్ను యీ విధంగా అభయహస్తములనొసంగుటవల్ల జర్మనీ సంకల్పించుకొన్న యుద్ధ కార్యక్రమమునకు ప్రతిబంధక మేర్పడగలదు. కారణమేమనగా టర్కీని తన పక్షమునకు త్రిప్పుకోవలెనని జర్మనీ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

డార్డినెల్సు జలసంధిని టర్కీవద్దనుండి రష్యా తీసికోదలంచియున్నదనే వదంతిని జర్మనీవ్యాపింపజేసి టర్కీకి రష్యాయెడలను ఇంగ్లాండుయెడలను ద్వేషమును పురిగొల్పినది. హిట్లరుయొక్క దౌర్జన్యమును ఎదిరించే రాజ్యాలన్నింటికి రష్యాప్రభుత్వం అభయహస్తమొసంగుచున్నది.

బ్రిటిషు రాయబారియగు సర్ హ్యూనాచ్‌బుక్ హూజెస్సుగారు బ్రిటిషు అభయహస్తమును టర్కీ విదేశాంగమంత్రియగు సర్ జోస్లూగారికి యిచ్చిరి. సర్ జోస్లూగారికిన్ని ఇతర టర్కీమంత్రులు 4 గురికిన్ని బుధవారంరాత్రి బ్రిటిషు రాయబారి విందొసంగెను.

టర్కీలోని జర్మనురాయబారి వెడలిపోవుట

టర్కీలోని జర్మనురాయబారి యగు వాన్‌పాపెనుగారు జర్మనీనగరానికి ప్రయాణమయి వెళ్లిరి.

అమెరికాలో 30 సమ్మెలు జరుగుచున్నవి

యుద్ధశాఖవారి ఆందోళన

వాషింగ్టను, ఆగస్టు 13:—వైన్యానికి కావలసిన వస్తువులకు కాంట్రాక్టులు తీసుకొన్న ఫాక్టరీలలోగతవారం సమ్మెలు ఎక్కువయినందున యుద్ధశాఖవారు చాలా ఆందోళన చెలుపుచూ, మంగళవారం సుమారు 27,400 మంది చేరియుండిన 31 సమ్మెలు జరుగుచుండెనని చెప్పిరి. వారం కిందట 14 చేలమంది మాత్రమే సమ్మె చేసియుండిరి.

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

శ్రీ సుబాసుచంద్రబోసు యెక్కడున్నాడో యేమైనాడో యెవరికీ తెలియదు. ఆయనమాటే అనుకుంటున్నవారు లేరు. అయినప్పటికి సస్పెండుచేయబడిన బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసుసంఘంవారు హేమ ప్రభవముందారుసతి అధ్యక్షతన నొకసభ జేసి అందులో సుబాసుబోసు కాంగ్రెసు సంస్థలలో నెక్కడా యే కార్యనిర్వాహస్థానానికి యెన్నుకోబడకుండా నిర్బంధమినేని చేసిధించినందుకు ఖండిస్తూ మాట్లాడారు. ఇప్పుడెందుకొచ్చిందో యీమాట? కాంగ్రెసునాయకత్వం బాగాలేదని కార్యక్రమం స్తంభించిపోయిందని, మార్పు రావాలని, కాంగ్రెసు అవసరమహాసభ జరపాలని దేశం ఒప్పుకోటానికా సుబాసుబోసుపై చర్యవల్ల పెద్దకారణంగా చూపిస్తారు? ఆయ నెక్కడున్నాడో యిప్పటికైనా బైటపడితే బాగుండును. కాంగ్రెసు నిషేధంతొలగిస్తే బైటికొస్తాడేమో!

* * *

పెట్రోలుకొల్లప్రకారం యిస్తారనేటప్పటికి హడావిడి చాలా యెక్కువగా ఉంది. బొంబాయిలో పెట్రోలుపంపులదగ్గర మోటారిస్టులు అంతా సంపులుగూడి యేదో కొంత నిలవజేసుకుందామని ప్రయత్నంచేసారట. టోకుస్టాక్లు అప్పుడే తగ్గించటంతో వారికేమీ దొరకకపోయింది. కొంతమంది పెట్రోలు పోయించుకొనిపోవచ్చుగదా అని కురవలాతోవస్తే మధ్యలో బండిఆగినిక్కుపడవలసివచ్చిందట. ఇట్లాంటి చిక్కులు యిక ముందు యెన్నిపడవలసిఉంటుందో?

* * *

మదరాసు ప్రభుత్వమువారు స్టాక్లిమెంటరీ పెట్రోలు రేషన్సు గురించి ఒక ప్రకటన చేస్తూ ఆగస్టు తరువాత కొంతమందికి మాత్రం అవసరాలకు యెక్కువ పెట్రోలు యిచ్చేటట్లు సూచించారు. పనులుండే చోట్లకు దూరంగా ఉండే వ్యాపారస్థులకు ఉద్యోగస్థులకు, యుద్ధ కార్యాలు చేసే సంస్థలకు, డాక్టర్లకు వాళ్లపనులకు భంగం కలక్కుండా కొంతవరకు సప్లైయి చేసేట్లున్నది. వీరు గూడా సాధ్యమైనంతవరకు పనులు కలపుకొని పెట్రోలు ఖర్చు తగ్గించుకోవలసి ఉంటుంది. సప్లిమెంటరీ రేషన్లు పొందటానికవకాశం చేసారేగాని అవి యెంతవరకు గిటతమ్యోనెప్పటం కష్టమే. దరఖాస్తులో యేమాత్రం లోపమున్నా దొరకక్కపోవచ్చు. వ్యాపారస్థులు యింట్లోబయలుదేరితే ఒకవేళ వచ్చి కూచుటారా? ఎన్నిస్థలాలకో పోవలసి ఉంటుంది. ఇటికి వ్యాపారస్థులానికి దూరం యెంతో గట్టిగాచెపితే మాత్రం యేమిలాభం? ప్రభుత్వంవారు యేదో విధంగా సర్దుకోవాలంటారు. సర్దుకోవచ్చు. లేకపోతే యితర వాహనాలు చూసుకోవచ్చు. ఎట్లాగైనా కష్టపడవలసిన మాట మాత్రం నిజం.

* * *

రూజ్వెల్టు అధ్యక్షుడు యెక్కడున్నాడో, చర్చిలు ప్రధాని యెక్కడున్నాడో నాలుగు రోజులనుంచి తెలియడం లేదు. ఇన్వాళే యిద్దరున్ను కనడాలోనో, ఐస్లాండులోనో కలుసుకొని రెండుదేశాలు ఆక్సిసు పతనానికి గట్టిగా పనిచేయాలని నిశ్చయించుకొన్నట్లు తెలుస్తున్నది.

* * *

రూజ్వెల్టుగారు ప్రధానపట్టణమందలి పట్టి నప్పటినుంచే సంకల్పాప్రాయలలో సమ్మెపస్థితులు తీవ్రమైనట్లున్నది. ఆయన ఉంటే ప్రభుత్వ విధానం యేదో స్పష్టంగా వివరించి కార్మికులు కోరినట్లుగా యజమానులచేత యెక్కువ మజూరీ యిప్పించేవారనే ప్రతీతి. చర్చిలుగారితో నుంతనాలు ముగిసిం తరువాతి యింటి విషయం ఆలోచిస్తారేమో!

* * *

గతవారంలో సమ్మెలు యెక్కువకావటంతో మంగళవారంనాటికి 30 సమ్మెలు జరిగినట్లు, 23,400 మంది పనిమానినట్లు తెలుస్తుంది. ఇందువల్ల యుద్ధానికి కావలసిన సామగ్రి యెంతో తయారుకాకుండా ఆగిపోతుంది. జూనులోకన్న జులైలో విమానోత్పత్తి యెక్కువగుతుందనుకుంటే తగ్గిపోయింది. నౌకా నిర్మాణానికి గూడా భంగంకలిగేటట్లు కనిపిస్తుంది. యుద్ధసమయంలో యెక్కువ ఉత్పత్తి కావలసిన సమయంలో బ్రిటనుకు రష్యాకుగూడా సహాయం చేస్తామన్నప్పుడు యీసమ్మెతో పనలన్నీ మొండిపడకుండా సం॥ రాష్ట్ర ప్రభుత్వమే నౌకానిర్మాణములను, విమానాల ఫ్యాక్టరీలను స్వాధీనంచేసుకొని పనినడుపుసేమో చూడవలసి ఉంటుంది.

* * *

రోజుకురోజు ఆహారపదార్థాలకు, జీవితావసరాలకు ధరలు పెరిగిపోతూ దినగండంగా ఉండే యీరోజుల్లో యింకా మనప్రభుత్వం వారు కార్మికులకు కరువుబత్తాలనియ్యటానికి మీనమేషాలు లెక్కపెడుతున్నారంటే చిత్రంగాఉంది. వారుపెట్టుకొన్న ప్రమాణం 112 పాయింటు దాటి 114 అయింది. అదివరలో 112 తియ్యకుండా మూడుమాసాలంటే బత్తా లిస్తామన్నారు. ఆ ప్రమాణాన్ని తగ్గించగూడా చూచి యిస్తామనుకుంటున్నారేగాని అదేమీ చేసారుగాదు. ప్రభుత్వంవారు ఆలస్యం చేయకుండా నిర్ణయంచేయవలసిన సమయంనాత్రం వచ్చిందని చెప్పవలసిఉంటుంది.

టర్కీకి రష్యా - ఇంగ్లాండుల అభయహస్తము

జర్కీకి జర్మనీ కలిగించిన దుర్భములు తొలగింపబడెను

జర్మను యుద్ధతంత్రమునకిది పెద్ద ప్రతిబంధకము

లండను, ఆగస్టు 13:—నేడు బుధవారం లండనులో యీ క్రింది విషయములు ప్రకటింపబడెను:—

ఆగస్టు 10 తేదీని బ్రిటిషు రాయబారియును, రష్యను రాయబారియును, టర్కీలోని విదేశాంగమంత్రి కార్యాలయమునకు జెల్లి యీ క్రిందికీర్తిగా టర్కీకి అభయహస్తములను సమర్పించిరి.

టర్కీయొక్క రాజ్యభాగములను తీసికోవలెనను కోరిక ఇంగ్లాండుకులేదు. డార్డినెల్సు జలసంధి విషయములో బ్రిటిషువారు మాంట్రూ ఒడంబడికకు బద్ధులై యున్నారు. బ్రిటిషువారు గాని, రష్యనులు గాని ఎట్టిసాక్ష్య అధికారములను వాంఛించుటలేదు. టర్కీయొక్క దేశస్వాతంత్ర్యమును కాపాడుటకే ఇంగ్లాండున్ను రష్యాయున్ను పూనుకొనియున్నవి. యుద్ధంలో ప్రసక్తిలేకుండా ఉండవలెనని టర్కీ కోరుచున్నది. టర్కీయొక్క కోరికను రష్యా ఇంగ్లాండులు ఆమోదించుచున్నవి కనుక ఏ యూరోపియను రాజ్యమైన టర్కీపై దండెత్తిన యెడల పూర్తిగ సహాయముచేయుటకు రష్యాయున్ను ఇంగ్లండును సర్వసంసిద్ధముగా నున్నవి.

టర్కీకి చిక్కు పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ సందర్భమును అవకాశంగా తీసికొని టర్కీపై రష్యా దండెత్తునని కొన్ని వదంతులు వ్యాపింపజేయబడెను.

జర్మనీతో రష్యా కొన్ని ఒడంబడికలను ఏర్పరచుకొని వ్యవహరించుచుండిన కాలమందుకూడా ఆనగా 1941 మార్చినెలవరకు కూడా టర్కీకి రష్యాప్రభుత్వం హెచ్చరిక చేయుచునేయున్నది. కాని, రష్యాప్రభుత్వముయొక్క సంకల్పోద్దేశమును స్పష్టముగా వెల్లడించుటకై టర్కీప్రభుత్వానికి రష్యాప్రభుత్వం యీఅభయహస్తము నొసంగినది. టర్కీ తన రాజ్యరక్షణార్థమై యుద్ధము చేయవలసిన యెడల టర్కీకి రష్యాసగల మైత్రిపత్రమును పురస్కరించుకొని టర్కీకి రష్యాకు సహాయం చేయగలదు.

ఇటువంటి అభయహస్తమును టర్కీకి రష్యా మొదటి పర్యాయంగా వ్రాసియిచ్చుచున్నది. ఈ అభయహస్తమువల్ల టర్కీ-రష్యా-ఇంగ్లాండు ఒక్కటముగా చేరినవగుచున్నవి.

ఈఅభయహస్తము టర్కీకి చాలా సంతోషమును కలిగించెను.

టర్కీకి ఇంగ్లాండున్ను రష్యాయున్ను యీ విధంగా అభయహస్తములనొసంగుటవల్ల జర్మనీ సంకల్పించుకొన్న యుద్ధ కార్యక్రమమునకు ప్రతిబంధక మేర్పడగలదు. కారణమేమనగా టర్కీని తన పక్షమునకు త్రిప్పుకోవలెనని జర్మనీ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి.

డార్డినెల్సు జలసంధిని టర్కీవద్దనుండి రష్యా తీసికోదలంచియున్నదనే వదంతిని జర్మనీవ్యాపింపజేసి టర్కీకి రష్యాయెడలను ఇంగ్లాండుయెడలను ద్వేషమును పురిగొల్పినది. హిట్లరుయొక్క దౌర్జన్యమును ఎదిరించే రాజ్యాలన్నింటికి రష్యాప్రభుత్వం అభయహస్తమొసంగుచున్నది.

బ్రిటిషు రాయబారియగు సర్ హ్యూనాచ్‌బుక్ హూజెస్సుగారు బ్రిటిషు అభయహస్తమును టర్కీ విదేశాంగమంత్రియగు సర్ జోస్లూగారికి యిచ్చిరి. సర్ జోస్లూగారికిన్ని ఇతర టర్కీమంత్రులు 4 గురికిన్ని బుధవారంరాత్రి బ్రిటిషు రాయబారి విందొసంగెను.

టర్కీలోని జర్మనురాయబారి వెడలిపోవుట

టర్కీలోని జర్మనురాయబారి యగు వాన్‌పాపెనుగారు జర్మనీనగరానికి ప్రయాణమయి వెళ్లిరి.

ఒక జర్మనుడివిజను నాశనం చేయబడెను

బల్గేరియా సైనికసహాయం హిట్లరు కోరుట

రష్యనుసేనలు స్మాలెంస్కు నగరాన్ని కొన్నిదినముల క్రిందటనే ఖాళీచేసెనని రష్యను ప్రకటన

జర్మనుసైనికులు గల వెక్కునావలు బాల్టిక్కు సముద్రంలో ముంచబడెను

టర్కీవల్ల జర్మను యుద్ధకార్యక్రమమునకు ప్రతిబంధకములు

68 వ జర్మను డివిజను మూడుదినములలో రష్యనులచే హతమొనర్పబడెను. రణరంగమున గాయపడినవారును, హతులైనవారును 7,500 మంది కలరు.

యూక్రేను దక్షిణప్రాంతములోని రష్యనుసేనలు నల్లసముద్రతీరపు రేవులకు మరలి పోవుచున్నవని జర్మనులు ప్రకటించుచున్నారు.

స్మాలెంస్కు నగరమును కొన్ని దినములక్రిందటనే రష్యనుసేనలు ఖాళీచేసియుండెనని రష్యనులు ప్రకటించిరి. కోమెవద్దను, స్టరయారస్సావద్దను, స్మాలెంస్కు వద్దను, బెలయాసెర్కోవువద్దను ఆగస్టు 13 వ తేదిని పోరాటముజరిగెనని రష్యనులు ప్రకటించిరి.

మాస్కో, ఆగస్టు 13:—

రష్యను ప్రకటన:—

ఆగస్టు 11 తేదీని జర్మనువిమానములు లెనిన్‌గ్రాడుమీదకు మూడుజట్లుగావచ్చెను. కాని, అవి తరిమివేయబడెను. 3 జర్మను విమానాలు పడగొట్టబడెను.

68 వ జర్మనుడివిజను పూర్తిగా నాశనం చేయబడెను

68 వ జర్మనుడివిజనుసేన పూర్తిగా నాశనము చేయబడెను. 3 దినములు యీ సైన్యసంహారంజరిగెను. వందలకొలది జర్మనులు రణరంగమున హతులైరి. గాయపడిన మరణించిన జర్మనులు 7500 మంది కలరు. 15 టాంకులును ఇతర ఆయుధసామగ్రియును వారికి నష్టమైనవి.

రష్యనులు నల్లసముద్రపు రేవులకు చేరుచున్నారు

బర్లిను, ఆగ 13:—

జర్మను ప్రకటన:—

యూక్రేను దక్షిణ భాగములో జర్మను మోటారు దళములును, కాల్బలములును, రష్యను సేనలను వెంటాడి తరుముచున్నవి. రష్యనుసేనలు నల్లసముద్రతీరపు రేవులకు పోవుచున్నవి. రష్యను సేనలలో వెనుక సైపుదళములలో చాలామంది నష్టమగుచున్నారు.

మాస్కోమీద విమానదాడి

మాస్కో నగరమునకు పడమరగా నున్న ముఖ్యమగు రైల్వే జంక్షనులపై జర్మను విమానాలు బాంబులు వేసెను.

రుమేనియను వంతెన విధ్వంసము

లండను, ఆగస్టు 13:—

డాన్యూబునదిమీద రుమేనియాలోని చెర్నోవాడేవద్ద వంతెనపై రష్యను విమానాలు బాంబులునేసి నాశనము చేసెను. ఈ వంతెన 1700 మీటర్లు నిడివికలదు. కాన్‌స్టాంజా రేవు నుండి 100 మైళ్లదూరంలో ఉన్నది. నల్లసముద్రతీరపు రేవులకు రుమేనియాలోని ముఖ్యమైన ఫ్యాక్టరీలుగల పట్టణములనుండి పోవు రైలుమార్గములు యీ వంతెనమీదుగా పోవుచున్నవి. రుమేనియాలోని కిరసనాయిలు గనులనుండి వచ్చే కిరసనాయిలు సప్లయి గొట్టములుకూడా ఈ వంతెనమీదుగా పోవుచున్నవి.

స్మాలెంస్కునగరం కొన్ని దినాలక్రిందటనే ఖాళీచేయబడెను

రష్యను ప్రకటన:—

రష్యను సేనలు స్మాలెంస్కు నగరమును కొన్ని దినాలక్రిందటనే ఖాళీచేసెను.

స్టరయా రస్సావద్ద పోరాటం

రష్యను ప్రకటన:—

ఆగస్టు 13 తేది రష్యనుసేనలు కోమెవద్దను స్టరయా రస్సావద్దను, స్మాలెంస్కు వద్దను దక్షిణమున బెలయాసెర్కోవు వద్దను పోరాటం జరిగెను.

జర్మను కిరసనాయిలునావ ముంచబడెను

జర్మనులయొక్క 15 వేలటన్నుల కిరసనాయిలురవాణానావ బాల్టిక్కు సముద్రంలో రష్యను జలాంతర్గామిచే ముంచబడెను.

బర్లినులో పెద్దమంటలు

క్రప్పు కర్మాలయమువై బాంబులు

జర్మనీలో అనేకచోట్లపై బ్రిటిషు విమానదాడి

లండను, ఆగస్టు 13:—

మంగళవారంరాత్రి జర్మనీపై బ్రిటిషువిమానదాడుల గురించి బ్రిటిషు విమాన మంత్రిత్వశాఖవారిట్లు ప్రకటించిరి:—

నిన్నరాత్రి వాతావరణస్థితి బాగాలేకున్నా బ్రిటిషు బాంబర్లు జర్మనీలోవిస్తార భాగముపై దాడి జరిపినవి. బర్లిను లోకొన్నిచోట్ల మాగ్డిబరు హానోవరు జిల్లాలలోని పరిశ్రమలు, ఎస్సెనులో క్రప్పు ఆయుధకర్మాలయములు ముఖ్యలక్ష్యములుగానుండినవి. బర్లినులో బయలుదేరిన పెద్దమంటలు మన విమానములు తిరిగి వెళ్లునప్పటికి బాగా విజృంభించుచున్నవి. ఇతరచోట్ల దాడులలో మూడు చాలా నష్టం కలిగింపబడినది. స్టెట్టిన్, కీల్, బ్రెమెన్, ఆస్నబ్రుక్, డ్యూస్బర్గ్, కలోను మొదలగు ఇతరచోట్లపైన గూడ బాంబులు వేయబడినవి. హాలెండులోని విమానాశ్రయములు, లాహోవేలోని డాకులపైన కూడ దెబ్బ తీయబడెను. ఈ అన్ని చర్యలకు వెళ్లిన వాటిలో 13 బాంబర్లు తిరిగి రాలేదు. బ్రిటిషు పోరాట విమానములు ఆక్రమిత రాజ్యంలోని శత్రువిమానాశ్రయములపై దాడి జరిపినవి. నార్వేకోస్తా ప్రాంతమున రాత్రి గస్తీ మీద నుండిన కోస్తా విమానములు రేవులోని నావలు, ఒక విమానాశ్రయముపై దెబ్బ తీసినవి.

మంగళవారం సాయంత్రము బ్రెస్టోం బాంబర్లు పోరాట విమాన రక్షణ క్రింద వెళ్లి, నాంత్రెయిలోని నౌకాశాలలపై దాడి జరిపినవి. ఒక బాంబు ఒక నావకు గురి తగిలినది. రక్షణ విమానములు ఒక శత్రుపోరాటవిమానమును కూల్చినవి.

బర్లినుపైదాడి పూర్వము జరిగినవాటివలె తీవ్రంగా లేకపోయినా, గొప్పబరువుగల బాంబులు వేయబడినవి. జర్మను పోరాట విమానములు ఇటుఅటూ తిరిగి అల్లాడినవి. దాడిలో బ్రిటిషుబాంబర్లు ఆకాశదుర్గవిమానములు పాల్గొన్నవి.

నౌకాస్థానముల రక్షణ బలము

వాషింగ్టను, ఆగస్టు 13:—

నౌకా స్థానములలో విధ్వంసక చర్యలు, గూఢచారులు, లేకుండా కాపాడుటకు ప్రత్యేక రక్షణ బలమును ఏర్పాటు చేయవలెనని అధికారము నిచ్చు బిల్లును అధ్యక్షు రూజవెల్టు ఆమోదించుచూ, సంతకం చేసెను.

గత కొలదిదినములలో రష్యనువిమానాలు 4 జర్మను మోటారు పడవలను పెక్కు రవాణా నావలను బాల్టిక్కు సముద్రంలో ముంచెను. ముంచబడిన రవాణా నావలలో జర్మను సైనికదళములు కలవు. ఈ నావలో ఫిరంగులు విమానాలు, టాంకులు ఆయుధ సామగ్రులు కూడా కలవు.

జర్మను విమానసష్టం

ఆగస్టు 12 తేదీని 43 జర్మను విమానాలు ధ్వంసం చేయబడెను. రష్యను విమానాలు 35 మాత్రమే నష్టమైనవి.

బల్గేరియను సేనలుకూడా తమతోకలసి యుద్ధం చేయవలెనని జర్మనుకోరిక

లండను, ఆగస్టు 13:—

రష్యను సేనలను ఎదిరించి పోరాడుటకు జర్మను సేనలకు తోడ్పాటుకు బల్గేరియా నుండి రెండు డివిజనుల సేనలను పంపవలసినదిగా బల్గేరియా ప్రభుత్వాన్ని జర్మనీ కోరినది. ఈ బల్గేరియను సైనికులు వాలంటీరులుగా తమంతతాము ఇష్టపడి జర్మనీపక్షమున పోరాడుటకై వచ్చినవాలంటీరులుగా ప్రచ్ఛన్నంగా పంపవలెననికోరినది. అని మాస్కో రేడియోలో ప్రకటింపబడెను.

రష్యాలోని పోలిషుఖైదీలు విడుదల చేయబడిరి

రష్యాలో ఖైదీలుగానున్న పోలెండు దేశస్థులందరునువిడుదలచేయబడవలెనని నేడు మంగళవారము రష్యను ప్రభుత్వమొక ఉత్తరవును ప్రకటించెను. యుద్ధఖైదీలుగా ఉన్నవారైనను ఏ యితర ఖైదీలైనను గూడ విడుదలచేయబడవలెనని ఉత్తరవు చేయబడెను.

రష్యా-జర్మనీ యుద్ధ మిప్పట్లో సమాప్తి కాజాలదు

స్టాక్‌హోం, ఆగస్టు 13:—

రష్యను సేనలు 1 మాసము క్రిందటనే ఖేదింపబడెనని జర్మనులు ప్రకటించియుండిరి. కాని నెలదినములక్రిందట యుద్ధమెక్కడ జరుగుచుండెనో ఇప్పుడుకూడ అక్కడనే జరుగుచున్నది. ఇప్పట్లో యీరష్యన్ పోరాటం సమాప్తియగునట్లుగా లేదు లెనిన్‌గ్రాడుకు మాస్కోకుపోవు రస్తాలు ఇంకను జర్మనులచే ఆక్రమింపబడక నిరాటంకంగానే ఉన్నవి.

జర్మను యుద్ధకార్యక్రమము

లండను, ఆగస్టు 13:—

డెయిలీ టెలిగ్రాఫుపత్రిక యిట్లువ్రాయుచున్నది:—

జర్మనులు ఎట్లాగైనా నల్లసముద్రంలోని రష్యనురేవులను ఆక్రమించవలెనని సర్వశక్తులను ధారపోయుచున్నారు. ఒడెస్సారేవును రష్యనులు కాపాడుకొన లేకపోవచ్చును. అది జర్మనుల వశముకావచ్చును. నికోలాయేవ్ ఒక చిన్నపట్టణము. అది రష్యను యుద్ధనౌకాదళాశ్రయము. అందువల్ల అవి జర్మనువశమైతే రష్యనులకు ఉపద్రవకరమేయగును. అటుపిమ్మట క్రిమియాదీవిమీదకు జర్మనులు దండెత్తవచ్చును అటుపిమ్మట కాకసస పర్వతములవద్దనున్న బాకూలోని కిరసనాయిలు గనులను ఆక్రమించుటకు జర్మనులు ముందుకు పోవచ్చును.

విమానములో ఫిరంగి యుంచు బురుజు

ప్రతివిమానములోను ప్రత్యేకముగ నిర్మింపబడిన బురుజులలో మరఫిరంగి లుండును. ఒక బురుజులో ఫిరంగిని కాల్చుటకు సైనికుడు సిద్ధముగ నుండుటను ఈదృశ్యము చూపుచున్నది.

క్రొటోనులో రసాయన శాల తగులబడుట

దక్షిణ ఇటలీపై బ్రిటిషు విమానదాడి

ఆఫ్రికాలో శత్రుస్థావరములపై దెబ్బతీయుట

టాబ్రూకుపరిస్థితి ప్రశాంతంగా నుండుట

కైరో, ఆగస్టు 13:—

బ్రిటిషు మధ్యప్రాచ్య సైన్యాధికారప్రకటన ఇవాళ ఇట్లు తెలిపెను:—

లిబియా:— శత్రుబాంబర్లు దాడులు జరిగినవి తప్ప, ఇతరవిధాల టాబ్రూకులో పరిస్థితి నిన్న ప్రశాంతంగా నుండెను.

సరిహద్దు ప్రాంతము:—శత్రుకవచిత యుద్ధశకటముల గస్తీదళములు మన మోటారు గస్తీలకు కనిపించినవి. కాని వాటిని డీకొనకయుండే అవి వెనుకకు తగ్గిపోయినవి.

బ్రిటిషువిమాన చర్యలు

బ్రిటిషు మధ్యప్రాచ్య విమానశాఖవారు ఇట్లు ప్రకటించిరి:—

సోమవారంరాత్రి పైరినేకాలో అనేకచోట్ల పైబ్రిటిషుబాంబర్లు దాడి జరిపినవి. గజలా విమానావతరణ భూమిలో, విమాన విశ్రాంతి భూమిలో బాంబులువేసినవి. కాని మేఘములవల్ల ఫలితం సరిగా గమనింపలేకపోయినది. బార్డియాలో సైనికభవనములు తగులబెట్టబడినవి. డెర్నాలో మోటుకుతూట్లు పడినవి. సోమవారంనాడు దక్షిణ ఇటలీలోని క్రోటోను వద్దనున్న రసాయనపరిశ్రమ స్థానముపై బ్రిటిషు బాంబర్లు జయప్రదంగా దాడి జరిపినవి. విమానములు, తిరిగి బయలుదేరునప్పటికి ఆ కార్మాగార మంతా ఒకటే మంటగా నుండెను. స్టోరేజి టాంకులకు చాలా నష్టము కలిగెను.

మరి కొన్ని బాంబర్లు కారియాటిలోని సైనికభవనములను కూల్చివేసినవి.

శత్రువిమానములు సోమవారంరాత్రి మాల్టాహార్బరుపైకి వచ్చి బాంబులు వేసినవి. స్వల్పనష్టం కలిగించినవి. మన పోరాట విమానములు అటుకాయింది, రెండుశత్రు విమానములనుకూల్చినవి.

ఆ రాత్రి ట్రిపోలీ హార్బరుపై మన బాంబర్లుదీర్ఘమైన దాడి జరిపినవి. హార్బరు భవనములు నాశనమైనవి. పవరుహౌసు దగ్గర పెద్దమంట లేచినది. కోస్తారస్తాలోని శత్రులారీలపై మన విమానములు మరఫిరంగులు చేల్చినవి.

ఈ చర్యలనుండి మన విమాన మొకటి తిరిగి రాలేదు.

డెర్నా, బార్జియా, బెంఘాజీ, టిబ్రూకీపై బ్రిటిషు విమానదాడులు జరిగినట్లు ఇటాలియను ప్రకటనలో ఒప్పుకొన్నారు.

సూయజుకాలువప్రాంతంలో సివిలియనులపై రాకెటుదాడులు

కైరో, ఆగస్టు 13:—

గతవారం సూయజు కాలువప్రాంతంలో నాజీలు రాత్రుపాయమైన విమానదాడులు జరిపిరి. సివిలియను ప్రజలపై కావాలని బాంబులు వేసిరి. అది అమితమైన ఆగ్రహం కలుగజేసినది. జర్మనులు క్రిందికి దూకి బాంబులు వేయుచూ, సివిలియనులపై విచక్షణలేకుండా మరఫిరంగులు ప్రయోగించిరి. సూయజులో యిద్దు గట్టికట్టడములుకావు. ఆక్కడ యూరోపియనులు నివసించేభాగములో ఎక్కువజననష్టం కలిగించిరి. బాంబులను త్రోసివేసికొనడానికి 7 వేలమంది శరణార్థులు పైలుదెల్లా వివిధ ప్రాంతాలకు యేగిరి.

కాని నానాటికి శత్రుఘ్నులు ఎక్కువగా ఎదిరించుచున్నవి. దాడివిమానములు తమ లక్ష్యంచేరుకొనుట మరింత కష్టమవుచున్నది.

నాజీరకం ప్రభుత్వం దక్షిణాఫ్రికాలో ఉండవలెనను

పిరోసూచన వీగిపోయినది

డా॥ మలాన్ ప్రతిఘటన

ప్రెటోరియా, ఆగస్టు 13:—

నాజీపద్ధతి ప్రకారం దక్షిణాఫ్రికా రిపబ్లిక్ స్థాపించాలని ఆ స్వాల్డు పిరోవాదన. అందుకుగాను అతడు "నూతనవ్యవస్థ" సంస్థను ఇటీవల స్థాపించాడు. కాని, అతని యత్నానికి ఇవాళ అతని పార్టీలోనే పరాజయం కలిగింది. రీయునైటెడు నేషనలిస్టు పార్టీవారి ట్రాన్సవాల్ రాష్ట్ర కాంగ్రెసు ఇవాళ సమావేశమయింది.

పార్టీ నాయకుడును తీవ్ర రిపబ్లికు వాదియునైన డా॥ మలాన్ నాజీలవలె ఒకటే పక్కం ఉండే పద్ధతి దక్షిణాఫ్రికాకు తగినది కాదు. ఏలనగా, ఆఫ్రికాండర్లు ఫ్రెంచి, డచ్చి ప్రొటెస్టెంటులు సంతతి వారు. "అధిక్షేపణ హక్కుకు పుట్టినవారు," మాకు రిపబ్లికు కావాలి. కాని, అది పాతబోయర్ రిపబ్లికుల వలె నుండవలెను, ఇతర పద్ధతుల అనుకరణగా నుండకూడదు, అని చెప్పెను.

డా॥ మలాన్ ఈవిధంగా ఖండించినా, పిరో ఏమాత్రం వెనుతగ్గలేదు. ఊరకుండి నిరాకరించెను. పార్టీనుండి రాజీనామా నివ్వవలెను. నాజీజనరించి తాను హిట్లరు, ముసోలిని, ఫ్రాంకోలతో సర్దించెనని చెప్పెను.

"నూతన వ్యవస్థ" ప్రచారము జరుపుటకు పార్టీసభ్యులకు స్వేచ్ఛ నివ్వవలసినదని పిరో తెచ్చిన సవరణను కాంగ్రెసు అంగీకరించలేదు. అది వీగిపోయింది.

ఆట్లీగారి వక్తృత్వ ప్రకటన

ఇవాళ సాయంత్రం జరుగును

లండను, ఆగస్టు 14:—

ఇవాళ (శుక్రవారం) లండను టైము 2 ఘంటలప్పుడు (ఇండియను టైము 6-40-7) ప్రభుత్వం తరఫున ఒక ముఖ్య ప్రకటన చేస్తూ లార్డు ఇస్లీనీసీలు ఆట్లీగారు సమారు అయిదు నిమిషములు లేడియోలో మాట్లాడెదరు. ఆ ఉపన్యాసప్రసారానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయబడినవి.

ఆర్జెంటైనాలో నాజీ ఉపద్రవము

సెనేటు చర్చ

బుయెనాస్‌ఐరసు, ఆగస్టు 12:—

ఆర్జెంటైనాలోనికి నాజీలు మాయగా చొరబడుటవల్ల కలుగ గల ఉపద్రవములను గురించి ఇవాళమధ్యాహ్నం సెనేటు చర్చించినది. కాంగ్రెసు విరుద్ధంగా నేరములు తలపెట్టినట్లు నొరకిన నాజీ కాగితాలను పరిశీలించవలసినదని నిర్ణయించారు.

ఆర్జెంటైనాలోని నాజీ పార్టికి ఒక జర్మను రాజనయవేత్త నాయకుడు. అతనిని నేరుగా కమిటీకి తెలుపుతానని సెనేటరు ఆరసిలిగా చెప్పి, ఆ నాజీపార్టీని ఖండించెను.

సోషలిస్టు సెనేటరు పలాసియోసు గూడ అతనిమాటలు ఆమోదించి, ఇతర దక్షిణ అమెరికా రాజ్యములవలెనే ఆర్జెంటైనా గూడ నర్య తీసుకొనవలెనని చెప్పెను.

ఇండో-చైనాలో జపానుసేనలు

1 లక్ష, 80 వేలు దింపబడుట

మట్సువోకాకు క్రొత్తఉద్యోగము (?)

దూరప్రాచ్యరక్షణమున ఆస్ట్రేలియా ప్రయత్నములు

ఇండోచైనాలో 1 లక్ష 80 వేల జపానుసైన్యము

లండను, ఆగస్టు 13:—

ఇండోచైనాలో 1 లక్ష 80 వేలమంది జపానుసైనికు లున్నారు. వీరిలో చాలామంది తాయిలాండు సరిహద్దువద్ద కాంబోడియా రాష్ట్ర పశ్చిమభాగములో నున్నారు.

ఇండోచైనానుండి జపాను విమానములు చైనాలోని కున్మింగుపై దాడులు సలిపెను.

జపాను వైఖరినిగురించి యూహలు

బ్రిటెను, అమెరికా సంయుక్తరాష్ట్రములు ఇటీవల గట్టిగా హెచ్చరిక చేయుటవల్ల జపానువడి తగ్గినట్లున్నది. కాని నిశ్చయముగా ఏమియు చెప్ప వలనుపడదు. అమెరికా సంయుక్త రాష్ట్రముల రాయబారి యగు గ్రూగారు జపాను విదేశాంగమంత్రియగు టాయొడాగారిని కలసికొనుటకు వేచియున్నారు.

జపాను పత్రికలు మాత్రము బ్రిటెను అమెరికా సంయుక్త రాష్ట్రములు తాయిలాండుపై కన్ను వేసియున్నవని విచ్చలవిడిగా ఆరోపణలు చేయుచున్నవి.

జపాను ప్రభుత్వము గూడ యుద్ధమున కక్కరకు వచ్చు సన్నాహము లొనరించుచున్నది.

ఇండోచైనాలో జపానురాయబారిగా మట్సువోకాగారు

లండను, ఆగస్టు 13:—

సెనకవిదేశాంగమంత్రిగా నుండిన మట్సువోకాగారిని ఇండో-చైనాలో అంబాసడరుగా నియమించినట్లు ఒకవార్త వచ్చినది.

టోకియో, ఆగస్టు 13:—

ఈవార్తను గురించి యడుగగా జపాను ప్రముఖులు తమకేమియు తెలియదని రిపబ్లికు కావాలి. కాని, అది పాతబోయర్ రిపబ్లికుల వలె నుండవలెను, ఇతర పద్ధతుల అనుకరణగా నుండకూడదు, అని చెప్పెను.

డా॥ మలాన్ ఈవిధంగా ఖండించినా, పిరో ఏమాత్రం వెనుతగ్గలేదు. ఊరకుండి నిరాకరించెను. పార్టీనుండి రాజీనామా నివ్వవలెను. నాజీజనరించి తాను హిట్లరు, ముసోలిని, ఫ్రాంకోలతో సర్దించెనని చెప్పెను.

"నూతన వ్యవస్థ" ప్రచారము జరుపుటకు పార్టీసభ్యులకు స్వేచ్ఛ నివ్వవలసినదని పిరో తెచ్చిన సవరణను కాంగ్రెసు అంగీకరించలేదు. అది వీగిపోయింది.

ఇండోచైనా ఎగుమతులు నిలిపివేసెను

లండను, ఆగస్టు 13:—

ఇండోచైనా అన్ని ఎగుమతులను నిలిపివేసెను. కారణము తెలియరు.

ఆస్ట్రేలియా యుద్ధమంత్రి సమావేశము

సిడ్నీ, ఆగస్టు 13:—

ఆస్ట్రేలియామంత్రులలో అచ్చగాయుద్ధవ్యవహారములను చూచుకొను మంత్రులు నేడు ప్రత్యేకముగా సమావేశమైమారు ప్రాచ్యపరిస్థితులను గురించి సైనిక సర్వాధికారులతో కలసిచర్చించిరి. సైనికులకొసగవలసిన జీతములగురించియు ఏమైనారో జాడ తెలియకుటవంటి సైనికులయొక్క కుటుంబములకొసగవలసిన భృతులను గురించియు చర్చించిరి. ఆరునెలలవరకు ఇట్టి భృతులు లేకుండుటకు నిశ్చయించబడెను.

బ్రిటిషు మంత్రివర్గములో ఆస్ట్రేలియాగా ప్రతినిధిగానుండుటకుగాను ప్రధానిమెన్‌జీసు గారు లండను వెళవలెనని సంపూర్ణమంత్రివర్గము నిన్న ఏకగ్రీవముగా చేసిన నిర్ణయమును అమలుపరచవలసిన పద్ధతిని గురించి రేపాలోచన జరిగెను. మెన్‌జీసు గారు లండనుకు పోవు సంగతి గురువారం ప్రారంభమగు యుద్ధసలహా కౌన్సిలు సమావేశములో చర్చకువచ్చును. ఈ విషయమై ఒకతీర్మానము ఆస్ట్రేలియాపార్లమెంటు సభలలో ప్రవేశపెట్టబడును. మెన్‌జీసుగారు ఆస్ట్రేలియాతరఫున లండనుపోవుటకు పార్లమెంటులోని కార్మిక పక్షమువారు గూడ అనుకూలురుగా నుందురనియే తలపడచ్చును.

వర్తకమంత్రి డబ్ల్యు. ఎ. హేగారు ఇట్లు చెప్పిరి:— "బ్రిటిషుమంత్రివర్గములో మన ప్రతినిధి యొకడు శాశ్వతముగా నుండుట చాలా అవసరము. బ్రిటనుతోను ఇతర బ్రిటిషుసామ్రాజ్యదేశములతోను కలిసిఆలోచించి స్వనహరించుట ఆస్ట్రేలియాభద్రతకు చాలా ముఖ్యము. కనుక మనప్రతినిధిబ్రిటిషుమంత్రివర్గములో నుండుట అవసరమగుచున్నది. మెన్‌జీసుగారు ఈ ఆవశ్యకతను పార్లమెంటులో సుస్పష్టము చేయగలరు. మెన్‌జీసుగారిని లండనుకు ఏకగ్రీవముగా పంపినచో గౌరవముగా నుండును. కార్మికపక్షమువారుగూడ ఇదుకు అనుకూల్యము తెలుపవలెను."

కార్మికపక్ష వైఖరి

ఈ విషయమై కార్మికపక్షమువారు తమ వైఖరిని ఇంకను తెలుపుట చేయలేదు. ప్రముఖ కార్మికనాయకులగు కర్టిన్ గారులనుకూలముగా గాని ప్రతికూలముగా గాని ఏమియు చెప్పలేదు. మరి యిద్దరు కార్మిక నాయకులగు ఎవాట్ బీస్లీగారు ప్రాతికూల్యమును వెల్లడించిరి. ప్రధానియైన యతను ఈక్షణ సమయమున ఆస్ట్రేలియాలోనే యుండుట ఉత్తమమని వీరివాదము. పార్లమెంటు సభలో పొత్తువేల్సుకు సంబంధించిన సభ్యులు గూడ ప్రాతికూల్యము కనబరచుచున్నారు.

ఆస్ట్రేలియా విమానముల తయారు

"1941 లో ఆస్ట్రేలియా 70 లక్షల పౌనులు మాత్రమే విమానముల తయారుకు గాను ఖర్చు పెట్టెను. 1942 లో 200 లక్షల పౌనులు ఇందుకుగాను ఖర్చు పెట్టును. ఈ విమానములలో శిక్షణ విమానములద్వారా బాంబువిమానములవరకు అన్నిరకముల విమానములు ఉండును" అని విమానమంత్రియగు లేకీగారు తెలియబరచిరి.

న్యూజీలాండు నిశ్చయము

లండను, ఆగస్టు 12:—

న్యూజీలాండుప్రధానియగు ఫ్రేజరుగారు రేడియోద్వారా యిట్లుపన్యసించిరి:—

"దూరప్రాచ్యపరిస్థితులు చాలావిషమము గానున్నవి. జపాను క్రొత్తవిజృంభణమునకు పూనుకొనకుండుట అందరికి శ్రేయస్కరము కాని యుద్ధము ఆస్ట్రేలియా న్యూజీలాండులకుగూడ వ్యాపించు చో న్యూజీలాండు సైన్యము వెనుకకు తగ్గకుండపోరగలదు. బ్రిటెనుకు మా దేశము బాసటయై నిలువబడగలదు."

జపానును జర్మనీ ప్రోత్సహించుట?

టోకియో, ఆగస్టు 13:—

తూర్పురష్యాలోనున్న రష్యను సైన్యము తుక్కుమూకయని జపానులోని ప్రముఖ రాజకీయ నాయకులగు ట్యూటాలోనా గాయిగారికి అచ్చటి జర్మను రాయబారియగు ఒటోగారు నచ్చజెప్పుచున్నారు. రష్యగా పతనము నిశ్చయమనియు, అమెరికా సంయుక్తరాష్ట్రములు ఆక్సిసు రాజ్యములపట్ల కపటముగా వర్తించుచున్నదనియు, ఇంగ్లెండును అమెరికా సంయుక్తరాష్ట్రము లాక్రమించుటకు సామ్రాజ్య సంపాదన కాంక్షయే కారణమనియు జర్మనీ తోపాటు జపానుగూడ నమ్ముచున్నది.

దూరప్రాచ్యములో విమానముల జాగ్రత్త

అమెరికా సంయుక్త రాష్ట్రములలో తయారై అచ్చటనుండి పంపబడుచున్న విమానము లమోఘముగా పనిచేయుచున్నవి. పైనా సముద్రమునుండి ఆఫ్రికావరకును, అలేషియను సముద్రమునుండి ఈస్టిండీసుకు దక్షిణమున నున్న స్థలములవరకును ఈ విమానములు పహారా తిరుగుచు జర్మను జలాంతర్గాములతోను, జర్మను బాంబరు విమానములతోను పోరుటకు సిద్ధముగా నుండుటవల్ల అనేక బ్రిటిషు నావలకు ప్రమాదము తప్పినది. ఈప్రదేశములలో శత్రుజలాంతర్గాములు విమానములు ఇప్పుడుతలచూపుటకుగూడ వెరచుచున్నవి. అమెరికా సంయుక్త రాష్ట్రములనుండి పంపబడిన యీ విమానములలో కొన్ని బ్రిటిషు నావలకు తోడుగా పోవుచున్నవి. శత్రుజలాంతర్గాము లెచ్చటనైన నున్నవేమోనని పరిశీలన జేయుచున్నవి. ఒకవిమానము హిందూమహాసముద్రములో 18 గంటలసేపు సంచారముచేసి యిప్పుడే తిరిగి వచ్చినది.

తాయిలాండులోని అమెరికను రాయబారి రాజీనామా

వాషింగ్టను, ఆగస్టు 13:—

తాయిలాండులో అమెరికా సంయుక్త రాష్ట్రముల రాయబారిగానున్న హాంకరు గ్రాంటుగారు రాజీనామా యిచ్చినట్లు వారి రాజీనామా అంగీకరింపబడినట్లు అమెరికా సంయుక్త రాష్ట్ర విదేశాంగమంత్రియగు కార్డెల్‌హల్ గారు ప్రకటించిరి. దూరప్రాచ్య పరిస్థితులకు ఈ రాజీనామాకు ఎటువంటి సంబంధమును లేదనిరి.

విషీ ప్రభుత్వపు అవమానకర చర్య

అక్షిసురాజ్యములకు మరింత లొంగిపోయినది

డార్లను - వేగాన్ ఘర్షణ జరుగవచ్చును

అమెరికావారు ఫ్రెంచి సలస రాజ్యములను ఆక్రమింతురా?

విషీ, ఆగస్టు 13:—

ఆగస్టు 11 నచేయబడిన క్రొత్తశాసనము ప్రకారము ఏర్పాటయిన పరిసాలనా కమిషనర్లు డార్లను అధికారంక్రింద పనిజేయుదురు, అని అధికార ఫ్రెంచివార్తా సంఘము తెలుపుచున్నది.

అన్యాయములను అణచివేయుట, జాతీయవిప్లవ తత్వముతో న్యాయపరిపాలన జరుగునట్లు చూచుట వారి ముఖ్యపని. సివిలు ఉద్యోగులను తాత్కాలికముగ సస్పెండు చేయుటకు వారికి అధికారమున్నది. కోర్టుల ద్వారా కలిగిన సందర్భములలోతప్ప, సైనిక రాజ్యతంత్ర సమస్యలలో వారికి జోక్యం ఉండదు, అని తెలిసిరి.

లండను అధికారవ్యాఖ్య

లండను, ఆగస్టు 13:—

మార్షలు పెటెయిను ఇచ్చిన రేడియో ప్రసంగముపై లండనులో ఇవాళ ఈ క్రింది విధముగా అధికారవ్యాఖ్య చేయబడినది:-

ఫ్రాన్సు ఆంతరంగిక పరిస్థితులనుగురించి విషీ ప్రభుత్వమునకు అమిత ఆందోళనగా నున్న సంగతి మార్షలు పెటెయిను ప్రసంగముబయలు పెట్టుచున్నది. ఆప్రభుత్వం అనేకదినములు అవమానకరంగా ప్రవర్తించుచుశత్రువులొంగిపోయిన ఉన్నందువల్ల ఫ్రెంచి ప్రజలలో దానిప్రతిష్ఠ మాయమైనది. దానిపట్ల అభిమానము జుత్తిగా లేకుండపోతున్నది. ప్రజలు నానాటికి ఎక్కువఅశతో బ్రిటను, మిత్రమండలి పక్షంవైపు చూస్తూ మిత్రమండలి విజయమును గాఢంగా వాంఛిస్తున్నారు. అందువల్ల విషీప్రభుత్వము అతి విస్తారమైన నియంతృ అధికారాలను వహించి, ఆ అధికారాలను అడ్మిరలు డార్లను హస్తగత మొనర్చినది. అతడు అక్షిసుకు మరింత లొంగిపోయి, వారితో మరింత ఎక్కువగా కలిసి పనిచేయుటకు ఆలోచించుచున్న చర్యలను ఇప్పుడు అమలుపెట్టడానికి తగినంత ఎక్కువ బలము పొందినాడు. ఈ అధికారాలు పొందకపోతే, అతడు తన దేశీయులపైన తానుకొన్న పద్ధతిని విధించియుండెడివాడు. మార్షలు పెటెయిను ఉపన్యాసములో తెలుపబడిన ప్రభుత్వ స్వరూపము ఫ్రెంచి ప్రజలను అణగద్రొక్కి వారినోరు మూయించుటకు ఉద్దేశింపబడినది. వారు అసహ్యించుకొను విధానమును వారిపై విధించుట ఉద్దేశింపబడినది. అంతేగాక, జర్మనీ, ఇటలీలలో ఇప్పుడున్న ప్రభుత్వ స్వరూపములను అనుకరించుటకు ఉద్దేశింపబడినది. దానినిబట్టి మునుపటికంటె ఎక్కువగా అక్షిసుతో సన్నిహితంగా చేరవలెనని విషీప్రభుత్వ నిశ్చయమైనట్లు గట్టిగా తెలుస్తున్నది. దేశంలో ప్రజాభిమానం పొందక, ప్రజలపై బలవంతంగా రుద్దబడిన అలాంటి ప్రభుత్వపద్ధతిగత సౌఖ్యకరంగా ఉండబోదు.

డార్లన్-వేగాన్ ఘర్షణ జరగవచ్చును

న్యూయార్కు, ఆగస్టు 13:—

"అడ్మిరల్ డార్లను జాతీయరక్షణ మంత్రి పదవినిపూనిన 48 గంటలలోనే అతనికిని, వేగాన్ సేనానికి అధికారవిషయమున ఘర్షణ జరుగునని ఆసక్తిపచ్చును," అని యూరపునుండి వచ్చిన వార్తల వచ్చినట్లు న్యూయార్కు పైత్రికపత్రిక తెలుపుచున్నది.

ఫ్రాన్సులో ప్రచారము అణచివేయబడును

బర్లిను, ఆగస్టు 13:—

అధికార జర్మనువార్తాసంఘములయొక్క విషీ విలేఖరి ప్రచారకార్యాలను స్థాపనగురించి ఇట్లు తెలిపెను:—

"అన్నిరకముల ప్రయివేటు ప్రచారాన్ని అణచివేయడానికి ఇది పనికివస్తుందని తెలిసినవారనుకొంటున్నారు. భగమీదట దేశంలో అన్నివార్తాప్రచారసేవలు ప్రభుత్వాధీనమున జరుగును. ఇంతవరకు అనేకప్రయివేటు సంస్థలు కరపత్రముల ద్వారా ఇతర విధాన చేయుచున్న ప్రచారము లేకుండ చేయబడును". దీనినిబట్టి ఫ్రాన్సులో జరుగుచున్న ప్రచారమునుగురించి జర్మనులకు గల భయం తెలియగలదు.

స్వతంత్ర ఫ్రెంచిపత్రికవ్యాఖ్య

సలహా

లండను, ఆగస్టు 13:—

"యునైటెడు స్టేట్సుకు వెనుముఖము జూపి, అక్షిసుపట్ల తనదాస్యాన్ని విషీ మరింత ఎక్కువజేసుకొన్నది." అని లండనులో ప్రకటింపబడు స్వతంత్ర ఫ్రెంచిపత్రిక "ఫ్రాన్సు" సంపాదకీయ వ్యాసములో వ్రాసినది.

"ఈచర్యవల్ల స్పష్టంగా స్ఫురించే అర్థాన్ని లండను, వాషింగ్టను గ్రహించి, తగిన జాగ్రతలను తీసుకొనుట వారిపని. అడ్మిరల్ డార్లనుకు ఇన్నాళ్లు రెండువైపుల నుండి దెబ్బతగులుచుండెనని. ఒకవైపు, సామ్రాజ్యరక్షణకు అతడు తగినంత ఉత్సాహం చూపడం లేదనిన్నీ, ఆఫ్రికా రక్షణకు జర్మను సహాయము కోరడం లేదనిన్నీ, పారిసులో నాజీ జర్నలిస్టులు నిందించేవారు. మరొకవైపు, ఫ్రెంచి ప్రజాభిప్రాయము అడ్మిరలు డార్లనుకు మరింత యెక్కువ యెదురు తిరిగింది. సిరియా వ్యవహారము వల్ల, చక్కటి బలపరాజ్యమైన ఇండోచీనా పరిత్యాగము వల్ల ఆగ్రహావేశములైన ఫ్రెంచిప్రజలు సెన్సారు నిర్బంధము తున్నా జైళ్లలోవేసినా, లేదు ఆగ్రహాన్ని నిరసనాన్ని ఇనీవలి వారాలలో ప్రకటించినారు. అయినా సంకోచించే స్థితిలో అడ్మిరల్ డార్లను ఉండలేదు. అతనిని ఫ్రెంచివారు క్విస్లింగులరకంతో కట్టివేసినారు. అందువల్ల తాను తెంత ప్రతిఘటించినా, ఫ్రెంచిప్రజాభిప్రాయానికి-సంతోషం, తృప్తిఉండెడు. అలాచేస్తే, అతడు రాజీనామా యివ్వవలసియుండేది. కాని అడ్మిరల్ డార్లను అధికారప్రియుడు. అధికారంకొరకే అతడు ఇంతవరకు తనదేశాన్ని అమ్మివేసినాడు. ఈ కొత్త ఆటలో అతనిని వేగాన్ సేనాని ఎదించినాడో లేదో, అది ఏమంత ముఖ్యవిషయం కాదు. తాను ద్వేషించు అడ్మిరల్ డార్లను అధికారంక్రిందనుండుటకు కొన్నాళ్లక్రిందటనే ఒప్పుకొని, ఇప్పుడు వేగాన్ సేనాని కొత్త హాయాముకు, హిట్లరుపద్ధతులకు జోహారు చేస్తూ, అవి ఆదర్శములని ఫ్రెంచిప్రజలకు ఎత్తిచూపించుచున్నాడు" అని 'ఫ్రాన్సు' పత్రిక వ్రాసింది.

అమెరికా సెనేటర్ల అభిప్రాయము

వాషింగ్టన్, ఆగస్టు 13:—

యునైటెడు స్టేట్సు విదేశ వ్యవహారశాఖవారు విషీలో జరిగిన సంగతుల గురించి ఏమీ వ్యాఖ్య జేయలేదు. కాని, సెనేటర్లు, ప్రతినిధులు గిట్టిబధులు-చర్య తీసుకొనవలెనని అంటున్నారు. నాజీ ప్రవేశానికి మెట్లుగా వాటిని వినియోగించుకొనే సూచనలిన తక్షణమే పశ్చిమార్ధ గోళములోనూ మార్టినీక్ మొదలగు ఫ్రెంచి వలసరాజ్యములనుగూడ యునైటెడు స్టేట్సు, ఇతర అమెరికను రిపబ్లికులుకలిసి పూనుకొనవలసినదని వారు సిఫారసుచేస్తున్నారు. విషీతో రాజ్యాంగ సంబంధము తెంచుకొని, డీగాల్ సేనానిని నడ్తి చవలసినదనికూడ వారంటున్నారు.

విషీ రాయబారి హోటీ

ఇది ఇటుండ, యునైటెడు స్టేట్సు భద్రతపు క్రొత్తుస్థ కలుగగలదని భయపడవలసిన అవసరం ఏమీ లేదని పత్రికాప్రతినిధులతో మాటాడుచూ, విషీరాయబారి హెన్రీ హేయీ తెలిపినాడు.

"మార్షలు పెటెయిను ఉపన్యాసం లో మొదటిపంక్తిలండి ఆఖరుపంక్తివరకు ఉన్న మాటలలో ప్రెంచినౌకాదళమునుగాని వలస రాజ్యములనుగాని జర్మనీకి ఇచ్చివేస్తామని అర్థంచేసుకోగలది ఏమీ లేదు. నేను యునైటెడు స్టేట్సు వచ్చి పదకొండుమాసములు గడచినవి. మేము ఇంతవరకు అట్లుచేయలేదు. పరిస్థితి మారుతుందని సూచించు అక్షరాలేవీ మా అధికారి ఉపన్యాసంలో లేవు" అని అతడు చెప్పెను.

సెనేటర్ల సూచన

పశ్చిమార్ధగోళానికి ఏమైనా ఉపద్రవం గలిగేటట్లయితే, ఫ్రెంచి వలసరాజ్యాలను త్వరగా ఆక్రమించివేస్తారని కానల్లీ, బారి పెప్పరు అను సెనేటర్లు తెలిపిరి. విదేశాంగ విధానమునందు యూజ్వల్టు, హల్లుగార్లను పలుమారు ఎదిరించునట్టి సెనేటర్లు సైతం, క్లార్కు, జిల్లెటు గార్లు కూడ అలాంటి చర్యలు అవసరం కావచ్చునని అన్నారు. ప్రపంచంలో ఈ భాగమునందు జర్మనులు ముందుకు వెళ్లుకొని రాకపండ జేయుటకు గాను మన్రోసిద్ధాంతంప్రకారము వర్తించవలెనని సెనేటరు సైతం చెప్పెను.

ఇటీవలివరకు సెనేటు విదేశసంబంధ సంఘాధ్యక్షుడుగ నుండిన సెనేటరు వాల్టరు జార్జి పత్రికాప్రతినిధులతో ఇట్లన్నాడు:

"ఫ్రాన్సుకు పశ్చిమార్ధగోళములో నున్న రాజ్యభాగములపై ఆధిక్యతారమునందు జర్మనీకి మంచు రాకపోయినాసీ మార్టినీక్ లాంటి ఆదుపుపట్లకు యునైటెడుస్టేట్సు స్వాధీనపరుచుకొనవలసి వచ్చును."

బ్రిటిషు దేశీయనౌకాదళ తనిఖీ

రాజుగారు సమూదుదినములు జరుపుట

అన్నిరకాల నౌకలలో నావికులతో మాట్లాడిరి

లండను, ఆగస్టు 13:—

బ్రిటిషు దేశీయ నౌకాదళములో నున్న రాయుటు ప్రత్యేక విలేఖరి ఇట్లు తెలుపుచున్నాడు.

ఉత్తర సముద్రములలో దేశీయ యుద్ధనౌకా దళముతో రాజుగారు ఇటీవల మాదు సేనములు గడిపిరి. పతాకనౌక "ఐదవ జార్జి రాజు"లో నిద్రపోవుచూ, విమాన వాహక నౌకలను, క్రూయిజర్లను, డిస్ట్రాయర్లను అయిన చూచి వచ్చెను. "ఐదవ జార్జిరాజు" నౌకలో అడ్మిరల్ గదిలో రాజుగారు ఈదళ సర్వసేనాని అయిన అడ్మిరల్ సర్ జాన్ టోవీగారికి కే. సి. బి. బిరుదమును బహూకరించిరి. లాకీడు హాస్పిటల్ బాంబరులో పోరాట విమానరక్షణక్రింది రాజుగారు ఒక నౌకాస్థానమునకు వెళ్లుట మరొక గొప్పసంగతి. అనేక నావలనుచూచి అందులోని నావికులతో సలాసాగా మాట్లాడిరి. ఇతర దేశములవారితో ఎక్కువశ్రద్ధగా మాట్లాడిరి. ఒకనితో ఫ్రెంచిభాషలో మాట్లాడిరి. ఒకపతాక నావలో ఆయుధ గదులలోనికివెళ్లి తనిఖీ చేసిరి. క్రిందిడెక్కులలో వెళ్లునప్పుడు నెల్సన్ కాలము నాటి నలభై నేలాంతరము లంబు దీసుకొని పోయిరి. రాజుగారు నావికులకు విందుచేసిరి. ఫిల్మ్ ప్రదర్శనముచూచిరి. అఖరుదినమున పూర్వం అమెరికాకు చెందిన ఒక డిస్ట్రాయరును లక్షమైళ్లు యుద్ధకాలప్రయాణంచేసిన మరొకడిస్ట్రాయరును చూచిరి.

అమెరికా-బ్రిటిషు సామ్రాజ్య దేశములు

తగవుల పరిష్కారమునకు క్రొత్త పద్ధతి

వాషింగ్టను, ఆగస్టు 13:—

అమెరికా సంయుక్తరాష్ట్రములకు కెనడా ఆస్ట్రేలియా న్యూజీలాండులతో ఏర్పడు తగవులను పరిష్కరించుటకొరకు క్రొత్తపద్ధతిని ఏర్పాటుచేయుట ఒప్పందపడికలు పరిపరచుకొనబడినది. 1914 లో అమెరికా సంయుక్తరాష్ట్రములు బ్రిటిషు సామ్రాజ్యముతో ఒక ఒప్పందపడికే చేసికొనెను. ఆఒప్పందపడిక ప్రకారం బ్రిటిషు సామ్రాజ్య దేశములకు అమెరికా సంయుక్తరాష్ట్రములకు తగవులు యేర్పడినచో బ్రిటను ప్రతినిధులు, అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రతినిధులు గల సమష్టిసంఘము పరిష్కారము చేయవలెను. బ్రిటిషు సామ్రాజ్యములోని దేశములను ఆస్ట్రేలియా న్యూజీలాండు కనడాలో ఏదేశముతో అమెరికా సంయుక్తరాష్ట్రములకు తగవేర్పడునో ఆదేశమునుయొక్కయు అమెరికా సంయుక్తరాష్ట్రములు మొక్కయు ప్రతినిధులుగల సంఘము తగవును పరిష్కరించునని క్రొత్త ఒప్పందపడికలు తెలుపుచున్నవి.

పోర్చుగీసు వలసరాజ్యములు

స్వతంత్రప్రభుత్వ నిర్మాణవార్త నిజంకాదని

రాయబారి మాడ్రిడ్‌లో తెలుపుట

మాడ్రిడ్, ఆగస్టు 13:—

పోర్చుగీసురాయబారి ఇవాళ విదేశవ్యవహార మంత్రివర్గ కార్యాలయమునకు వచ్చెను. జుంబాంబిక్ ప్రభుత్వమునకు వెళ్లిన తేదీనుండి ఫ్రీడ్రిచ్‌వాల్ స్మట్సుదగ్గరకు వెళ్లి, ఎప్పుడు అతడుకోరితే అప్పుడు ఆవలసరాజ్యంలో స్వతంత్రప్రభుత్వం ఏర్పరచడానికి సిద్ధమని తెలిపినట్లు స్పెయిను పత్రికలలో ప్రకటింపబడినవార్తలో ఏమాత్రం నిజంలేదని రాయబారి తెలిపెను. అలాంటివార్త నీచమైనది, అసందర్భమైనది. పోర్చుగలుకు వలసరాజ్యాలకు ఇప్పటి సన్నిహిత సంబంధము మరుపెప్పుడూ ఉండలేదు. అని అతడు చెప్పెను.

ఆతర్వాత ఇవాళసాయంత్రం అన్నిపత్రికలు అలనిమాటలను ప్రాముఖ్యంగా ప్రకటించినవి.

అసలువార్త లిస్బనునుండి అధికారస్థానిక వార్తాసంఘానికి వచ్చింది. "అధికారస్థానములనుండి" ప్రెటోరియానుండి వార్త వచ్చినదని అందులో చెప్పబడెను.

అదినిజంకానది ఇప్పుడు పోర్చుగీసు రాయబారి పైవిధంగా తెలియజేసెను.

జపాను చైనాయుద్ధం

చీనాకు అమెరికా సహాయం

బ్రిటిషుపత్రికల హెచ్చరిక

చైనాకుయుద్ధానంతరము గూడ సహాయము

చుంకింగు ఆగస్టు 13:—

"యుద్ధము జరుగు పర్యంతము మాత్రమేకాక యుద్ధానంతరముగూడ అమెరికా సంయుక్తరాష్ట్రములు చీనాకు సహాయము చేయవలదు, కాని చీనాదేశపు ఆంతరంగిక పరిపాలనలో మాత్రము ఎట్టి జోక్యమును కలిగించికొనదు" అని చీనా జాతీయ ప్రభుత్వాధిపతియగు చియాంగుకేషేక్ గారి సలహాదారులను పాటిమోరుగారు చెప్పిరి.

జపాను నౌకాదళాధికారి హెచ్చరిక

టోకియో, ఆగస్టు 13:—

బ్రిటెను అమెరికా సంయుక్తరాష్ట్రములు మొదలగు ప్రజాస్వామిక దేశములు జపాను ఇటువంటి కదలికలు దిగ్బంధనము చేయుచో జపాను ఊరకొనదు. చైనాతో కలసి ఈ దేశములు ఇట్లు చేయుటకు ప్రయత్నించుచున్నవి. చైనాయును ఈ దేశములును చేయు దుర్నయములను ఒక్కమారే అణచివేయవలెను. ఇతర ఖండములలో యుద్ధము ఇతర ఖండములలోని దేశముల వ్యవహారము అనేకు, చైనా - జపాను యుద్ధము పేరు అని పరిగణించి తదనుగుణముగా జపానువర్తించుటకు వీలులేదు. జపాను, చైనాతోబాటు బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములు పెదురొక్కుటకు గూడ సిద్ధముగా నేయుండవలెను.

బ్రిటిషు పత్రిక హెచ్చరిక

పాంఘే, ఆగస్టు 13:—

చైనా-జపాను యుద్ధప్రారంభమై 4 సంవత్సరములు పూర్తియైనవి గనుక తత్సంబంధము ఉత్సవమును జపానువారు ప్రభవముగా జరిపిరి. పాంఘేలో అల్లరులు జరుగలేదు. ఒకగోటమాత్రము ఒకబాంబు ప్రేలెనుగాని నష్టము కలుగలేదు.

బ్రిటిషు పత్రికయగు నార్తుచైనా డెయిలీన్యూస్ ఈ ఉత్సవమును గురించి వ్రాయుచు జపానును ఇట్లు హెచ్చరించినది.

"బ్రిటనుతోను అమెరికా సంయుక్తరాష్ట్రములతోను యుద్ధముగూడ చైనాతో తానుజరుపుచున్న యుద్ధమువలెనే యుండునని తలచి జపాను మోసపోరాదు. చైనాకు తగినన్ని ఆయుధములు లేవు. బ్రిటెను అమెరికా సంయుక్తరాష్ట్రములకు జపానుకన్న యెక్కువ ఆయుధబలమున్నది."

డఫ్‌కూపరు, హాల్‌గార్లు సమావేశ

వాషింగ్టను, ఆగస్టు 13:

మార్గప్రాచ్యమునకు పోవుచున్న బ్రిటిషు మంత్రి యగు డఫ్‌కూపరుగారు అమెరికా సంయుక్తరాష్ట్రముల విదేశాంగ మంత్రియగు కార్డెల్‌హాల్‌గారితో ముచ్చటించిరి.

అమెరికా-బ్రిటెను సహకారము, డఫ్‌కూపరుగారి వివరణము

డఫ్‌కూపరుగారు సమావేశానంతరము పత్రికా విలేఖరులతో ఇట్లు చెప్పిరి:—

"ప్రపంచములో అన్ని భాగములలోను అమెరికా సంయుక్తరాష్ట్రములతో కలసి వ్యవహరించుట బ్రిటిషువారి నిశ్చయము. అమెరికా సంయుక్తరాష్ట్రములు తీసికొనుచర్యవంటి చర్యలను అమలు జరుపుటకు బ్రిటెను సిద్ధముగానున్నది.

దూరప్రాచ్యములో జపాను తనయిష్టము వచ్చినట్లు ప్రవర్తించుటకును పసిఫిక్ మహాసముద్రముమీద యావదధికారము సంపాదించుకొనుటకును బ్రిటెను సమ్మతించదు."

బ్రిటిషు మలయాలో గొప్ప బ్రిటిషు సైన్యము

లండను, ఆగస్టు 13:—

బ్రిటెనునుండి బ్రిటిషుసైనిక సమూహము ఒకటి మోసికొని వచ్చిన నావలన్నియు సురక్షితముగా బ్రిటిషుమలయా చేరుచున్నవి. ఈనావలకు యుద్ధనావలు విమానములు దారి పొడుగునను రక్షణగా వచ్చుచున్నవి. సముద్రములో 10 వేలమైళ్లదూరము ప్రయాణంచేసినను శత్రువుఒక్కచోటనైనను అటకాయించలేదు. ఇటీవల వచ్చిన నావలలో బయలుదేరిన సైనికులలో కొన్నివేలమంది ఈ ఏడాదిలో ఇటువంటినావలు అనేకము బ్రిటిషు మలయా లేవుపట్టణమును సింగపూరుకు వచ్చెను.

జర్మనువిమానముల జలాంతర్గముల వాసన ఎక్కడను తగులలేదని బ్రిటిషుసైనికాధికారి చెప్పెను. "ఇప్పటివరకు ఇండియా గ్రాండు విమానములు మాకు రక్షణగా మాతోకూడ వచ్చుచుండెను. ప్రయాణము చాలా సుఖముగా తోచినదనిన. క్రొత్తగా వచ్చిన వారికిబదులు ఇప్పుడున్నవారు వెళిపోవుదురు. బ్రిటిషు మలయాలోని సైనికుల సంఖ్యను

విమానదాడిరక్షణ

మద్రాసు ప్రభుత్వాలో చనలు

పత్రికాప్రతినిధులతో యిష్టాగోష్ఠి

మదరాసు, ఆగస్టు 14:—

నేడు ఉదయం 10-30 గంటలకు సెక్రిటేరియటులో గవర్నరు ఆడ్వైజరు సర్ జి. టి. బోసుగారి అధ్యక్షతను విమానదాడి రక్షణ కార్యములనుగురించి చర్చించుటకు పత్రికాప్రతినిధుల యిష్టాగోష్ఠిసభ జరిగెను. ప్రథమమున సర్ బోసుగారు విమానదాడి రక్షణ కార్యములనితో ధికముగ జేయవలసిన యావశ్యకతను వివరించుచు యుద్ధోద్ధతినిదల్పి భారతదేశమునకు యుద్ధము సమీపించుచున్నదనిరి. ఇపుడుచేసిన రక్షణ యేర్పాటులు జాలవు ఏ. ఆర్. పి. వార్డరులు యిపుడు రెండువేలమందే ఉన్నారు. ఆరువేలమంది కావలెను. ఇంకా మూడువేలమంది అదనంగా ఉండవలెను. మొత్తం 9 వేలమంది అవసరము. కుటుంబముల ప్రాణములను ఆస్తిని రక్షించుటయే యీ కార్యముల పరమార్థమగుటచేత పౌరులందరును జాతి మతభేదములు లేకుండ యీ కార్యములను స్వీయ కార్యములుగ నెంచి తోడ్పడవలెననిరి.

ఇపుడు వాలంటీరు 2 వేలమందే కలరనియు 20 వేలమంది కావలెననియు జెప్పిరి ప్రజలు పత్రికలందు జేయు ప్రకటనలను కరపత్రములను జదివియు, యీ సందర్భముల జేయు ప్రదర్శనములగాంచియు విమానదాడి నుండి రక్షించుకొను పద్ధతులగ్రహించి ప్రభుత్వమువారిందులకుజేయు పనులలో దోడ్పడవలెనని కోరిరి.

తరువాత కొన్నిప్రశ్నలకు ప్రత్యుత్తరము లిచ్చిరి. ఆంధ్రదేశమున విశాఖపట్నం, కాకినాడలలోను కొచ్చిలోను విమానదాడి రక్షణ ప్రయత్నములు జరుగుచున్నటుల తెల్పిరి.

తాయిలాండు - మలయా సరిహద్దు

బ్యాంకాకు, ఆగస్టు 13:—

తాయిలాండు- మలయా సరిహద్దు మూసివేయబడినదనియు, ఆ రెండుదేశములమధ్య సంచారము నిషేధింపబడినదనియు ఒక వార్త పుట్టెను. తాయిలాండు - మలయా రైల్వే వారమునకు రెండుమార్లు గాక ఇక ఒక్కమారు మాత్రమే బయలుదేరుచుండునని ఒక వార్తయు ఇండోచైనా - తాయిలాండు సరిహద్దువద్దకు ఫ్రెంచిసైన్యము వచ్చినదని ఒక వార్తయు ప్రచారమునకు వచ్చెను. ఈ మూడువార్తలును నిరాధారములని విషయగ్రహణనిపుణులైన తాయిలాండు ప్రముఖులు చెప్పిరి.

హెచ్చింపుటకే వీరినిపంపిరి. వీరిలో కొందరు వైమానికులు. ఈవైమానికులు జర్మను విమానములతో హోరాహోరిగా పోరి అనుభవము గణించినవారు.

ఆర్జెంటైను ప్రభుత్వము నావలను కొనుట

ఇండియానుండి గోధుమల తెప్పించుకొనుటకు

బోనైర్సు, ఆగస్టు 14:—

సుమారు 2 లక్షల టన్నులధాన్యపరిమాణంగల యుద్ధగాజ్యాల తాలూకు 20 నావలను దక్షిణ అమెరికాలోని ఆర్జెంటైను ప్రభుత్వం కొనుక్కొనుటకు నిశ్చయించినది.

ఇండియానుండి గోధుమల తెప్పించుకొనుటకు 4 నావలు ప్రత్యేకింపబడు నని కూడా ప్రకటింపబడెను.

జపానుకు శ్రీముఖం అబద్ధం

లండను, ఆగస్టు 13:—

దక్షిణమున ఇండోచైనా దాటి ఇతరదేశములపై విజృంభించుదుద్దేశ్యము జపానుమానుకొనవలెనని బ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములు శ్రీముఖము పంపినవనియు ఆ శ్రీముఖమునకు వెంటనే జవాబొసగవలెనని కోరినవనియు బయలుదేరిన వదంతు లబద్ధమని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు.

జపానుమంత్రిని హత్యచేయుయత్నము

హిరానుమాగారికి తుపాకిదెబ్బ

టోకియో, ఆగస్టు 13:—

జపానులో ఏశాఖకు సంబంధించిన మంత్రియగు బారన్ హిరానుమాగారిపై ఒకడు తుపాకి పేల్చెను. హిరానుమాగారిస్థితి ఎట్లున్నదో తెలియవచ్చుటలేదు.

బొంబాయి ధరలు

బొంబాయి, ఆగస్టు 14:—

మధ్యాహ్నం 2-48 గం॥ముగింపు దూదిధరలు. 223-0-0 263-8-0 199-0-0 152-8-0

వండి రు. 62-12-6 62-14-0 62-15-0

బంగారు రు. 42-1-3 42-1-3 42-1-0

గోధుమలు రు 4-13-0

అవిశెగింజలు రు 6-9-9

ముగింపు ధరలు

బొంబాయి, ఆగస్టు 14:—

ఈక్రింది వాటాల ముగింపుధరలివి.

టెక్స్‌టైల్సు రంగము 1232/8 సెంట్రల్సు 364/- సెంచురీలు 496/- మిల్రమములు బర్మాలు 456/4 తాతా డిఫర్డు 2120/- ఆర్డినరీ 399/- సిమెంట్సు 153/4 ఇనుము 32/- కార్పొరేషను 4/5 గాగి 2/1/9 పేపరు 96/- (ఆ ప్రె)

మద్రాసు బేసిక్ స్కూలు

పైస్కూలులో 15 తేదీన సాయంత్రం 5 గంటలకు బి. ఎస్. మూర్తికి స్వాగతం యిచ్చేందుకు 16 వ తేదీన 4 గంటలకు రవీంద్రనాథస్మృతి సభజరుగుచుంది.

ఆడికృత్తిక ఉత్సవం

రేపు రాత్రి మద్రాసునందు మాలైలో అవధానం పాపయ్యశాస్త్రి యందు గల చిదంబరాలయంలోని సుబ్రహ్మణ్యస్వామికి ఆడికృత్తిక పుష్పపల్లకీ ఉపవేళ విమానసేవ జరుగును.

రాకపోకలు

మదరాసు, ఆగస్టు 14:—

సర్ జార్జిబోసుగారు నేడుదయం ఊటకమండలంనుండి వచ్చిరి.

కరాచి మేయరు, కలకత్తా మేయరు నేడుదయం వచ్చిరి. సెంట్రలు స్టేషను వద్ద వారికి సన్మాన మొసంగబడెను.

గవర్నరుగారు నేడుదయం విమానంలో మదరాసు వచ్చిరి.

ఉద్యోగుల మార్పు

ఖా. బ. సయ్యదు సుబాహుస్సేను బసూరూరుగారు, రిటైర్డు సివిలు సర్జను కర్నూలుజిల్లా సర్జనుగ సి. ఎస్ గణపతిగారి స్థానే నియమింపబడిరి. వారు పింఛను పైనే నియమింపబడిరి. వారు బయలుదేరిన వదంతు లబద్ధమని రాయిటరు విలేఖరి తెలుపుచున్నాడు.

ఎ. జి. చార్సుగారు ప. గోదావరి అసిస్టెంటు కలక్టరు విశాఖపట్నమునకు మార్చబడిరి.

టి. ఎస్. రామచంద్రరావుగారు ఐ. సి. ఎస్. ఆగస్టు 4 నుండి మరో 2 నెలలు శలవొసంగబడిరి.

జనాబుసాదిక్ ఆలీకి స్వాగతము

చెన్నపురి, ఆగస్టు 14:—

అ. భా. కాం. కార్యాలయ కార్యదర్శియగు జనాబ్ సాదిక్ ఆలీసాహెబ్‌గారు నిన్న సాయంత్రం ఆంధ్రదేశానికు ఎక్సుప్రెస్‌లో చెన్నపురికి వచ్చిరి. ఆంధ్ర, తమిళ రాష్ట్ర కాంగ్రెసు సంఘముల తరపున వారికి ఘనమైన స్వాగత మొసంగబడెను. వారు దక్షిణభారత హిందీ ప్రచారక సభలో సుకాంచేసిరి. తమిళ, కేరళ రాష్ట్రములలో ముందు సంచారము చేతురు.

జనాబ్ సాదిక్ ఆలీగారు కాంగ్రెసు కార్యాలయముల దర్శించుట

నేటి మధ్యాహ్నం అ. భా. కాం. కార్యాలయ కార్యదర్శి జనాబ్ సాదిక్ ఆలీగారు ఆంధ్ర, తమిళ కాంగ్రెసు కార్యాలయముల దర్శించిరి.

రేపు యిచ్చటి కాంగ్రెసు వర్కర్లతో, ముచ్చటింతురు.

సంచార కార్యక్రమం

రేపు సాయంత్రం యిచ్చట బయలుదేరి 18 వ తేదీవరకు తమిళరాష్ట్రంలోనూ, 20 వ తేదీవరకు కేరళ ప్రాంతంలోనూ సంచార మొనర్చి అస్పటి నుండి 23 వ తేదీవరకు ఆంధ్రదేశములో సంచార మొనర్తురు.

21 వ తేదీ తిరిగి మద్రాసుప వత్తురు.

రు. 1000 ★ "జయ" పజుల్ నెం. 7 ★ రు. 1000

1-వ బహుమానము రు 400 (1 తప్పు గలవారికి)

మా శాశ్వత పోటీదారువర్గములో జేరి అధిక సౌకర్యములు, బహుమానములు బడయుడు. వివరములకు వ్రాయుడు.

2-వ బహుమానము రు 400 (1,2,3,4 తప్పులు గలవారికి)

ఇవిగాక యోగ్యతా పారితోషికములు, హెచ్చుకూపనులు పంపినవారికి ప్రత్యేక బహుమానములు గలవు

ప్రవేశరుసుము చదరము 1-కి రు 0-4-0, 5 చ॥ రు 1-0-0. రు 0-8-0 తక్కువ ప్రవేశరుసుము పంపరాదు.

ముగింపు తేదీ 26-8-41 (సాయంత్రం 6 గం॥) ముగింపునాడుకూడ సమాధానములను పంపవచ్చును.

ఫలితములు:- 6-9-41 (పోస్టుద్వారా) ఫలితములకై రు 0-0-9 పోస్టుస్టాంపులు పంపవలెను.

అడ్డము.

1. ఈ పేరుగల పజుల్ సంస్థలో శాశ్వత పోటీదారుగ జేరి అధికబహుమానములను బడయుము. 3. పెంకాయచెట్టు. 4. 'గరువము' కలగలుపు. 6. స్త్రీలకలంకారమట. 7. ఇదిలేని వ్యాపారము చేయరాదు. 8. ఇది సహించలేక కొందరు ఆత్మహత్య గావించుకొనుచున్నారు. 9. ప్రియుని గాంచినంతనే ముకుళీభావము వీడి వికసించునట! 11. తన పనిలో యిది గలవాడు యధికారి యాగ్రహమునకు గురికాకుండునే? 13. ఎట్టివారికైనను ఇది భరించుట కష్టము. 14. ఇది సరిలేని దాంపత్యము రాణించదట.

నిలువు.

1. లోకము. 2. పార్వతి. 3. 'వసనాభి' స్త్రీకలగలుపు. 5. ఇదింకలవాని కెట్టి కార్యమును కష్టతరము గాదట. 7. ఇట్టివాని నెవ్వరును నమ్మజాలరు. 8. వీనితోడి చెలిమి ముప్పునకు మూలకారణము. 9. మానవున కిది సగముబలమును చేకూర్చునట. 10. విలాసవంతుడు. 12. ఎన్నిశిక్షల పాలొనరించినను, వీనినైజము మార్పు జెందునే? 13. అప్రయోజకుడు.

ఈ పజుల్ తా॥ కి సొల్యూషను 27-8-41 ని కంపైలరు, మరి యిరువురు విద్యాధికులు కలసి తయారుచేయుదురు. చదరములను తెల్ల కాగితములపై వ్రాసి పంపవచ్చును. ఇతర వివరములకు, శాశ్వత పోటీదారు నియమములకు వ్రాయుడు.

"జయ" పజుల్సు, విజయనగరం సిటీ (విశాఖపట్నంజిల్లా).

"జయ" పజుల్సు, విజయనగరం—ప్రశంసలు

".....ప్రస్తుతము అమలులో నున్న అన్ని తెలుగు పజుల్సులోను, ఒక్క మీ జయ పజుల్సు మాత్రమే అన్ని విధముల న్యాయముగాను, నమ్మకముగాను ఉన్నది....." శ్రీ జి. వి. సుప్త, బొంబాయి.

".....మీ సమస్యలు హృదయానందకరములు. ఇట్టి ప్రశ్నలిచ్చి జ్ఞానాభివృద్ధి నొనర్చి ప్రజల మన్ననలకు పాత్రమగు మీ సంస్థకు ధన్యవాదములు" శ్రీ. యు. యమ్. శాస్త్రి, కానుమోలు.

".....తక్కిన పజుల్ సంస్థలకు నీవు ఒజ్జ బంతివైయలరగలవు" పదసమస్యా బోధిని, బరంపురం.

".....వీరి పజుల్సు, స్టాండర్డుగా భావించి పనిచేయనగును" పదసమస్యాబోధిని, బరంపురం,

లండను మార్కెట్లు

(రూ. పై. కేబుల్)

లండను, ఆగస్టు 12

జపాను యుద్ధవ్యవహారములు ఎట్లు పరిణమిస్తాయో అని స్టాక్ ఎక్స్ఛేంజ్ సంకోచించునట్లున్నది. కాని పెద్దపరిశ్రమల షేర్లు ముఖ్యంగా బొగ్గుషేర్లు, నౌకాశ్రయపు షేర్లు బాగా గిరాకిగానుండి ఇంకా వృద్ధిగా నుండినవి. పాండో లోమ్మడ పెన్నీలు హెచ్చి 276 అయింది.

గిల్టుఎడ్జిపత్రాలు అప్పుడప్పుడు కొద్దిగా ధరతగ్గినవి. దేశీయరైళ్లు, నూనెలు, రబ్బర్లు టన్నులు పరిశ్రంగా నుండినవి. కాఫీర్లు మందంగా, తిరోముఖంగా నుండినవి. జపాను పత్రములధర హెచ్చినది. బ్రెజీలియన పత్రాలుకూడ హెచ్చినవి ఆర్జంటైనరైళ్లు దృఢంగానుండినవి.

విదేశధరలు

(యూటరు ప్రత్యేకసర్వీస్)

లండను వెండి బంగారు

లండను, ఆగస్టు 13

	కడపటిధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23 7/16
వాయిదా	23-1/2	23 7/16
బ్రాన్సువిక్ బంగారు పా.	8 8.0	8.8.0

లండను స్టాక్ మారకము

లండను, ఆగస్టు 13

	కడపటిధర	నేటిధర
రూపాయిపత్రములు 3½% పా	69½	69½
కాన్సోల్సు 2½% పా	81¼	81¼
కన్వర్షనులోను 3½% 1961	106⅝	106⅝
యుద్ధపత్రములు 3½ 1952 పా	105⅝	105⅝
ఫ డింగులోన్ 4% 1960/90	104⅝	104⅝
విక్టరీబాండ్లు 4% పా	111½	111½
చార్టర్డుబ్యాంకి ఐ. ఆ. ఆ. సి.	9/-	9/-
ఈస్టరను బ్యాంకు. పా	4.3/4	4.3/4
హాంగ్ కాంగ్ షాంగ్ బ్యాంకు	13 -	73/
నేషనల్ బ్యాంకుఆఫ్ఇండియా	2/	32/

లండను మారకము

లండను, ఆగస్టు 13

	కడపటిధర	నేటిధర
కంటెమీద		
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02 1/2
టు	4.03½	టు 4.03½
లండను - ప్యారిసుకు		
,, బెర్లినుకు	—	—
,, మాడ్రిడ్	40.50	40.50
,, మాంట్రియల్	4 43 4 47	4 43 4 47
,, అమ్స్టర్‌డమ్	—	—
,, బ్రుస్సెల్సు	—	—
,, మిలాన్	—	—
,, బరకాసు	17.30/17.40	17.30/17.40
,, బొంబాయి(రా)	1/6-16/16	1/6-16/16
,, బొంబాయి (వి)	1/6	1/6

న్యూయార్కు దూది

న్యూయార్కు, ఆగస్టు 13

	మంగళవారం క్లోజింగు	బుధవారము క్లోజింగు
అక్టోబరు	15.70/15.70	16.26/16.26
డిసెంబరు	15 88/15.92	16 41/16.48
జనవరి 1942	15.90/15.90	16.42/16.42
మార్చి	16.03/16 03	16.54/16.54
మే	16 03/16 03	16.54/16.54
జూలై	15.97/15 97	16.49/16.49
మధ్యరకము హాజరు	6 35	16 9

October (Highest) 16.25 at 14.54
,, (Lowest) 15 63 at 10.06

న్యూయార్కు మారకం

న్యూయార్కు, ఆగస్టు 13

వెనుకటి ముగింపు	నేటి ముగింపు	
జి. టి. న్యూయార్కు	లండను	మీ
	4.03½	4.03½

వేరుసెనగ

లండను, ఆగస్టు 13:

కోరమాండల్ తీరపు కడపటిధర నేటిధర

వేరుసెనగ టన్ను 1-కి

పా.	19-0-0 ఆగస్టు	19 5 0
	Quoted	Quoted
	19 0 0 సెప్టెంబరు	19 5 0
	Quoted	Quoted

లండన్ ధాన్యాదులు

లండను, ఆగస్టు 13

టన్ను,	కడపటిధర	నేటిధర
రేప్ సీడ్	18-0-0 ఆగస్టు-సెప్టెం	18 0-0
	Quoted	Quoted

అవిసెనూనె

లండను, ఆగస్టు 13:

	కడపటిధర	నేటిధర
హాట్టుతీసినది లండన్-హుల్ డాక్ సైటు		
అవిసనూనె	41/6	41/6

బొ[illegible]

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, ఆగస్టు 13

గవర్నమెంటు సెక్యూరిటీలు

2½% ,,	1946/52	97-12 0
3% ,, ఋణము	1941	100-8 0
3% ,,	1951/54	98-13-0
3% ,,	1963/65	95-1.0
3½% యుద్ధ ప్రభుత్వపత్రములు		96 0-0
3½% ఋణము	1947/50	103 2.0
4% ,,	1948	104 0-0
4% ఋణపత్రము	1960-70	110-8.0
4½% ,,	1955-60	113-10.0
5% ,,	1945-55	111 7
2½% ,,	1946	101-13.0

మిల్లుల వాటాలు

అహమ్మదాబాదు అడ్వాన్సు	338 12-0
బొంబాయి కలకత్తాని	1210-0-0
సెంచురీ ఇండియా	359 8 0
సెంచరీ	492 8-0
కాలికో	204 0-0
గోకాక్	237-0-0
ఇండియన్ స్టీలింగ్	136 0-0
హోసీనూర్	464-0-0
ఖానిక్పు	348-12.0
మోలాపూరు	3725-0-0
పెంగ్లెక్కు	143 8-0
[illegible]	318 8 0
[illegible] దూది	1337 8 0

మిత్రదు[illegible]

[illegible]	575 0 0
[illegible]	230 0-0
[illegible]	447 8-0
[illegible]	153 2 0
[illegible]	845 0-0
[illegible]	85 [illegible]
[illegible]	158 0 0
[illegible]	3 2 6
[illegible]	24 0 0
[illegible]	32 0-0
ఆంధ్రబ్యాంకు	1717 8-0
టాటా సన్స్	705 0 0
టాటా హైడ్రో	186 0-0
టాటా స్టీల్ (ప్రిఫర్డ్)	2102 8-0
టాటా ,, (అర్జినరీ)	396 0-0
ప్రెమియర్ ఆటోమొబైల్స్	103 8-0
ఇండియన్ బరన్ అండ్ స్టీల్	31-12-0
బర్మా కార్పొరేషన్	4 3 0
ఇండియన్ కాపర్	2-1.0
ఎలక్ట్రిక్ అండ్	12-6 0
[illegible]	187-8-0

సిమెంటు

[illegible]	352 8-0
ఇండియా ఇన్సులేషన్	46-4 0
టాటా స్టీల్ 6% 1-వ ఋణము	221-14.0
7½% 2-వ ఋణము	155-8-0

బ్యాంకు

సెంట్రల్ బ్యాంకు	47-12.0
ఇండియన్ బ్యాంకు క్రొత్తచెల్లించినది	1567-8-0
,, పాతది చెల్లించినది	381-14 0
బ్యాంకు ఆఫ్ ఇండియా	142 12 0
బ్యాంకు ఆఫ్ బరోడా	105 8-0

బొంబాయి ప్రతిధరలు

బొంబాయి, ఆగస్టు 13

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపు వేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
జూలై	(జూలై-ఆగస్టు)	Unquoted
[illegible]	(ఫిబ్రవరి-మే 1942)	258 0 0
ఉ[illegible]	(డిసెంబరు-జనవరి)	196 0 0
బెంగాల్	(డిసెంబరు-జనవరి)	148 8 0
జూలై	(క్రొత్త ఏప్రిల్-మే 1942)	
,,	,, [illegible]	258 8-0
,,	,, ఆల్టర్నేటివ్	253 8 0

మార్కెటు అనుకొన్నదానికంటె ఎక్కువ ధరతో ప్రారంభమైనది. కొన్ని ఆఫీసులు కొనుటవల్ల పెరిగినది. చిల్లరవాళ్లు అమ్ముటవల్ల కొంచెం తగ్గింది. కాని, మళ్ళీ పాట్టకరింగు, స్పెక్యులేటివు కొనుగోళ్లవల్ల కొంచెం హెచ్చినది. ఆఖరుకు స్థిరంగా ముగిసింది.

బొంబాయి పంటలు

బొంబాయి, ఆగస్టు 13

నోగుములు	సెప్టెంబరు	రూ 4 13 0
అవిసెగింజలు	సెప్టెంబరు	6-9 8
వేరుసెనగలు	[illegible]	43 4 6

(అ. ప్రె.)

చెన్నపురి ధరలు

చెన్నపురి, ఆగస్టు 14

మూ ధ ర ము

బి. సి. చేటు తంతి	పై 17-7/6
బి. సి. చేటు దర్శనము	17-7/6
బ్యాంకు అమ్మకము తంతి	17-15/16
బ్యాంకు అమ్మకము దర్శనము	17-15/18
బ్యాంకులు కొనుగోలు	
డిటో డిటో	18-3/32

బ్యాంకులు కొనుగోలు చేటు 8 మాసముల వాయిదా 18¼ పెన్నీలు రెండుసెలలు. 1941 అక్టోబరు, నవంబరు మాసాలకు 1/32 పెన్నీ ఎక్కువ. మార్కెటు తక్కువ నిలుకడగా వున్నవి.

స్టర్లింగుడాలర్సు బ్యాంకులు-అమ్మకము దర్శనం రు 158 లు 100 డాలరులకు

హాంకాంగ్ బ్యాంకు - అమ్మకం దర్శనము లేక టి. టి. రు 85¼ లు 10 డాలరులకు

సాంఘైబ్యాంకులు-అమ్మకం దర్శనము లేక టి. టి. రు 17 లు 100 డాలరు

జావా బ్యాంకులు అమ్మకము దర్శనం లేక టి. టి. 55¼ గిల్డర్సు 10 రూపాయలకు

లండన్ న్యూయార్కు 4.02½ నుండి 4.03½ డాలర్సు స్టర్లింగుకు

ఇండియా కార్యబ్యాంకి వడ్డీరేటు 3%

బ్యాంకు ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు 2%

ఇండియా ప్రభుత్వ ఋణపత్రములు

		రు. అ. పై
2½% ఋణము	1948-52	97-12-0
3% ,,	1941	100-4-0
3% ,,	1951-54	99-13 0
3% విశేషఋణ	1946	101-12 6
3% ,,	1963-65	95-[illegible]
3½% [illegible]		95-13-0
3½% ఋణము	1947-50	103 1-0
4% ,,	1948	113-15 6
4% ,,	1960-70	11[illegible]-6-[illegible]
4½% ,,	1955-60	113 8-0
5% ,,	1945-55	111-9-0

మదరాసు ప్రభుత్వ ఋణములు

3% ఋణము	1952	99-2 6
3% ,,	1958	99-2-0 99-4-0
3% ,,	1959	96-14-0

మైసూరు ప్రభుత్వ[illegible]

3% ఋణము	1956-61	104-6 0
3½% ,,	1951-58	107-12-0
4% ,,	1953 63	115-10-0
5% ,,	1955	125-9-0 125-1-0
6½% ,,	1941-51	101-0-0

కొచ్చిను ప్రభుత్వము

3½% ఋణము	1956-61	104-10-0
5% ,,	1948-53	105-8 0
1% ,,	1956	104-13-0

వేరుసెనగలు

చెన్నపురి, ఆగస్టు 14

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగెడ్డంగులు)

మెషిన్ పప్పు ఆఫీసురకం	31-11-0 32-8-0
స్థానిక రకం	29-0-0 30-0-

గ్రాము కొనుగోలు

వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి)	వెల
చెక్కురకం	63-0-0
ఎక్సెల్లర్	64-8-0 65 0-0

లెంకొయనూనె కాండి పెనాంగ్ 500 పౌనులు గలది వెల

కొలాంబో	76-0-0

ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం 85-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, ఆగస్టు 14

ప్యారీ	29-14 9
మాండియా	బస్తా 1-కి స్టాకులేదు
ఉమ్మయ్యారు చక్కెర 9 మణుగులది	28 7 9
శాన్వారు	28 8-9 29-0-9
తూనుకోట	28-7-9

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, ఆగస్టు 14:

సవరము 1-కి (బోకుధర)	28 8-9
సవరము 1-కి (చిల్లరధర)	28-9-8
మింటుబార్ గోల్డు తులా 1-కి (రెడి)	41 15 3
,, ,, (వా)	42 1 6
గోల్డుమోహరు తులము 1-కి	41.10 0
సీమపెండి తులము 100-కి (రెడి)	63-8 0
పెండి ,, (వాయి)	62 14 0
వెండికులము 1-కి	0-10.6

మదరాసు రేడియో

(15-8-1941)

మదరాసు స్టేషను

(వి. యు. యం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ జి. యన్. దండపాణి (గాత్రం) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. ఫిలింపాటల రికార్డులు. 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నము: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. స్త్రీలకై ప్రసారం (తమిళం) 2-0 గం. అరవమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు. 2-15 గం. హైస్కూళ్లకై ప్రసారం) (ఇంగ్లీషు) 2-30 గం. సంగీతంగూర్చి ప్రసంగము. 2-40 గం. గ్రామఫోను రికార్డులు. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) 4-30 గం. యూరోపియనుసంగీతపు రికార్డులు. 5-0 గం. శ్రీమతులు ఆర్. రాజం, ఆర్. సరస్వతులు (గాత్రం) 5-45 గం. గ్రామఫోను రికార్డులు. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీ పి. సుబ్బరామయ్య (గాత్రం) 6-30 గం. శ్రీమతులు ఆర్. రాజం, ఆర్. సరస్వతులు (గాత్రం) 7-0 గం. ప్రపంచవార్తల విమర్శ (తమిళం) - శ్రీ ఆర్. వారాయణగారు 7-15 గం. వాణిజ్య వార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ డి. సుబ్బరామయ్య (గాత్రం) 8-30 గం. "పారిజాతం" (తమిళ నాటిక.) 8-45 గం. జంత్రప మ్మేళనం. 0 గం. ప్రపంచవిశేషాలు. (లండనునుండి, 9 ప్రసారం) 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు 9-30 గం. వి. యు. సి. వార్తలు. 9-45 గం. నిత్యమున విశేషాలు. (బి. బి. సి. ప్రసారం) 10.0 గం. ఢిల్లీ సంగీతలహరి. 10-30 గం. ముగింపు

(41.27 మీటర్లు) సాయంకాలము 4-0 గం. నుండి 5-45 గం. వరకు పిల్లలలో పలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు) సా॥ 6-0 గం. నుండి 6-25 గం. వరకు 211 మీటర్లలో పలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం (తెలుగు) 6-30 గం. కన్నడమున వార్తలు. 6-40 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో పలె. 9-30 గం. యూరోపియను సంగీతము. 10-30 గం. ముగింపు.

రైళ్ల రాకపోకలు

(1-4-41 నుండి)

సెంట్రల్ యం.యస్. యం. రైల్వే.

బండిపేరు	బయలుదేరువేళ	వచ్చువేళ
కలకత్తా మెయిలు	రా. 8 20	ఉ. 7 50
గ్రాండుట్రంకుఎక్స్‌ప్రెస్	ఉ. 7 40	రా. 6 55
పూణే ప్యాసింజరు	రా. 8 30	ఉ. 11 0
కొవలి ప్యాసింజరు	మ. 12 40	మ. 2 55
బొంబాయి మెయిలు	రా. 8 50	ఉ. 6 0
,, ఎక్స్‌ప్రెస్	ఉ. 8 20	సా. 5 35
రాయపురంప్యాసింజరు	ఉ. 9 25	సా. 3 50
తేణిసుంట ప్యాసింజరు	—	ఉ. 9 45
డిటో	—	రా. 9 27
బెంగ్లూరు మెయిలు	రా. 9 30	ఉ. 6 15
బెంగ్లూరు ఎక్స్‌ప్రెస్	మ. 12 50	మ. 2 15
బెంగ్లూరు ప్యాసింజరు	ఉ. 6 25	రా. 8 10
బెంగ్లూరు ప్యాసింజరు	రా. 9 40	ఉ. 5 35
జోలార్పేటప్యాసింజరు	మ. 1 0	మ. 2 15
అరక్కోణం కాట్పాడి ప్యాసింజరు	సా. 5 30	—
అరక్కోణం ప్యాసింజరు	సా. 6 25	—

యస్. ఐ. రైల్వే సెంట్రల్

నీలగిరి ఎక్స్‌ప్రెస్	రా. 9 15	ఉ. 6 30
మలబార్ ఎక్స్‌ప్రెస్	రా. 8 0	ఉ. 7 25
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్	రా. 7 5	ఉ. 8 30

ఎగ్మూరు

ఇండోసిలోను ఎక్స్‌ప్రెస్	రా. 8 50	ఉ. 6 35
షెనోట్టాప్యాసింజరు	ఉ. 7 45	రా. 7 5
తిరువేంద్రం ఫా॥ప్యా॥	రా. 9 15	ఉ. 6 20

కార్డులైను

తిరుచినాపల్లి ఎక్స్‌ప్రె	రా. 10 0	ఉ. —
తిరుచినాపల్లి ఫా॥ప్యా॥	— —	మ. 2 55
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 8 5	ఉ. 7 5
ధనుష్కోటి ఫా॥ప్యా॥	ఉ. 11 30	మ. —
,, (సెం. 25) ,,	—	ఉ. 7 40

బీచి

కంజీవరం ప్యాసింజరు	ఉ. 6 14	ఉ. 9 29
,, ,,	మ. 1 27	సా., 5 44
,, ,,	సా. 5 56	రా. 9 7
విళ్లుపురం ప్యాసింజరు	మ. 3 21	ఉ. 11 22

మద్రాసు హైకోర్టు:

స్టాండర్డు బ్యాంకు కేసు

నాబార్డు మొత్తాలను చెల్లించని డైరక్టర్లు బ్యాంకు వ్యాపార సాగించవచ్చునా?

(న్యా॥ జెంటెల్ గారి ఎదుట)

చెన్నపురి, ఆగస్టు 13:—

ఇండియన్ కంపెనీలయాక్టు 235 వ సెక్షను ప్రకారం స్టాండర్డుబ్యాంకు డైరక్టర్లు నమ్మకద్రోహం చేసిరను నేరమును ఫదరు బ్యాంకు లిక్విడేటర్లు ఆరోపించుచూ దాఖలు చేసినపిటిషనులో న్యా॥ జెంటిల్ గారు తీర్పు నిచ్చిరి.

ఈవిచారణలో 150 వాయిదాలు పడెను. 8 నెలలుపైగా మాట్టరు కేసు విచారించెను. సుమారు ఏడెనిమిదిరోజులు న్యాయమూర్తి జెంటిల్ గారియెదుట వాదప్రతివాదములు జరిగెను. 2, 4, 5, 6, 8, 10 రెస్పాండెంట్లు బాధ్యులు కారని, వారు దావా ఖర్చులు యిచ్చుకొన నక్కరలేదని న్యాయమూర్తి తీర్పునిచ్చిరి. 1, 3, 7, 12, 13 రెస్పాండెంట్లు మాత్రం బాధ్యులని వారికి వ్యతిరేకంగా డిక్రీ యివ్వబడెను. వీరు లిక్విడేటరుకు ఖర్చుల నిచ్చు కొనవలసి యున్నదని నిర్ణయించిరి.

ఇంగ్లీషులా ప్రకారంగాని, ఇండియన్ లా ప్రకారంగాని, ఆలోచించుచూడగా, స్టాండర్డు బ్యాంకుయొక్క వ్యవహార నిబంధనలను పరిశీలించుచూడగా, అందులోని ముఖ్యముగ నష్టపరిహార సంబంధమైన నిబంధనను గమనింపగా బ్యాంకు డైరక్టరు బుద్ధిపూర్వకంగా ఒక లావాదేవీలో ద్రోహం చేసిన ఎడల లనే ఇండియన్ కంపెనీల యాక్టులోని 235 వ సెక్షను వర్తించును. పై జెప్పిన 2, 4, 5, 6, 8, 10 రెస్పాండెంట్లు బుద్ధిపూర్వకంగా ద్రోహం చేసినట్లు ఋజువు కాలేదు. కనుక యీ ఆరోపణ కు బాధ్యులు కారని నిర్ణయించడమైనది. కాబట్టి లిక్విడేటర్లు వీరి పరువు చేసిన ఆరోపణ ఎంతమాత్రము నిలవనేరదు.

బ్యాంకు వ్యాపారం ప్రారంభించినపుడు ఇండియన్ కంపెనీల చట్టం 103 వ సెక్షను ప్రకారం బ్యాంకు డైరక్టర్లు నుయ్యందుగ తమ నాటా దరఖాస్తు కుత్తరులను అలాట్‌మెంటు మొత్తములను పూర్తిగ చెల్లించవలెను. ఆరీతిగా చెల్లించకుండా బ్యాంకు వ్యాపారం ప్రారంభించడం డైరక్టర్లయొక్క అక్రమచర్యగానున్నది. కొందరు డైరక్టర్లు ఈరీతిగా అక్రమంగా వ్యవహరించుచున్నారని తెలిసిన ఇతర డైరెక్టర్లు తమ వాటా మొత్తాలను పూర్తిగా చెల్లించనప్పటికిని బ్యాంకు వ్యవహారమును సాగనిచ్చే యెడల అక్రమంగా వ్యవహరించిన వారనుకూడ. ఈవిధంగా బ్యాంకు వ్యవహారములను అక్రమంగా సాగనిచ్చుటవల్ల కలిగిన నష్టమునకు అట్టి డైరక్టర్లు బాధ్యులగుదురు కాలదోష విషయంగూడా ఈ తీర్పులో చర్చింపబడెను. ఇటువంటి సందర్భంలోనే యిదివరకు ఈ న్యాయమూర్తి యే ఒక తీర్పును చెప్పియుండెను. ఆ తీర్పు నిర్ణయము ఈకేసులో వర్తించును. ఇండియన్ కంపెనీల చట్టం 23 వ సెక్షను ప్రకారం వ్యవహారం జరుపుటకు ఆరు సంవత్సరముల కాలపరిమితి లిమిటేషను యాక్టులోని 12 వ ఆర్టికల్ ప్రకారము నిర్ణయింపబడినది. కాబట్టి ఈ లిక్విడేటరు చేయుచున్న వాదనకు పైజెప్పిన కాలదోషము వర్తించుచున్నది" అని న్యాయమూర్తి చెప్పిరి.

శ్రీ చింతలంట్ల రాఘవయ్య, టి. ఆర్. శ్రీనివాసఅయ్యంగార్లు లిక్విడేటర్ల తరపునను, కె. కుప్పస్వామిగారు, 4, 7 రెస్పాండెంట్ల తరపునను, వి. గోవిందరాజాచారి, ఎ. ఎస్. రాఘవరావుగారలు, 5 వ రెస్పాండెంటు తరపునను, వి. గోవిందరాజాచారి, వి. ఎస్. శ్యామరావుగారలు 6 వ రెస్పాండెంటు తరపునను వి. రాధాకృష్ణయ్య, ఎం. శేషాచలపతి గారలు 8, 10 రెస్పాండెంట్ల తరపునను వాదించిరి.

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, ఆగస్టు 13:—

స్టాకు ఎక్సెంజిలో పరిస్థితులు నెమ్మదిగా నున్నవి. వ్యాపారము మందగించి జరిగింది. దూది, జొన్న, తేయాకు, జనుములు, చిల్లర పరిశ్రమల షేర్లు మామూలుకంటె కొంచెము నెమ్మదిగా నుండినవి. ఇంజనీరింగు షేర్లు కూడ నెమ్మదిగానే ఉంటున్నవి. కాని, ప్రభుత్వపత్రములు మాత్రము స్థిరంగా నుండినవి.

కొలంబో రబ్బరు

కొలంబో, ఆగస్టు 13

నేడు రబ్బరు వెల చాప 55½

క్రేప్ 57 సెంట్లు.

నిన్నటి ముగింపువెలలు అవే.

సింహళపు పంటలు

కొబ్బెర (బాణర 1-కి)	రూ 34/75
కొబ్బెరనూనె తెల్లది (యఫ్ ఓ బి టన్ను 1-కి)	రూ. 292/50

(నామకం)

(అ. ప్రె.)

మద్రాసు ధాన్యపు మార్కెటు

(14-8-1941)

సుగంధి ఎక్స్ట్రా	(212)	12-4-9	12-8-9
,,	,,	11-4-9	11-6-9
నస్సన్ యెక్స్ట్రా	(218)	12-8-9	12-12-9
,,	218	11-8-9	11-10-9
బజారునూకలు	(218)	10-4-9	12-8-9
డిటో	212	10-0-9	11-12-9
మదిగు	224	15-0-9	15-8-9
నాగరా	(166 పౌ)	11-8-9	11-10-9
సీతాసాల్	156	12-0-9	12-4-9
కర్డారోడు	166	10-12-9	10-14-9
బాసామణి	166	11-4-9	11-6-9
కందిపప్పు	(201)	10-14-9	11-14-9
అనుములు	154	14-0-9	14-8-9
ఉద్దులు	218	11-8-9	12-0-9
రంగూన్ సెనగలు	190	9-10-9	9-12-9
,, శెనగపప్పు	214	13-4-9	13-6-9
పంజాబు సెనగలు	(201)	11-4-9	11-12-9
,, సెనగపప్పు	215	13-0-9	13-2-9
హిందుస్థాన్ శెనగలు	(190)	9-8-9	10-8-9
డిటో శెనగపప్పు	215	12-14-9	13-0-9
జింక శెనగ పిండి	196	13-6-9	13-8-9
స్టీమరు మైదాపిండి	196	15-8-9	15-10-9
బీగం మైదాపిండి	196	15-0-9	
యెల్లోబీన్స్	214	7-8-9	8-12-9
బటర్ బీన్స్ పౌ	214	10-8-9	10-12-9

మినర్వాగోల్డు ఢిల్లీలో సంచలనము కలిగించెను

మా యేజంట్లు నెలకు 50/- పైగా సంపాదించుచున్నారు

ప్రఖ్యాతివహించిన మా "మినర్వాగోల్డు" ఏజన్సీ సంపాదించిన మీరు మాసమునకు సునాయాసముగా రు 500 సంపాదింపవచ్చును. అసలు బంగారమును పోలియుండు కెమికల్ గోల్డు ఇది ఒక్కటియే. దీనిని చూచి కంపాలివారుగూడ మొట్టమొదట అసలు బంగారమని భ్రమపడెదరు. దీని కాంతి, వర్ణము మార్పు నెందర్ ఎల్లకాలము అటులనే నిలిచియుండును. అసలుబంగారము మాదిరి దీనిని కరగించి, ఇష్టమైనట్లుగా తయారుచేయవచ్చును. ఆకర్షణీయమైనట్టియు, "మినర్వాగోల్డు"తో తయారైనట్టియు నవనాగరీకులకు తగిన ఆభరణములు మావద్ద స్టాకులో ఉన్నవి.

ఏజంట్లకు బొమ్మలక్యాటలాగు, "మినర్వాగోల్డు" 3 తు॥, గాజులజత, అందమైన కైవులజోడు, బొంబాయి ఫ్యాషన్ ఉంగరము పంపబడును. శ్రమపడి నమ్మకముగా పనిచేయు ఏజంట్లకు తగిన సహాయము, సౌకర్యము లొసంగబడును.

మరతులకు, శ్యాంపులుకు నేడే వ్రాయుడు: (2-107)

THE MINERVA GOLD WORKS, Kashmere Gate, No. 40, DELHI.

యుద్ధవిజయమే నామతము

భారతప్రభుత్వ సంఘసభ్యత్వం

సర్ సుల్తాను అహమదుగారి ప్రకటన

కలకత్తా, ఆగస్టు 12:—

తాను భారతప్రభుత్వసంఘంలో సభ్యుడనుగా వుండుటకు అంగీకరించడమునుగురించి సర్ సుల్తాను అహమదుగారి లీలాసు చెప్పారు.

"యుద్ధంలో బ్రిటిషువారికి జయంకలిగేలాగు సహాయం చెయ్యడానికే నేను భారతప్రభుత్వసంఘంలో సభ్యుడనుగా వుండుట కంగీకరించాను. భారతప్రభుత్వసంఘంలోను, దేశరక్షణసలహాసంఘంలోను సభ్యులుగా యిరువురు ముస్లిం లీగు వారిమీద జిన్నాగారు చర్య జరపడమును గురించి నేనిప్పుడు నాఅభిప్రాయమును తెలిపినట్టయితే స్థితిగతులు మరింత విషమిస్తాయి ముస్లింలీగు నాయకులలో చాలామంది యిదివరకే తమ అభిప్రాయాలను తెలిపారు. ముస్లింలీగు సభ్యులమీద చర్య జరపే అధికారం భారతప్రభుత్వానికి వుంది వ్యక్తులకి అధికారం లేదు. నేను సెప్టెంబరునెల 5 తేదీపాట్నాలో ఇండియా ప్రభుత్వం లా మెంబరుగా చార్జి పుచ్చుకుంటాను వెంటనే నేను ముస్లిం లీగు నాయకులతో సమావేశమౌతాను.

(అ. ప్రె)

కాంగ్రెసు హిందూమహాసభ

లక్నో హిందూసభల ఉపన్యాసములు

లక్నో, ఆగస్టు 12:—

లక్నోలో హిందూసభవారి యేర్పాటు ప్రకారం ఆగ్రాఅయోధ్యల స్త్రీయహిందూ సభాధ్యక్షురాలు కోట్రా రాజాసాహెబుగారి అధ్యక్షతక్రింద సీతాపూరులో యీనెల 10 వ తేదిని బహిరంగసభ జరిగింది. కాంగ్రెసు రున్నూ హిందూసభవారన్నూ కలిసి కలవనేస్తే చాలా బాగుండునుగాని అదికాగా లేదు. కాంగ్రెసువారు అహింసా సిద్ధాంతము వదలరు. ముస్లిములలో సుటరులు దౌర్జన్యాలు చేస్తూవుంటే మాస్తూ వూరుకోడానికి హిందూసభవారు అంగీకరించరు. హిందూమహాసభవారు అల్పసంఖ్యాకపక్షాలపట్ల అధికమైన ఔదార్యమును చూపుతారేగాని కలసిన "లైమీ" అరళు ప్రభావమున శ్వాసనాళములను సూక్ష్మక్రిములనుండి శుభ్రపఱచి వ్యాధి వృద్ధిజెందకుండ ఆగిపోట్టును. ఇంటివారందరు ఈ ఔషధమును సేవించిన వ్యాధి రాకుండ కాపాడుకొనుటేగాక వ్యాధిగ్రస్తశిశువుపక్క నెల్లప్పుడున్నను ఏ భయమును వదు టస్సనాలు ఒక రోగింతద్దనుకాకుండు, ఉబ్బసము, అొయ్యుగుడిసెము, న్యూమోనియా, క్షయ మొదలగు సర్వశ్వాస కాస వ్యాధులకు విలువలేని ఉపయోగకారి. ఎప్పుడే అవసరము వచ్చునోగనుక ఈ ఔషధము లేకుండ ఏ ఇల్లు ఉండకూడదు.

టస్సనాలు శాస్త్రోక్తమైంది, నిరపాయకరమైనది, అొయ్యుమ, ఊపిరితిత్తుల వ్యాధులందు నమ్మకముగా పనిచేయుచున్నది

మీ ఔషధవర్తకుని

శ్వాసకోశవ్యాధులగండి సర్వతోముఖ రక్షణకారియగు టస్సనాలుకైఅడుగుడు

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్, కలకత్తా, బొంబాయి. T. R. 3

మరుగునీళ్లుపడి బొబ్బ లేచిన అత్యంతబాధ!

జెర్మోలీన్‌తో శీఘ్రకాల శాంతిని పొందుడు

మరుగునీళ్లు, ఇతర వేడిద్రవములుమీద పడి బొబ్బలులేచిన భరింపనంతటి వేదన. తక్షణమే జెర్మోలీనను అంటించుడు. వెంటనే బాధతగ్గి శీఘ్రకాలములో గుణమగును ఇదిగాక, పుండ్లలో విష మేర్పడకుండ కాపాడును.

జెర్మోలీన్

మరొకనికు క్రొత్త ఉద్యోగము?

ఆంధ్రపత్రిక

1941 సం. ఆగస్టు 14 తేది గురువారము

శ్రీ "వావిళ్ల" వారికి పౌరసన్మానము

శ్రీవావిళ్ల వేంకటేశ్వర శాస్త్రిగారికి సన్మానము

'త్రిలింగ' రజతోత్సవము

శ్రీ కేల్కారుగారి ప్రశంస

శ్రీ శాస్త్రిగారి ప్రత్యుత్తరము

మద్రాసు, ఆగస్టు 14:—

నేడు త్రిలింగ పత్రికాధిపతులను శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారికి మద్రాసు పౌరులు సన్మానసౌధంటుకు నొకపర్యాయ గోష్ఠులలో జరిపిరి. ఈ సభకు శ్రీ యస్. వి. కేల్కారుగా రధ్యక్షతి వహించిరి. త్రిలింగ రజతోత్సవము యీ సందర్భమున జరుపబడెను. శ్రీ శాస్త్రిగారికి కానుకగా నొక సంపుటము రజతపేటికయందు అమర్చబడి యొసంగబడినది.



శ్రీ వావిళ్ల వేంకటేశ్వర శాస్త్రులుగారి ఉపన్యాసము

శ్రీ నృసింహాచింతామణి కేల్కారు మహాశయులకును సభ్య మహాజనులకును నమస్కారములు:—

నేడు మీరందరును నాయెడ చూపిన ఆదరానురాగములు నాకు లజ్జను కలిగించుచున్నవి. ఏది చేయను నాకు తోచకున్నది. నా జీవితములోని ఉత్తమవిశేషములలో నొకటిగా ఉత్సవము నాజ్ఞప్తిసీయను పవిత్రస్థానము పొందియుండును. మహాజనులారా! మీరు నాకు గావించిన ఈగొప్ప గౌరవమునకు తగినకీర్తిని నా కృతజ్ఞత స్థిరీకరింపజాలను. శ్రీ కేల్కారు మహాశయా! దయాపూర్వకముగ మీరు నన్ను గూర్చి నుడివిన ప్రశంసావాక్యములకును ఆశీర్వాదములకును నేను అత్యంతకృతజ్ఞుడను సర్వథాగా నేను పడినపాటును, మాతండ్రిగారు రమారమి శతాబ్దముక్రిందట స్థాపించిన వావిళ్లముద్రాలయము సల్పియున్న కార్యనాధిక్యమును, మీ కీవిధముగ సత్కరించుటదూడ నాహృదయము తొట్రిల్లుచున్నది. ఇటీవల ఈ రాష్ట్రమందు, ఇతర స్థలములయందును జరిగిన అనేకసభలలో నాకు లభించిన గౌరవము నేటి సత్కారమునూలమున సంపూర్ణమగుచున్నది.

మా తండ్రిగారు

పూజ్యులైన మా తండ్రిగారు గావించిన సేవనుగూర్చి మీరు ప్రసంగించి యున్నారు. ఆయన నిజముయిన మార్గదర్శకుడు. ఆయన పూనినయత్నము మహాఫల పూరితమైనది భారతీయ సభ్యతా సంస్కారములు శాశ్వత స్థానమును పొందుటకు మనప్రాచీనవాఙ్మయ ముద్రణము అత్యావశ్యకమని సుదీర్ఘకల సూక్ష్మదృష్టిఆయనకుండెను. ఏకాగ్రచిత్తులై ఆయన ఆ కార్యమును పూనిరి. గ్రంథసంబంధమైన విషయముల పాటింపక, ఆయన తన పనిని విశేషమైన పట్టుదలతో సాగించుచు, తుదకు అనల్పకార్యసిద్ధిని పొందిరి. వారి మూలసూత్రములనే ఆధారముగ చేసుకొని, వారి కార్యమును కొనసాగించు ప్రయత్నమునే పూని, మనదేశీయ వాఙ్మయములోని ఉత్తమ గ్రంథములు ప్రజాసామాన్యమునకు అందుబాటులో నుండునట్లు నేను అచ్చొత్తించుచున్నాను.

స్వీయపూర్వార్జిత విధానమును విడ్చి, పరమార్థావలంబనము చేయజాతి నశించి తీరునని నేను మీకు చెప్పనవసరము లేదు. స్వకీయ వాఙ్మయ సంస్కారప్రచోదితమైన సంప్రదాయములయెడ శ్రద్ధనహింపకుండిన ఏ జాతియు ఆత్మగౌరవమును నిలుపుకొనజాలదు. హిందూదేశముయొక్క జ్ఞానవిజ్ఞాన సంప్రదాయములు భాగ్యవశమున ప్రపంచములోని ఉత్తమోత్తమములైనవానిలో పరిగణింపబడుచున్నవి. అట్టిభాగ్యము నపేక్షించి ఈదేశము జీవింపజాలదు. నేటిప్రపంచము మహాసంక్షోభము పడుచున్నది. అట్టిస్థితిలో ప్రతిభారతీయుని నిజ—తదితరదేశముయొక్క ప్రాచీన విద్యాదీపమును ప్రకాశింపక గానించుటయును, తదపూర్వపు సంప్రదాయసంస్కారములను సంపూర్ణముగ అవగాహనము చేసుకొనుటయు, తామ జీవితపర్యంతమును భారతీయ వ్యక్తిత్వమును నిల్పుకొనుటయు,—ప్రస్ఫుటమైన విశ్వాసగర్భితమైయున్నది. అదియే ప్రతి భారతీయుని యుద్దేశముగ నుండవలయును.

హిందూమత సంస్కారములకును, ఇతర భారతీయమత సంస్కారములకును సంబంధించిన గ్రంథములు వందలకొలది ప్రబంధములు, స్మృతులు, పురాణములు, కావ్యములు, నాటకములు, ఇతిహాసములు, నవలలు మొదలుగాగల గ్రంథములును, వైద్యజ్యోతిషాదిశాస్త్ర గ్రంథములును మా ప్రచురణాలయమున ప్రచురింపబడెను. ఇంకను అనేకగ్రంథములు అచ్చుపడని నిక్షేపములున్నవి. వానిని పరిశీలించి మనము ఉపయోగించుకొనవలసియున్నది. ఇప్పటికంటె ప్రోత్సాహము కలిగినయెడ మేము వానినిగూడ ముద్రింపగలము. అయితే అట్టి వాఙ్మయవ్యాప్తికి నేటివాతావరణము అనుకూలముగ లేదు. ఎట్టి అమూల్యములైనను, భారతీయగ్రంథములు, అందు ముఖ్యముగ ప్రాచీనరచయితల గ్రంథములు-పాశ్చాత్య ప్రచురణాలయముల ప్రచురణములకు-అతి యెట్టిసామాన్యగ్రంథములైనను ఇరవైనెల్లుబడినిబట్టి పరిరక్షింపన్నవి. మన స్త్రీలు సైతము మనదేశీయ సంప్రదాయములయెడను వాఙ్మయమునెడను, మతమునెడను, ఉపేక్ష వహించియున్నట్లుతోచుచున్నది. రామాయణము, మహాభారతము, కాళిదాసాది రచయితల గ్రంథములును, మన సనాతన మతసంస్కారములకు మూలస్థానములు. అవి అపారములు, అగాధములు. వానినండియే మనము ఆసారమును గ్రహింపవలయును. కాని ఏతద్గ్రంథములలోని విషయముల నెంతమంది భారతీయనారీమణులు తమబిడ్డలకు చెప్పగలరో నాకు సందేహముగనున్నది. అట్టివానికి బదులు మనశిశువులు ఆంగ్లబాల గీతములు నేర్చుచుందురు. ఈశిశువులు బాల్యముకదలి యౌవనములనుదరికి, మనోవైధవ్యము గాని కార్యదీక్షగాని విశ్వాసముగాని లేని అమాయకులుగ తయారగుచున్నారు. దానికంతకును కారణము ఆధునిక గ్రంథములకును ఆస్యదేశీయరచనలకు తగిన భాషాంతరీకరణములు లేమియే అని నాకు తెలుసును. అందుచే మనభాషను, విజ్ఞానమును అభివృద్ధిలోనికి తేవలయునన్న ఇతరభాషలలోను ప్రచురింపబడెడు ముఖ్యగ్రంథములన్నియు తెనుగులోనికి భాషాంతరీకరణము చేయకతప్పదు. మా సంస్థ స్వతంత్రగ్రంథములనేకాక ఈ రీతి భాషాంతరీకరణములను గూడ ప్రచురింపదలచియున్నది. ఇంకను అన్యరాష్ట్రభాషా స్వతంత్రగ్రంథములు కూడ పెంటనే తెనుగులోనికి వచ్చినకాని హైందవ విజ్ఞానాధిక్యము ప్రత్యేకత, నాగరికత, తెలిసికొనజాలము.

స్వవిషయము

కేల్కారు మహాశయా! స్వవిషయమును గూర్చి రెండుమాటలు చెప్పుట కనుజ్ఞ వేడుచున్నాను. నేనొనర్చిన అత్యల్పమైన ప్రజాసేవను గూర్చి తమరు ఉదారహృదయముతో మెచ్చుకొనియున్నారు. కీర్తిశేషులైన శ్రీ లోకమాన్య తిలకు మహాశయులు నాపట్ల వాత్సల్యమును పూజ్యులగువారే గాక వారికి స్నేహపాత్రుడనను మహాభాగ్యముకూడ నాకు కొంతఅబ్బినది. వారివలె స్వతంత్రసమత్వ సహనములతోకూడిన వాతావరణము నందు జాతీయజీవనవిధానమున కవసరమగు స్వరాజ్యభవన నిర్మాణమునకు ప్రతిభారతీయుడును నిరంతరకృషి సలుపవలెనను సమ్మతము గలవాడను. శ్రీమతి అనిబిసెంటుగారి Home Rule ప్రచారముతో నాకు సంబంధముండెను. పన్నుపురి కార్మిక సంఘమున్న నాకు చాల అభిమానము. ఇక్కడి కార్మికసంఘములకు చరిత్రగల కట్టుబాట్లు గలవని బలముగలవని లేకపోవుట కడునిచ్చారకరము. దీనికి కారణము కార్మికుల కష్టనిష్ఠురములనుగూర్చి, వారి పట్ల ఆసక్తిగల వారు గూర్చి ప్రజాసామాన్యమునందు తెలుపకపోవుటయే. ఏనాటికైనను మనజాతీయవాదమునకు కావలసినబలము ఈ కార్మికులకలలనే గలుగునని నా దృఢవిశ్వాసము. అందుచే, దేశాభిమానులగువారందరును ఈ కార్మిక సంస్థల అభివృద్ధికి పాటుపడవలసియుండును.

శ్రీ చింతామణి, శ్రీ కస్తూరిరంగ అయ్యంగారు, శ్రీ ఏ. రంగస్వామి అయ్యంగారు శ్రీ వ్యాసరాయుని నరసప్పత్రికారచయితలతో నీ మహాభాగ్యముకూడ నాకు లభించియుండెను. దేశబంధు శ్రీ చిత్తరంజనదాసు, పండిత మోతీలాలుగార్లు స్థాపించిన స్వరాజ్యపార్టీతో కొంతకాలము నాకు సంబంధముండెను. ఆ పార్టీ నెనుకపడుటయు చివరకు అంతరించుటయు ఇటీవలి భారతీయ ప్రజాజీవనములోని శోచనీయవిషయములలో నొకటిగ పరిణమించెను. నా జీవితమున నేను పొందిన ఉపకారములలో నొకటి నేను ప్రత్యేకించి వివరింపవలసియున్నది. కీర్తిశేషులైన శ్రీ మాన్ యస్. శ్రీనివాస అయ్యంగారియెడ నాకుగల గాఢమైన గౌరవము, ప్రేమ, కృతజ్ఞత, నేను మాటలతో చెప్పజాలను. ఆయన సర్వవిషయములలోను నాకు పేరుచేయని సుహృదుడు. ఆయన నాయెడ చూపిన నిష్కపటనిరంతర వాత్సల్యము నాకు కడుమేలుచేసినదియుండెను. ఆయన భారతీయ సంస్కారమును జాతీయ గౌరవోద్రేకమును దేశస్వాతంత్ర్య ప్రజాసమ్మేళన సూత్రములను నిష్కపటబుద్ధి వికాసమును సమర్థించినిల్పిన మహనీయుడు. సర్వవిధముల నేనుగాని భారతీయులుగాని ఆయనను మరువనలేరుగారు. ప్రస్తుతము కాంగ్రెసు నాయకులతోను, వారి అభిప్రాయములతోను, నేను ఏకీభవింపలేకపోయినను, తప్పని సరియైనప్పుడు నాయభిప్రాయములను ప్రజలకు విస్పష్టపరుప వలసినప్పుడు ఒకటి రెండుసార్లు నాపత్రికలలో వ్రాయుటకంటె వారినివిమర్శించుటకుగాని వ్యతిరేకముగ పని చేయుటకుగాని అవసరమెన్నడును నాకు కలుగలేదు. ఆ విమర్శలుకూడ నేటికిని నాకు అత్యంతగౌరవార్హులు మిత్రులునైన శ్రీటంగుటూరు ప్రకాశంగారి వంటి నాయకుల సహృదయముతో అర్థముచేసికొనిరని చెప్పుటకు సంతసించుచున్నాను.

మహాత్ముడు-తిలకు

మహాత్ములన్న మిక్కుటమగు గౌరవము లేని భారతీయుడు లేడు. అయినను వారి రాజకీయమార్గము ననుసరింపజాలని అనేకులలో నే నొకడను. మహాత్ముని రాజనీతి దుర్గ్రాహ్యము, వారి తర్కము దురవగాహము. అందుచేత వారిని అనుసరింపవలెనన్న వారియందు అపారమైన విశ్వాసము, వారి న్యాయమునందు తీర్పునందు అంతులేని నమ్మకము ఉండితీరవలెను. సామాన్యులగు తన అనుచరులకు గోచరించునట్లు ఆయన ప్రవర్తింపరు. తమ కార్యకలాపమును వారి బుద్ధికి విశదమగునట్లు విప్పి చెప్పరు. వారి ప్రతి కార్యమును శాసించునది వారి అంతరాత్మ. ఆయంతరాత్మ యొక్క నిశ్చితమునుగాని సమర్థతనుగాని నిర్ణయించుటకు పరులకు అధికారము లేదు. వారివలెనే మనకును విశ్వాసముండినగాని పీలులేదు. శ్రీ లోకమాన్యుని ప్రణాళికలు ఏవియు మానవతర్కమునకు మించిపోలేదు. రాజకీయములు భౌతికసంబంధములగుట ఆ పద్ధతులలోనే ఉండవలెననియారి అభిప్రాయము. అట్లుండుటయే మానవకార్యాణము. విహికములలో ఆధ్యాత్మికజనితములను రాజనీతుల నవలంబింపమనుట మనల నొకవిధముగ బలవంతపెట్టి బాధించుటయే.

ఈ విషయ మింత చర్చించుటకు మహాత్మునిగాని, వారి అనుచరులనుగాని విమర్శించుటకు కాదుగాని వారి రాజకీయమార్గావలంబకుడను గాకపోవుటకు నాకుగల ఇబ్బందులను మనవిచేయుటకే. అదిగాక సాంఘికసమస్యలేవియు, నిమ్నజాతుల సమస్యగాని, వివాహ సమస్యలుగాని, మతసంబంధమైనవిగాని చట్టరూపమున అమలులోనికి దెచ్చి ప్రజలను బలవంతపరచుట మంచిదిగాదని నా అభిప్రాయము. ఆకారణమునచే హిందీకూడ పాఠశాలలో ప్రవేశపెట్టి విద్యార్థులకు బలవంతముగ నేర్పరాదు. హిందీకాని ఆ నుముకాని మన మాతృభాష కాని కారణమున విచ్ఛిన్నముగనే ఉండవలె కాని నిర్బంధములు గూడదు. ప్రతిభారతీయునకును హిందీనేర్పితీరవలసిన సమయము వచ్చినది. దానివలన మనకు మిక్కుటమగు ప్రయోజనము కలదు. ఒకకార్యదీక్షతో ఒకఆదర్శముతో తమ పిల్లలకు విద్యగరపు తలిదండ్రుల కీ విషయము తెలిపిన చాలును. బలవంతముగ హిందీని పిల్లలనోటనెక్కించుటకంటె అందుకు తగిన వాతావరణము నేర్పరచి ప్రచారము సాగించినచో ఎక్కువమంది ఎక్కువ ఉత్సాహముతో హిందీభాష నవలంబింతురని నా నమ్మకము. ఇట్టి అభిప్రాయములనే నాత్రిలింగలోను ఫెడరేటెడ్ ఇండియాలోను తీయుచు జెటిబుచ్చుచుండెడివాడను. మహాత్ముని ఆదర్శములకు, కార్యప్రణాళికలకును నాన్యహేతువు మాత్రము నేయం మహాత్ముని [illegible] ఎట్టి సమస్యలు [illegible] సహింపజాలకుండెడి. కాని అట్టివారికి [illegible] తెలియకపోయినప్పుడు, ఈ పత్రికా నిర్వహణమునందు నా మనస్సాక్షి చూపిన మార్గమునే అవలంబించుచుంటిని. ఏనాడు మన అభిప్రాయములు నన్నిటిని ఒక్క సూచనలో పోసినట్లు తేటగూరుచేయుదురో ఆనాటివుండి మన అభివృద్ధి నశించునని నా నమ్మకము. అదిగాక పత్రికా నిర్వహణమునందు పక్షనిర్మాతల నాయకుల మూర్ఖవాదములకు లోబడుచుండ ఆత్మగౌరవము స్వతంత్రము నిలుపవలసిన బాధ్యత మనకున్నదని మతము గలవాడను. తమవంటి మిత్రులసహాయము పోషణ ఆశీర్వచనములు ఉన్నచో త్రిలింగ, ఫెడరేటెడ్ ఇండియాపత్రికలు, మునుపటివలెనే ఇకముందు కూడ అభివృద్ధికరము దేశోపయోగకరమగు కార్యములను నిర్వహింపగలవు.

శ్రీ కేల్కారు మహాశయా! ఈ సన్మానసందర్భమున తమరాకతమురాడిన ప్రశంసావాక్యములు నాకార్యదీక్షను ద్విగుణీకృతమొనర్చుచున్నవి. మహోజ్జ్వలులారా శ్రీ కేల్కారుమహాశయులు నా ఉత్సవమునందు పాల్గొనుట నాకమితానందముగ నున్నదని జెప్పనవసరములేదు. నాకు పూర్వము గురువులును కీర్తిశేషులునైన శ్రీ లోకమాన్య తిలకుగారి ప్రథమశిష్యులు శ్రీ కేల్కారుగారు విశేషించి గొప్ప పత్రికారచయితలు దేశమున కనేకరీతుల అనేక ఉద్యమములనర్ణింపనలవి కానిమనపు సేవ యొనర్చినవారు. పత్రికారచయితగను, గ్రంథకర్తగను జాతీయ విజ్ఞానమును తేజోమయముగ చేసినవారు.

మహారాష్ట్రదేశము ముఖ్యముగ వారికి విషయములో కృతజ్ఞత చూపుచున్నది. దేశభక్తి, న్యాయోత్కృష్టత, శ్రీ లోకమాన్యుని ఆదర్శములు అందులకే ఆయన జీవితమును ధారపోసెను. ఈఆదర్శములకే వీరును ఇన్నిసంవత్సరములు నిరర్థ్యంతరముగ, నిరంతరాయమానముగ కృషిసల్పుచున్నారు. మహారాష్ట్ర సారస్వత జాతీయజీవనమున మహోన్నతులుగ శ్రీ కేల్కారుగారు గౌరవింపబడుచున్నారు. అన్నిటినుండియు విరమించి యుత్తమవయసున ఇచ్చటకు దయచేసినన్నా కీర్తిదాయి, నాయెడల చూపిన ఆదరమునకు గౌరవమునకు నేను కృతజ్ఞతావందనము లర్పించుచున్నాను.

మహాశయులారా! నామిత్రులు ప్రొఫసరు సీ. యస్. శ్రీనివాసాచారిగారు, శ్రీ యం. శేషాచలపతిగారు ఈ సభ జయప్రదమగుటకు అనేక విధముల సహాయపడిరి. అన్నిపనుల చక్కగ నిర్వహించుటయే గాక మిత్రులు అనేకుల సందర్శించి వారి సానుభూతిని పూర్తిగ సంపాదించి ఈ రజతోత్సవసభ సంపుట ప్రచురణములకు ఆరుమాసముల కాలము పాటుబడిన శ్రీ పి. యస్. ఆర్. ఆంజనేయులుగారి మేలును యెన్నడును మరవజాలను. ఈ సభాకార్యక్రమమున పాల్గొన్న పెద్దలు శ్రీ పిఠాపురం మహారాజాగారు, సర్ వేంకటరామశేషయ్యగారు, సర్ ఏ. పి. పాత్రోగారు, సర్ అల్లాడిగారు, శ్రీ బి. రామచంద్రారెడ్డిగారు, శ్రీ విశ్వనాథ అయ్యరుగారు, శ్రీ వినాయకరావుగారు, శ్రీ శేషాద్రిశర్మగారు, శ్రీ లక్ష్మీపతిశాస్త్రిగారు నన్ను గూర్చి నాసంస్థనుగూర్చి చెప్పిన ప్రశంసావాక్యములకు కృతజ్ఞుడను. మా వావిళ్లముద్రణాలయము త్రిలింగపత్రిక, నాజీవితము ఎల్లప్పుడును, ప్రియభారతమునకే వినియోగమగునని మనవి చేయుచు, తమరందరు నాకు నేడు చేసిన అపూర్వ సత్కారమునకు వందనము లర్పించుచు విరమించుచున్నాను.

శ్రీ నృసింహాచింతామణి కేల్కారు, అధ్యక్షోపన్యాసం

సోదరీమణులారా! సోదరులారా!!

ఈ రజతోత్సవ కార్యనిర్వాహకులు ఈ తరుణమున అధ్యక్షతవహింపవలసినదని నన్నుకోరి నాకు వారుచేసిన గౌరవమునకు నేను వారికి కృతజ్ఞుడను.

ఈ నగరమునసే 1932 సం॥లో ఇదేరీతిగ జరిగిన "స్వదేశమిత్రమ" పత్రిక స్వర్ణోత్సవ సందర్భమున నన్ను అధ్యక్షతవహింపు మని మిత్రులు కోరడము నాకు స్మరణకు వచ్చుచున్నది. నాడు జరిగిన యుత్సవము ఆరవ పత్రికది. నేడు జరుగు నట్టి ఈ యుత్సవము తొమ్మిదవ పత్రికది. భావముల ప్రకటించుట కేర్పడిన భాషామూల మేదయినను ఈ రెండు పత్రికలకును దేశాభిమాన సందేశన సమానము. భారత జాతి పురోభివృద్ధికి తోడ్పడవలెను వాంఛ సమానము. జీవితమంతయు పత్రికా రచయితగ గడపివచ్చినవాడనయినందున ఈ రెండు పత్రికల స్నేహోదరులు వారి వారి ఉత్సవాల సమయములందు అంతదవ్వున నన్నును నన్ను వచ్చి అధ్యక్షతవహింపవలసినదని కోరునంతటి గౌరవమున నన్నందుకు నేను గష్టపడుచున్నాను.

పోట నే జరుగనుండు ప్రస్తుతోత్సవము సందర్భముగ నాకును శ్రీ శాస్త్రులవారికిని పరిచయముగలిగిన సుముహూర్తము స్మరింపదగినది. లోకమాన్యులు శ్రీ తిలకు మరణించుటకు కొన్ని సంవత్సరములకు పూర్వము నాగపూరు శ్రీ శాస్త్రులవారిని మకుటాయమాన స్వాంతిమిత్రులుగ భావించుచుండెడివి. లోకమాన్య శ్రీ తిలకుగారియెడల సమకాలీనులయిన వ్యక్తులు గనబరచినగౌరవము, భక్తి, మర్యాదల తారతమ్యములు నూహించుట చాల కష్టము, సంభావ్యముకూడ కాదేమో. కాని, శ్రీ తిలకుమహాశయునితో మిక్కిలి సన్నిహితముగ నున్నవాడను గావున ఒక్క భేదము నేను గుర్తింపగలను. బుద్ధిబలముచేత ఒకరి గొప్పతనమును తూచి గుర్తించు వారి యెడల మాపు గౌరవాభిమానము లొకరీతివి. హృదయముప్పొంగ పరవశులయి మాపుగౌరవాభిమానములు నుదియొక్క భంగివి. శ్రీ శాస్త్రులవారి రెండుతెరగులలో దేనికి దెందినవారనిన, నేను స్పష్టముగ వీరిని రెండవ తెగలోచేర్చుదును. శ్రీ తిలకుమిత్రులు భక్తులలో ఆయన జెప్పనది సరియా తప్పా అని విచారింపకనుగూడ అతనిదే వేదవాక్యముగ పరిగణించుబృందమున వీరొక్కరని నావిశ్వాసము. వీరి అభిప్రాయమునుసారము శ్రీ తిలకు లేప్పే చేయడు. ఆయనలో ఒకవేళ ఏవో కొద్దిలోపములుతోచినా వాటిని పిరుత్రోసి పుత్తురు. కారణమేమంటారా? ఆయన నిజమైన దేశభక్తుడు. రాజకీయములలో ప్రజాహితజీవితమున అతడు స్వప్రయోజనమును కోరనదిగారు. రాజకీయ పరిజ్ఞానము, ధైర్యము, ఆత్మత్యాగములలో వారు అప్రతిమానులు. విమర్శకునిచే గౌరవమునొందుటలోను భక్తుని హృదయపూర్వకముగ ప్రేమనందుటలోను భేదమున్నది. మహారాష్ట్రి మహాపురుషుల శ్రీ తిలకు మహాశయులకు హృదయమర్పించి పూజించినభక్తులలో శ్రీ శాస్త్రులవారొక్కరిని నేనెప్పుడును లెక్కవేసికొనియున్నాను. ఇట్టిభక్తులు ప్రతిరాష్ట్రములోను కొందరుండెడును నిజమునకు అతనిభాగ్యము. దీనిని యెంతుకింత నొక్కి చెప్పుచున్నా నంటారా? శ్రీ తిలకు దేశభక్తిని ప్రశ్నించినవా రెక్కడను లేరుకాని విమర్శకులు, విముఖులు, శత్రువులుగూడ, తవరాష్ట్రీయులతో సహా అన్నిరాష్ట్రాలలోను యుండిరి. ప్రేమించి గౌరవించునట్టిమిత్రులు గలవా రాయనకావడము మహాభాగ్యమని అంగీకరింపకతప్పదు.

శ్రీ శాస్త్రులవారికిని శ్రీ తిలకుమహాశయునికిని రాజకీయములుమాత్రమే స్నేహబంధము లనుకొనవలదు. శ్రీ తిలకునందు అద్భుత సభ్య విజ్ఞాన మఖండముగనుండినది. దానిచేత వారిమిత్రులు భక్తులేగాక విముఖులు వైరులు గూడ వారిని అభిమానింపవలసి యుండెడిది. శ్రీ తిలకు నిజమైన వైజ్ఞానికోపాసకుడు అందులోను ఆయన ప్రాచీన హిందూ సభ్యతను సమర్థించి నిలవబెట్టి దాని అభ్యుదయమును సాధించునట్టి వైజ్ఞానికోపాసకుడు. మాండలీలో తాను నిర్బంధమునందుండగా ఆయన వ్రాసిన మహద్గ్రంథమగు గీతారహస్యము వెంటనే హిందూ దేశమున ఆసేతుహిమాచలము నవీనతాత్త్విక జీవన సిద్ధాంతము నేర్పరచునట్టి మహోపదేశమని ప్రఖ్యాతి పొందెను. ఈ గీతారహస్యమును మహారాష్ట్రేతరభాషలోనికి తర్జుమా చేసి అచ్చువేయడానికి అమితోత్సాహమున సిద్ధమైన కొద్ది మంది మిత్రులలో శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రులుగారొక్కరు నాకు స్వయముగ తెలిసి యుండే విషయములను బట్టి తెనుగు తర్జుమా తక్కిన భాషలలోని పరివర్తనాలన్నిటి కంటెను ఎక్కువ ప్రచురణ పొందినదని ఎక్కువప్రజారంజకమయిన దని చెప్పగలను.

శ్రీ శాస్త్రులు గారు గీతారహస్యమునకు చేసిన సేవకు వారికి శ్రీ తిలకు మహాశయుని యెడల గలభక్తియొక్క లేకారణ మనరాదు. ఒక శతాబ్దమునకుమున్నే హిందూసభ్యతను ధ్వజీకరించు వాఙ్మయమును తనప్రజకు పంచిపెట్టవలెననుమహదుదారాశయముతో వావిళ్ల ముద్రణాలయమును స్థాపించిన శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారి తండ్రి శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారే దీనికి బీజమువైచి యుండిరి. సంబ్రదాయపరిపాలనమునకు నవసరమైన ముద్రణాలయము ఎన్నెన్నివిధములనిర్మించుటకు వీ న్నదనియు మన మెరుగుదుము. శ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి విషయములలోనో ప్రధానముగ హిందూ సభ్యత ప్రచారము ప్రధానోద్దేశముగ నర్పించెను. ఈ ముద్రణాలయము ప్రకటించియుండు పవిత్ర గ్రంథాల పరంపరయే దీనికి తార్కాణము. వంశాచారము నుపమారుగ మన్నించి సాగించినటు స్పష్టము. ఒకముద్రణాలయము విజయవంతముగ పనిచేసిన దంటే ఆ యజమానికి ద్రవ్యము కలుకుబడి రెండును కలిగినవన్నమాట. ఇరువిధమును మళ్లీ ప్రజాహితమునకు నిశ్వప్రేమసాధనకు, ఈ వావిళ్ళముద్రాలయ సందర్భమున జరిగినరీతిగ వినియోగపడవచ్చును. ఈ యిద్దరుశాస్త్రుల పేళ్లు, తండ్రి సుమారులని, రాజకీయముగాని, మతవిషయముగాని, వైజ్ఞానికముగాని మరియేదైనవుగాని గుప్తదానముచేయుటలో ప్రసిద్ధమయినవని నేనువిన్నాను.

శ్రీశాస్త్రులు తవశాలలోనుసూత్తరసేవ నేసెను. ఒక్క ఉదాహరణము చెప్పనెదను. మహాభారతము దాక్షిణాత్యపాఠముల పరిమళముగ పరిరక్షించి ప్రెసిడెన్సీకాలేజీవారు ప్రొఫెసరు సీ. సీ. ఎస్. శాస్త్రిగారి సంపాదకత్వమున ప్రకటించి, వ్యాప్తిగుంచు, పని చక్కదనమున పంపకుబడిని ప్రతిష్ఠ ప్రయోజనాల నావిళ్ల వారి ముద్రణాలయముతో పోల్చవచ్చునది మాత్రపున బొంబాయిలో నున్నయపారము ప్రాలయ ముద్రణాలయమే లేక యనుగాదు. ఈ మిత్రులు, భక్తులు అందరును గూడ శ్రీ శాస్త్రులు గారిని సామాన్య సంసారిగాను ప్రజాహిత జీవిగాను ఈయనయందు గల గణగణములకయి హృదయపూర్వకముగను ఉత్సాహముతోను అభినందించినారు.

సంస్కృతము తెనుగు వాఙ్మయగ్రంథములను ప్రకటించుటతోనే శ్రీ శాస్త్రులవారి కార్యక్రమము ముగియలేదు. వారి తండ్రి సాధనకు పీఠ త్రోత్తంసులు గల్పించినారు. వీరు రెండు పత్రికలను నడుపుచున్నారు. ఒకటి తెనుగులో, ఒకటి ఇంగ్లీషులో. ఇంగ్లీషు పత్రికయైన 'ఫెడరేటెడ్ ఇండియా'ను నేనెల్లప్పుడు చదువుదును. తెనుగు త్రిలింగ పత్రికకూడ దీని ఆశయముతో దీనిపద్ధతిని నడుచుచున్నయెడల ఈ రెండుపత్రికలను విశేషతతోగూడిన పత్రికారచనకు బాగుగ తోడ్పడుచున్న వనుటకు సందేహములేదు.

పత్రికయైన నేటిదినమున్నతి పట్టి రాష్ట్రాంతస్సిద్ధాంతాలుగాని వైజ్ఞానిక విషయములు మాత్రముగాని ప్రకటించుటతో తృప్తిపడు నెడల శక్తిరూపుడాల్పజాలను. సమకాలిక సంఘటనలనుగురించి సాంఘిక రాజకీయ జీవితశాఖలన్నిటికిని సంబంధించిన వ్యాఖ్యానములచేత విషయవ్యాప్తిచేయుటఅవసరము. ఈపనిని వార్తాపత్రికలు, మాసపత్రికలు చేయగలవు. ఏకాలమున ఏస్వరూపమును గ్రహించుగ్రహింపవలెనో దానిని ప్రజాభిప్రాయమే తీర్చును. సభ్యవిజ్ఞానము పోషింపదగినదే కాని రాజకీయసాంఘికసేవల అభిమానము ప్రజలభావములలో ప్రవేశించి వారిని కార్యపరులను జేయునట్లు ప్రాధాన్యము పొందజేయుట అవశ్యకము.

శ్రీ శాస్త్రులుగారి కొసగిన సన్మానపత్రములలో నొక్కటి వారివర్గన ఇట్లున్నది. "మీరు స్వయముగ పూర్వాచారపరాయణులే గాని ఏవిషయానికి సంబంధించియైనా రెండు పక్షాలవాదమును తమపత్రికలలో ప్రకటించుటలో మీరు సార్వజనికవాదులు." పూర్వాచార పరాయణత్వ ముండిన నందుగాక! ఇరుపక్షాలవాదమును వినవనునంతటి అసహనము విపరీతహేత్వాభాస ఏలకలగవలెనో నాకు అర్థముగాదు. ప్రాతకాలపుపండితులు ఇరుపక్షాలవాదమునాలిజమైన వాదమును, ఒకొకప్పుడు వాదముకొరకైన వాదమును కూడ-వినుట సహజముగనెంచుచుండిరని నా భావము. వారికి రాద్ధాంతసిద్ధాంతాలు-ప్రాచీనకాలపు గీకుపండితులకువలె-ఆనందదాయకములు. దీనివల్ల తమ ప్రతిభను సునిశితముగ పెట్టుకొనుటయే గాక వారు శాస్త్రచర్చల నద్భుతరీతిని సూక్ష్మతరసూక్ష్మతమము చేయగలిగిరి.

ఎట్లయినను ప్రాచీనఅర్వాచీనములలోగల ఉత్తమగుణమును లేనలో జీర్ణింపజేసికొనుట ఎవ్వరికైనను గొప్పసాధన. అందరి అభిప్రాయాలనుబట్టి చూడగా శ్రీ శాస్త్రులు గారికీ సాధనగలదనడము స్పష్టమగుచున్నది. దీనికి నేను మిక్కిలి సంతసించుచున్నాను.

ముగింపున ఒక్కమాట చెప్పనిండు. శ్రీ శాస్త్రులుగారు తన కాలములోనే తవ ప్రెస్సునకు పత్రికలకు సంబంధించి రాబోవు ఇతరమహోత్సవముల జరిపి తన సంఘమునకు దేశమునకు ఇంకను సేవ చేయుదురుగాక.

A_R_P

విమానదాడి సలహా నెం. 2

రాత్రులు సైరన్‌లు అరచినప్పుడు

దీపము లన్నియు ఆర్పివేయుడు

ఏలననగా, దీపములు శత్రువుకు

ఆచూకీయిచ్చి, అతడు

మీ కుటుంబమును

గాయపర్చుటకును

మీ ఆస్తులను

నష్టపర్చుట లేక నాశనము

చేయుటకును తోడ్పడును.

దీపములు ఆర్పుడు

ఎ. ఆర్. పి. యందు చేరుడు.

వివరములకు:—

36/డి వాంటురోడ్డు

లేక మీ డివిజనల్ వార్డెన్

లేక యే పోలీసుస్టేషనైనను

మద్రాసు.

No. 5

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra PatrikaPress 6 7, & Thambu Chetty Street, Madras.